18-7Pg1exHMNWJQE.qxd:18-7Pg1exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

18-7-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 167 పేజీలు: 12 వెల: 6.50

ఆర్సీబీ అతివల్లే 'చిన్నస్వామి' తొక్కిసలాట

125 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్: బీహార్ సీఎం

5లో

# సీమకు ఇదే జలహారతి



గురువారం మల్యాల హెచ్ఎన్ఎస్ఎస్ పంపింగ్ కేంద్రంవద్ద నీరు విడుదలచేసి హారతులిస్తున్న సిఎం చంద్రబాబు

## నేను చేస్తున్న యజ్ఞాన్ని రాక్షసులు ఆపలేరు..

### సీమలో పుట్టాను, ఇక్కడి కరవు నాకు తెలుసు

### ఎత్తిపోతల ద్వారా హంద్రీ నీవా జలాలు విడుదల చేసిన సిఎం చంద్రబాబు

### 100 రోజుల్లో విస్తరణ పూర్తిచేసి ఫేజ్-1కు నీళ్లిచ్చాం

### జలహారతి ఇచ్చి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం

**నందికొట్కూరు,జూలై 17,ప్రభాతవార్త:** నేను కూడా రాయలసీమలో పుట్టాను, సీమ రైతుల కష్టాలు, ఇక్కడి కరువు పరిస్థితులు నాకు తెలుసునని నేను రాష్ట్రం కోసం యజ్ఞం చేస్తున్నాని అయితే కొందరు రాక్షసులు అడ్డుపడుతున్నారని అయినా నేను అనుకున్నది సాధించేంత వరకు నిద్రపోనని సిఎం నారా చంద్రబాబాయుడు అన్నారు. గురువారం హంద్రీ నీవా సుజల స్రవంతికి నీటిని వదిలేందుకు ఆయన హాజరయ్యారు. అనంతరం జరగిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతు రాయలసీమకు నీళ్లిచ్చిన తరువాతనే చెన్నైకు నీరు ఇస్తామని కేంద్రానికి స్పష్టంగా చెప్పిన నేత ఎన్‌టిఆర్ 554 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాల్వలను విస్తరించడం అసాధ్యమన్నారని, రూ.3890 కోట్లు కేటాయించి కేవలం వంద రోజులలోనే విస్తరణ పనులు పూర్తి చేసి ఫేజ్-1కు నీరు ఇచ్చామని, త్వరలో ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. పరిశ్రమలు స్థాపించాలంటే నీటి సౌకర్యం ఉండాలని కియా వాళ్లు అడిగిన వెంటనే గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుచేసి పరిశ్రమ వచ్చేలా చేశామని, దాదాపు ఆరు లక్షల ఎరాలకు పైగా నాగునీరు, 33లక్షల మందికి తాగు నీటి సౌకర్యం కల్పించామన్నారు. ఒక్క చాన్స్ ఇవ్వండి అంటే ప్రజలు(మీరు) ఏమార్చారు. అవకాశం ఇచ్చారు అయిదేళ్ల అరాచకాలు, దోపిడీలు, కేసులు పెట్టి వేధించడమే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి చెందలేదని, ప్రాజెక్టులకు ఒక పైసాకూడ పెట్టలేదన్నారు. కుప్పంలో హైడ్రామా చేశారని కాల్వలో నీళ్లులేవు

>>2



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2024' పురస్కారం అందుకుంటున్న మంత్రి నారాయణ

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 5 ఏపి నగరాలు

### 'గార్బేజ్ ఫ్రీ సిటీ'లో విజయవాడకు సెవెన్‌స్టార్ రేటింగ్

### విశాఖ, గుంటూరు, రాజమండ్రి, తిరుపతికి అవార్డులు

### రాష్ట్రపతి ముర్ము నుంచి అవార్డు అందుకున్న మంత్రి నారాయణ

**విజయవాడ కార్పొరేషన్,జులై 17,ప్రభాతవార్త:** న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం ఉదయం స్వచ్ఛ సర్వేక్షన్ 2024 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్ పొంగూరు నారాయణ, విజయవాడ

>>2

# గ్రామీణ పరిశ్రమలకు కేంద్రం చేయూత

### తిరుపతి ఐఐటి ఆవరణలో ఆహార ప్రాసెసింగ్ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్

### 90 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ప్రాజెక్టు

### రైతులకు ఎంతో ప్రయోజనం: డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ



గురువారం తిరుపతి ఐఐటి ఆవరణలో ఆహార ప్రాసెసింగ్‌యూనిట్‌ను ప్రారంభించిన కేంద్ర అధికారులు

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు మండల కేంద్రంలోని తిరుపతి ఐఐటి ఆవరణలో గురువారం ఆహార ప్రాసెసింగ్ యూనిట్‌ను కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్య అతిధిగాహాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. ఆయనకు ఐఐటి డైరెక్టర్ ప్రో. కె.సత్యనారాయణ వారి సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ వర్చువల్ విధానంలో విద్యార్థులు, పారిశ్రామిక వెత్తల నుద్దేశించి మాట్లాడుతూ కేంద్రం చిన్న పరిశ్రమలను పారిశ్రామిక వెత్తలను ప్రోత్సహించుటకు ఎన్నో పథకాలు రూపొందించి సబ్సిడీలతో అందిస్తుందన్నారు. ఈ నేప

>>2



గురువారం హ్యూస్టన్ క్వారంటైన్ వద్ద శుభాంశు శుక్లాను కలుసుకున్న భార్య కామ్నా

# ఆనందం.. ఉద్విగ్నం.. అద్భుతం!

### హ్యూస్టన్ క్వారన్‌టైన్ వద్ద శుభాంశును కలిసిన భార్య, కుమారుడు

### ఆయన ఇంటికి రాగానే ఇష్టమైన వంటలు చేస్తా: కామ్నా

**హ్యూస్టన్,జూలై 17:** 18 రోజుల పాటు అంతరిక్ష యాత్రను చేసిన వ్యోమగామి శుభాంశు శుక్లా ఎట్టకేలకు తన కుటుంబాన్ని కలుసుకున్నారు. హ్యూస్టన్‌లోని పునరావాస కేంద్రంలో భార్య కామ్నా, కుమారుడు కైశ్‌ను కలిసి ఆనందంతో వారిని హత్తుకున్నారు. అక్కడే జులై 23 వరకు క్వారంటైన్‌లో ఉండే

>>2

# పెట్టుబడులకు పూర్తి సహకారం

### సిఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ ఎస్ఐపిబి సమావేశం

### రూ. 39,473 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

### 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ కల్పన



గురువారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం దృశ్యం

**విజయవాడ,జూలై 17.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి అవసరమైన భూసేకరణ,ఇతర అనుమతులకు కచ్చితంగా సహకారం అందిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పరిశ్రమల అంశాల్లో పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అందించే మౌలిక సదుపాయాలు, రవాణా వ్యవస్థ ఇతరంశాలపై వారికి తెలిపారు.రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు మనం రాష్ట్రంలో పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయి.ఆయన సంస్థలకు క్షేత్ర స్థాయిలో గ్రౌండింగ్ అనుకూలరీతిలో మద్దతుగా నిలవాలన్నారు.మనం ఒప్పందాలు చేసుకున్న సంస్థలు వాటిని పారంభించడానికి కృషి జరగాలన్నారు, గురువారం సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ , ఇంధన, పర్యాటక రంగాల్లోని వివిధ పరిశ్రమలకు భూ కేటాయింపులు, అనుమతులపై ఎస్ ఐపిబి సమావేశంలో చర్చ జరిగింది.టీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది.

పరిశ్రమలు వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3,ఐటీ, ఫుడ్‌ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున ప్రాజెక్టులు ఎస్ఐపిబి ఆమోదం పొందాయి. మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఇప్పటి వరకూ జరిగిన ఎస్ఐపిబి సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీ లో 7, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,74,238 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. అలాగే 5,05,968 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టుల విషయంలోనూ సమీకృత ప్రణాళికల్ని అమలు చేయాల్సిందిగా సిఎం ఆదేశాలు జారీచేశారు. శ్రీశైలంలో దేవాలయంతో పాటు భారీ నీటి ప్రాజెక్టు కూడా ఉందని ఎక్కువమంది పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఆస్కారం ఉండేలా సమీకృత పర్యా

>>2

# ట్రాన్స్‌పోర్టు వాహనాలపై గ్రీన్‌టాక్స్ తగ్గింపు

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సరకు, ప్రజా రవాణా వాహనాలపై గ్రీన్ ట్యాక్స్ రూపంలోఉన్న భారాన్నితగ్గిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. గత ప్రభుత్వంలో వివిధ వాహనాలకు ఏటా గరిష్ఠంగా రూ.20 వేల వరకు హరిత పన్ను విధించగా, కూటమి ప్రభుత్వం దీన్ని సవరించి ఏడాదికి రూ.1,500, రూ.3 వేలు చొప్పున 2 స్లాబ్‌ల్లో వసూలు చేసేలా కొత్త విధానం తీసుకొచ్చిందని అధికారులు తెలుపుతున్నారు. సరకు రవాణా (లారీలు, వ్యాన్‌లు), ప్రజా రవాణా (బస్సులు, మినీ బస్సులు) ఏడేళ్ల తర్వాత ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలంటే ఏటా హరిత పన్ను చెల్లించాలి. గతంలో ఈ పన్ను రూ.200 మాత్రమే ఉండేది. కాలం చెల్లిన వాహనాలను తగ్గించాలని దీన్ని పెంచుకునేలా కేంద్రం వెసులుబాటు ఇచ్చింది. దీన్ని ఆసరాగా తీసుకున్న జగన్ ప్రభుత్వం 2022 జనవరి నుంచి రాష్ట్రంలో హరిత పన్నును భారీగా పెంచింది. 7 నుంచి పదేళ్ల వాహనాలకు సగం త్రైమా

>>2



# అది అవినీతి 'మేఘా'ల ప్రాజెక్టు

# మేఘా కృష్ణారెడ్డి జేబుకోసమే బనకచర్ల

- ఎపికి ఎలాంటి ప్రయోజనం లేదు
- ఢిల్లీ మీటింగ్‌లో మొదటి చర్చ దానిపైనే
- గోదావరి జలాలను రేవంత్ చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇచ్చిండు
- టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయి
- అవసరమైతే ఢిల్లీలో పోరాటం: జాగృతి అధ్యక్షురాలు, తెలంగాణ ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** రెండు తెలుగు రాష్ట్రాల్లో నీటి చుట్టూ రాజకీయ మంటలు రాజుకుంటున్నాయి. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏలాంటి ప్రయోజనం లేదని, కాంట్రాక్టర్ మేఘాకృష్ణారెడ్డి జేబులు నింపేందుకు గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును తెరమీదకు తీసుకొచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మేఘాకృష్ణారెడ్డి కోసమే బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకొచ్చారని, బనకచర్ల ప్రాజెక్టుతో ఎపి ప్రజలకు ఎలాంటి లాభం లేదని,మేఘాకృష్ణారెడ్డి చేతికి బనచర్ల ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టు అని వ్యాఖ్యలు చేశారు.

బనకచర్ల ప్రాజెక్టును తెర మీదకు తీసుకురావడం వెనుక మేఘాకృష్ణారెడ్డికి కాంట్రాక్టు ఇచ్చేందుకేనని, ఈ ప్రాజెక్టుతో ఎపి ప్రజలకు ప్రయోజనం లేకపోగా కేవలం మేఘా కృష్ణారెడ్డి ప్రయోజనం కలిగించే ప్రణాళిక ఉందన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా...మీ సోదరిగా ఆంధ్రా పొలాలకు సాగునీరు అందాలని కోరిక నాకూ ఉంది, కానీ బనకచర్ల ప్రాజెక్టు ఇప్పటికే నీళ్లు వస్తున్న ఆయకట్టుకు మళ్లీ నీళ్లు ఇచ్చేటటువంటి ప్రాజెక్టును డిజైన్ చేశారు తప్ప ఇందులో కొత్తదనం లేదన్నారు. ఎపిలో ఇప్పటికీ కూడా నీళ్లు రానటువంటి ప్రాంతాలకు నీళ్లురావాలని సోదరిగా నేను కోరుకుంటున్నాని చెప్పారు. కానీ ఈ బనకర్ల ప్రాజెక్టు ఓ కుట్రపూరితమైన ప్రాజెక్ట్, కాంట్రాక్టర్ల కోసం కడుతున్న ప్రాజెక్టు.దాంట్లో వచ్చేటటువంటి కమిషన్ల కోసం కడుతున్న ప్రాజెక్టు అని చెప్పారు. ఇవ్వాల నేను సవాల్ విసురుతున్నానని, కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టు మేఘాకృష్ణారెడ్డికి ఇవ్వడం జరుగుతుందన్నారు. మేఘాకృష్ణారెడ్డి కంపెనీ నుంచి తనకు వచ్చేటటువంటి వాటా కోసం మన భవిష్యత్తును గోదావరి జలాల మొత్తాన్ని తాకట్టు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ వచ్చారని పేర్కొన్నారంటూ ఢిల్లీలో ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశంపై వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లింది మేఘా కంపెనీ

>>2

# వల్లభనేనికి సుప్రీంలో చుక్కెదురు

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** అక్రమ మైనింగ్ కేసులో వైఎస్సార్సీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టేసింది. ఈ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీం తప్పుబట్టింది. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ వారెంట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఇరువురు వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆదేశించింది సుప్రీం. వారం రోజుల్లో కౌంటర్

>>2

# హైదరాబాద్-విజయవాడ రహదారి ఆరు లేన్లుగా విస్తరణ

### కేంద్రం అధికారికంగా ప్రకటన



**విజయవాడ.జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 65ని గొల్లపూడి వరకు విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా అంగీకరించింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ అధికారికంగా ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌కు (చిన్ని) లేఖ రాశారు. ఈ రహదారిని గొల్లపూడి వరకు 6 వరసలుగా విస్తరించాలని పట్టుబడుతూ ఎంపీ శివనాథ్ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు.. దీంతో జాతీయరహదారుల అధికృత సంస్థ అధికారులు దానికి ఆమోదించారు. ప్రస్తుతం పెరిగిన 28 కి.మీ.లతో కలిసి మొత్తం 226 కిలో మీటర్లకు డిపిఆర్ సిద్ధం చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. హైదరాబాద్‌విజయవాడ నేషనల్ హైవే65ను గొల్లపూడి వరకు విస్తరించాలంటూ సిఎం చంద్రబాబు నాయుడు గత నెలలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు. గతంలో ఉన్న ప్రతిపాదన ప్రకారం గొల్లపూడి వరకు ఈ రోడ్డుని 6 వరసలుగా విస్తరించాలని కోరుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సిఎం లేఖ రాశారు.ఈహైవేహైదరాబాద్-విజయవాడకనెక్టివిటీకి సంబంధించినదని,

>>2

# సంక్షేమ హాస్టళ్లు ఇంత దుస్థితిలోనా?

- హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- నర్సీపట్నంలోని బాలికల హాస్టల్‌లో 228 మందికి ఒకటే మరుగుదొడ్డి

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ, బిసి, గురుకుల హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిల్లలు చదవుకునే హాస్టళ్ల దుస్థితిపై విస్మయం వ్యక్తం చేసింది. బెడ్లు, బెడ్ షీట్లు, దిండ్లు ఇవ్వడం లేదని, తాగునీరు, పౌష్టికాహారం కూడా సరిగ్గా లేదని ఆక్షేపించింది. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లు మరుగుదొడ్లు, బాత్రూములు లేకపోతే ఎలాగని ప్రశ్నించింది. ఉన్నవి కూడా వాడుకునేలా లేవంది. హాస్టల్ బిల్డింగ్స్ కూలిపోయే




దశలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఏదైనా జరిగితే అందులోని విద్యార్థుల పరిస్థితి ఏం కావాలని అధికారులను నిలదీసింది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రభుత్వం నిర్వహించే 65 హాస్టళ్లను పరిశీలించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆఫీసర్ నివేదిక ప్రకారం.. నర్సీపట్నంలోని బాలిక హాస్టల్‌లో 228 మంది విద్యార్థినులుంటే ఒకే ఒక్క మరుగుదొడ్డి, ఒక్కటే బాత్రూమ్ ఉంది. విజయనగరంలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో 33 మంది విద్యార్థులుంటే అసిస్టెంట్ పోస్టులన్నీ ఖాళీగాఉన్నాయి. విజయనగరంలోని ఒక ప్రభుత్వ హాస్టల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే విద్యార్థినులు 168మంది ఉంటే, 16 మంది ఒకే గదిలో నివాసంఉంటున్నారు. పదిగదులేఉన్నాయి

>>2

18-7pg2exHMNWJQE.qxd:18-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1





గురువారం మల్యాలలో హెచ్ఎన్ఎస్ఎస్ పంపింగ్‌స్టేషన్‌వద్ద స్విచ్‌ఆన్ చేస్తున్న సిఎం చంద్రబాబు



ఎత్తిపోతలద్వారా నీరు విడుదలవుతున్న దృశ్యం

# సీమకు ఇదే జలహారతి

>> ట్యాంకర్లతో తెచ్చి దమ్మిగేట్లు ఏర్పాటు చేశారని సిఎం ఎద్దేవ చేశారు. శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమయ్యే నీళ్లను తిరుమల వెంకన్న వరకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉందని దేవుళ్లను కూడా అనుసంధానం చేసి జలహారతి ఇద్దామని అదే ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. ఢిల్లీ రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలపై చర్చజరిగిందని సిఎం తెలిపారు. ఎవరు ఏమన్నా రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

**హంద్రీనీవా సుజల స్రవంతికి నీటిని వదిలిన సిఎం**

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని మల్యాల హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యే, అధికారులు ఘన స్వాగతం పలికారు. జలవనరులశాఖ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, ప్రాజెక్టు యొక్క అలైన్మెంట్ ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాపులను సిఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి పంపింగ్ స్టేషన్‌లో స్విచ్ ఆన్ చేసి మూడు పంపుల ద్వారా శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేశారు.

అనంతరం హంద్రీనీవా జలాలకు జలహారతులు ఇచ్చి హర్షధ్వానాల మధ్య పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, ఎంపి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, జలవనరుల శాఖ సిఇలు ఎస్.కబీర్‌బాష, నాగరాజు, టిజిపి ఎస్ఇ ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఇ పాండురంగయ్య, ఆర్డీవో విశ్వనాథ్, ఇఇలు, డిఇలు తదితరులు పాల్గొన్నారు.

# మేఘా కృష్ణారెడ్డి జేబుకోసమే బనకచర్ల

>> కోసం మేఘా కంపెనీ రూ.85వేల కోట్ల ప్రాజెక్టులో తనకు వచ్చే వాటా కోసమేనని పేర్కొన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు,పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఇవన్నీ కూడా బనకచర్ల ప్రాజెక్టు ప్రీఫిజిబులిటీ రిపోర్ట్‌ను రిజెక్ట్ చేశాయని, అయినా సిఎంల సమావేశానికి రేవంత్‌రెడ్డి వెళ్లి, తర్వాత బయటకు వచ్చి ఇదంతా అనధికార సమావేశం, ఇదంతా వట్టిదేనంటున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ హక్కులను కాలరాస్తున్నాడని, ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి గోదావరి నీళ్లను చంద్రబాబు గిఫ్ట్‌గా ఇచ్చారని కవిత మండిపడ్డారు. ఢిల్లీ మీటింగ్‌లో బనకచర్లపై అసలు చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి చెబుతున్నారని. ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చ జరిగిందే బనకచర్ల మీద అని తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. రేవంత్ రెడ్డి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి అని, తెలంగాణ హక్కులను కాలరాస్తోన్న ఆయనకు పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తన స్కూల్ బీజేపీ, కాలేజ్ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్ లో అని సీఎం చెప్పుకుంటారు, ఇంకా కాలేజీలోనే ఉన్నానుకొని చంద్రబాబుకు గోదావరి నీళ్లను కట్టబెట్టారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో శాలువాలు కప్పుకొని సన్మానం చేయించుకొని రేవంత్ రెడ్డి బలికా బక్రా అయ్యారని, ఆయన ఏం అయినా నష్టం లేదు కాని ఇక్కడ బలి అయ్యేది తెలంగాణ ప్రయోజనాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ మీటింగ్ లో నాలుగు విజయాలు సాధించానని రేవంత్ చెప్పుకుంటున్నారని.. అందులో ఏ ఒక్క అంశం కూడా కొత్తది కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. టెలిమెట్రీ స్టేషన్లు ఐదవరకే ఉన్నాయని.. కేఆర్ఎంబీ ఏపీలో ఉండాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.చంద్రబాబుకు రేవంత్ సద్దిమోస్తున్నారని, తెలంగాణ జాగృతి పక్షాన న్యాయపోరాటం చేసి బనకచర్లను అడ్డుకుంటామన్నారు.బనకచర్లపై చర్చించేందుకు ఢిల్లీకి వెళ్లలేదని చెప్పిన రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అపెక్స్ మీటింగ్ కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారని విమర్శించారు. ఒకవేళ భవిష్యత్తులో బనకచర్లపై సర్వేని రేవంత్ వర్యలు తీసుకోకుంటే కలిసివచ్చే పక్షాలతో ఢిల్లీలో పోరాటం చేస్తామన్నారు. ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని.. బనకచర్లతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గుగని కార్మికుడని, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ఒక ఎమ్మెల్సీని జాగృతి లెక్కల నుంచి తీసేసినా.. ఆయన ఎవరో తనకు తెలియదన్నారు. ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు.

# అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు పక్కగా హైటెక్‌సిటీ ఏర్పాటు

## విశాఖ, అనంతపురంలో మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు!

## అమరావతిలో అడుగుపెట్టనున్న మైక్రోసాఫ్ట్: త్వరలో ఒప్పందం

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు పక్కగా హైటెక్ సిటీని ఏర్పాటుచేయాలని టాస్క్‌ఫోర్సు కమిటీ నిర్దేశించింది. హైటెక్ ఇండస్ట్రియల్ హబ్‌లు అభివృద్ధి చేయాలని టాస్క్ ఫోర్స్ కమిటీ సూచించింది.టాస్క్‌ఫోర్సు నివేదికను సీఎంవో ప్రజల అవగాహనకు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఢిల్లీ బుధవారం జరిగిన సమావేశంలో టాస్క్‌ఫోర్సు నివేదికను సీఎం చంద్రబాబు అందజేసింది. దానిలో ఏఐ, సెమీ కండక్టర్లతో పాటు ఇతర స్వర్ణాంధ్ర ప్రదేశ్2047 లక్ష్య సాధన దిశగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి అన్న అంశంపై దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామిక దిగ్గజాలతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటైంది.క్వాంటమ్, సెమీకండక్టర్స్, డ్రోన్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకదృష్టి పెట్టాలని, దాని కోసం తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీ తరహాలో రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో సమీకృత ఐటీ పార్కులు, ఇంక్యుబేషన్ సెంటర్లు ఏర్పాటుచేయాలని, అభివృద్ధి, పరిశోధన వంటి నిర్దిష్టమైన విభాగాల్లో పనిచేసే సంస్థలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ సూచించింది. రాజధాని అమరావతి చుట్టుపక్కల మెడిసిటీని అభివృద్ధి చేయాలని పేర్కొంది. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కోఛైర్మన్‌గా ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ రూపొందించిన 360 పేజీల రిపోర్టును సీఎం చంద్రబాబు దిల్లీలో విడుదల చేశారు. ఆ రిపోర్టులోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్ర స్థూల ఉత్పత్తి లో 72 శాతం విశాఖపట్నం, ఏలూరు, ఎన్టీఆర్,కృష్ణా, తిరుపతి వంటి 15 జిల్లాల నుంచే వస్తోంది. ఆయా జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, రోబోటిక్స్, డేటా సెంటర్లు, ఏఐ, లాజిస్టిక్స్, లైఫ్‌సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్, మెరైన్, ఆక్వాకల్చర్, బ్లూ ఎకానమీ, థీమ్ ఆధారిత పర్యాటకం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. పారిశ్రామిక రంగానికి ప్రభుత్వ విధానాలన్నీ సరిగ్గా అమలయ్యేలా చూసేందుకు, ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తొలగించేందుకు, అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వ, పారిశ్రామికరంగ ప్రతినిధులతో పర్యవేక్షణ విభాగాన్ని ఏర్పాటుచేయాలి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పీ4 విధానం చాలా ఉపయోగపడుతుంది. ఇలాంటి విధానాల్ని అందిపుచ్చుకోవాలి. రాష్ట్రాభివృద్ధి లక్ష్యానికి రుణాలు అడ్డంకిగా మారకుండా చూసుకోవాలి. ద్రవ్యనియంత్రణ చట్ట నిబంధనల అమలు చేసేందుకు స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలి. నీతి ఆయోగ్‌తో కలసి స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ నెలకొల్పాలి. రెవెన్యూ వ్యయాలకు రెవెన్యూ రాబడిని మాత్రమే ఖర్చుచేయాలి. అప్పుల ద్వారా తెచ్చిన నిధుల్ని మూలధన వ్యయంపై వెచ్చించాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ కాన్సెప్ట్‌ను ప్రమోట్ చేయాలి. టెక్నాలజీ, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో అవకాశాల్ని అందిపుచ్చుకునేందుకు వరల్డ్ క్లాస్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటుచేయాలి. సెమీకండక్టర్లు, ఎనర్జీ స్టోరేజ్, సోలార్ సెల్స్, ఫ్యాబ్స్, డిస్‌ప్లే యూనిట్‌లు వంటి హై ఎండ్ ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తి పరిశ్రమల్ని నెలకొల్పడంపై దృష్టిపెట్టాలి. రైతు ఉత్పాదక సంస్థల బలోపేతం చేయడం, ఎగుమతులకు అనుగుణంగా అధిక విలువ కలిగిన ఉత్పత్తుల తయారీ, సీఫుడ్ పార్కులు, ప్యాకేజింగ్ టెక్నాలజీ, కోల్డ్‌చైన్, ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్, వ్యవసాయ పరికరాల తయారీ పీసీబీలు, విడిభాగాలు తయారీ, ఐటీ, హార్డ్‌వేర్ డిజైన్, మొబైల్ కాంపొనెంట్స్, బ్యాటరీలు, సోలార్‌సెల్స్, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్, మాడ్యూల్స్, టెలికం పరికరాలు తయారీ మౌలిక వసతులు,విశాఖపట్నం, అనంతపురంలలో మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, రాష్ట్రంలోని పోర్టుల అనుసంధానంతో పాటు ఆధునికీకరణ, పోర్టు ఆధారిత పరిశ్రమలు, తీరప్రాంతాల అభివృద్ధి, నౌకారవాణా, ఉపరితల జలరవాణా నీలి ఆర్థిక వ్యవస్థ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో విస్తృత అవకాశాలు కల్పించాలి.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 5 ఎపి నగరాలు

>> నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్రలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల జనాభా కన్నా ఎక్కువగా ఉన్న జాబితాలో విజయవాడ నగరపాలక సంస్థ, ఇండోర్, సూరత్, నవీ ముంబై తర్వాత చేరుకోవడం ఇదే మొదటిసారని, విజయవాడకు మరో పురస్కారం గార్బేజ్ ఫ్రీ సిటీ కేటగిరిలో సెవన్‌స్టార్ రేటింగ్ వచ్చిందని, 3 లక్షల నుండి 10 లక్షల జనాభాలో గుంటూరు,50 వేల నుండి మూడు లక్షల జనాభా కేటగిరిలో తిరుపతి ఈ పురస్కారాలను అందుకున్నాయన్నారు. స్పెషల్ కేటగిరిలో జీవిఎంసీ, మినిస్టీరియల్ అవార్డు కేటగిరిలో రాజమండ్రి అవార్డును అందుకుందన్నారు. రాష్ట్రంలో ఐదు నగరాలకు అత్యుత్తమ పురస్కారమైన స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారం రావడం ఎంతో గర్వకారణమన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 2021 తర్వాత మళ్లీ 2024లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకోవడం ఇది రెండోసారన్నారు. ఇప్పటి వరకు విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ స్థానాల్లోనే నిలుస్తున్నందున సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం దక్కిందని, దీనికి ముఖ్య కారణమైన ప్రజలు,పారిశుద్ధ్య కార్మికులు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు.కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ సూపర్ స్వచ్ఛత లీగ్‌లో స్థానం దక్కించుకోవాలంటే గత మూడు సంవత్సరాల్లో కనీసం ఒక్క సారైనా ప్రథమ మూడు స్థానాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును గెలిచి ఉండాలని, 2024 సంవత్సరం వరకు మొదటివ 20 స్థానాల్లో నగరంఉండాలని, ఈ నిబంధనల కనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థకు అర్హతలు ఉన్నందున సూపర్ స్వచ్ఛత లీగ్‌లో అత్యుత్తమ స్థానాల్లో ఉన్న ఇండోర్, సూరత్, నవీ ముంబైతో పాటు విజయవాడ నగరపాలక సంస్థ కూడ స్థానం దక్కించుకుందన్నారు. ఈ పురస్కారం తనకు దక్కినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా విజయవాడ నగరపాలక సంస్థను ఉత్తమస్థానాల్లో నిలిపిన కమిషనర్లు ప్రసన్న వెంకటేష్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ల పాత్రకూడ ఎంతో ఉందన్నారు. ఇప్పటికీ విజయవాడ నగరానికి వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ ఉందని,స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా గార్బేజ్ ఫ్రీ సిటీలో సెవన్‌స్టార్ వచ్చిందన్నారు. 2024 బుడమేరు వరదల్లో తీవ్ర విపత్తు సందర్భాన్ని ఎదుర్కొన్న విజయవాడ నగరపాలక సంస్థ ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా త్వరగా కోలుకుందని, ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లోనే 15 రోజుల ఉంటూ విజయవాడ నగరం కోసం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ దీనికి నిదర్శనమన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి పొంగూరు నారాయణ విపత్తు సమయంలో రాష్ట్రంలో ఉన్న పలు ప్రాంతాల నుండి 32 సీనియర్ మోస్ట్ ఐఎస్ ఆఫీసర్లు,200 మంది అధికారులను,10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో విజయవాడ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకై ప్రత్యేక శ్రద్ధ వహించడం,సూపర్ స్వచ్ఛత లీగ్‌లో పురస్కారం అందుకోవడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ముఖ్యంగా ఎంఎ యుడి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్, డాక్టర్ పి.సంపత్‌కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి వి.అనీల్‌కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక 2024లో స్వచ్ఛసర్వేక్షన్‌లో సహకరించిన ప్రజలు, ఎన్జీఓలు, రెసిడెన్స్ వెల్ఫేర్‌సొసైటీలు,సిబ్బంది, అధికారులు, మీడియా మిత్రులు,విజయవాడ నగరంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డెలిగేషన్‌లో భాగంగా అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి.చంద్రశేఖర్,ఎస్ఈ ప్రాజెక్ట్స్ పి.సత్యకుమారి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస ,పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రజియాసబీనా, శానిటరీ సూపర్‌వైజర్ శివరాంప్రసాద్, శానిటరీ ఇనస్పెక్టర్ బిఏ ప్రసాద్,శానిటరీ వర్కర్స్ శ్యామ్యూల్,ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ రామారావులు పాల్గొన్నారు.

# పూర్తి సహకారం

>> టక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు. ఆతిథ్య రంగంలో కేవలం హోటల్ గదులకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధ వినోద కార్యకలాపాలు, సేవల రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. ఎక్కడాకూడా మనం పెట్టుబడులకు ముందుకు వచ్చిన వారిని నిరుత్సాహపర్చకూడదన్నారు.ఇప్పటికి మనం సాధించిన పెట్టుబడులు అనితర సాధ్యమైన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీని మనం అనుకున్న సమయానికి పూర్తి చేయాలన్నారు.ఇంధనరంగంలో మనకు ఇంకా పెట్టుబడులు రావాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతో వ్యవహరించేవారికి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. హాజరైన మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టిజి భరత్, గొట్టిపాటి రవి కుమార్ , అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఇతర శాఖల ఉన్నతాధికారులు ఎస్ఐపీబీకి సమావేశానికి హాజరయ్యారు.

# దుస్థితిలోనా?

>> అని హైకోర్టు చెప్పింది. ఈ ఏడాది సాంఘిక సంక్షేమ, బిసి, గురుకుల హాస్టళ్లు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.633 కోట్లు కేటాయించిందని, అయినా పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ గైడ్‌లైన్స్ ప్రకారం ఎంత మేరకు నిధులు అవసరమో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

## వారం - వర్జ్యం

18-07-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
అష్టమి సా.5.00
అశ్విని రా.2.13
వర్జ్యం : ఉ.11.10-12.40
దు.ఉ.8.20-9.12, 2) మ.12.40-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్యక్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.

**వృషభం :** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.

**మిథునం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.

**సింహం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**కన్య :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** బంధువులతో అకారణంగా విరోధాల ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారి శ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.

**ధనుస్సు:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మకరం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగన్.. పోలీసుల్ని బెదరించడం సరికాదు

## పోలీసు అధికారుల సంఘం

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం జగన్.. డిఐజి స్థాయి అధికారులను మాఫియా డాన్‌లతో పోల్చడం అత్యంత దారుణమని రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలోనూ ఇదే పోలీసులు పనిచేసిన విషయం జగన్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా విధులు నిర్వహిస్తామన్న శ్రీనివాసరావు..అభ్యంతరాలుంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి కాని, ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఐపిఎస్ సిద్ధార్థ్ కౌశల్ వీఆర్ఎస్‌పైన జగన్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని స్పష్టం చేశారు. పోలీసుల్ని బెదిరించడం సరికాదన్నారు.

# ఆనందం.. ఉద్విగ్నం.. అద్భుతం!

>> శుభాంశు శుక్లా ఇంటికి వచ్చాక తనకు ఇష్టమైన ఆహారాన్ని వండేందుకు ఇప్పటికే ప్లాన్ చేసుకున్నట్లు ఆయన భార్య కమ్నా తెలిపారు. ఇప్పుడు శుభాంశు సురక్షితంగా భూమిపైకి తిరిగి వచ్చినందుకు సంతోషంగా ఉంది. ఇప్పుడు మేం భూమిపై మునుపటి జీవితాన్ని కొనసాగించడంపైనే దృష్టి పెడతాం. ఈ అద్భుత ప్రయాణం తర్వాత మేం మళ్లీ కలుసుకోవడమే మాకు పెద్ద పండుగ లాంటిది. అంతరిక్షంలో ఉన్నప్పుడు శుక్లా ఇంటి ఆహారాన్ని ఎంతగా మిస్అయ్యాడో నాకు తెలుసు. ఇంటికి వచ్చాక తనకు ఇష్టమైన వంటకాలను చేసేందుకు నేను ఇప్పటికే సిద్ధం ప్లాన్ చేసుకున్నా అని కమ్నా తెలిపారు. శుభాంశు 18 రోజుల అంతరిక్షయాత్రలో తనతో మాట్లాడిన ఫోన్‌కాలే అత్యంత ఆనందగా అనిపించిందని కమ్నా తెలిపారు. స్పేస్ స్టేషన్‌కు చేరిన వెంటనే వచ్చిన శుభాంశు కాల్ అద్భుతంగా అనిపించింది. ఆయన స్వరం వినడం, సురక్షితంగా ఉన్నాడని తెలుసుకోవడం నాకు అన్నింటికంటే గొప్ప విషయం. లక్నోలోని త్రివేణి నగరంలో ఉన్న శుభాంశు ఇంటి చుట్టూ ఆయన ఫొటోలతో అభినందన సందేశాలతో పోస్టర్లు నిండి ఉన్నాయి. ఆయన కుటుంబ సభ్యులు ఆనందంతోఉన్నారు. ఇదే మాసెలబ్రేషన్స్. దేశం నలుమూలల నుంచి వచ్చిన ఆదరణకు, ప్రేమకు మేం ఎంతో కృతజ్ఞతగా ఉన్నామని కామ్నా చెప్పారు. హ్యూస్టన్‌లోని పునరావాస కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లా, బుధవారం సాయంత్రం తనకుటుంబాన్ని కలుసుకున్నారు. తన కుటుంబాన్ని కలుసుకోవడం ఇంటికి తిరిగి వచ్చిన అనుభూతి వచ్చిందని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. తన భార్యను, కుమారుడి హత్తుకున్న ఫొటోలను షేర్ చేశారు. ఇది సవాలుతో కూడిన ప్రయాణం. అందుకోసం నేను రెండు నెలలు క్వారంటైన్‌లో గడిపాను. క్వారంటైన్‌లో ఉన్న సమయంలో నా కొడుకు 8 మీటర్ల దూరంలో ఉండాల్సి వచ్చింది. నీ చేతులపై క్రిములు ఉంటాయని తన తండ్రిని తాకకూడదని నా కుమారుడికి చెప్పేవారు. నా దగ్గరకు వచ్చిన ప్రతిసారి నాన్నను తాకడానికి నేను చేతులు కడుక్కోవచ్చా అని అడిగేవాడు. అది చాలా కష్టంగా అనిపించేది. కొన్నిసార్లు మనం బిజీగాఉంటాం. మన జీవితాల్లోని వ్యక్తులు ఎంత ముఖ్యమైన వారో మర్చిపోతుంటాము. ఈరోజు నాకు ఎంతో ఇష్టమైన వారినికలిశాను. అంతరిక్ష ప్రయాణాలు మాయాజాలంగా అనిపిస్తాయి. అయితే మనుషుల వల్లే అవి అలా మారాయని శుభాంశు రాసుకొచ్చారు.

# ఆరు లేన్లుగా విస్తరణ

>> గొల్లపూడి వరకు విస్తరిస్తేనే ప్రయోజనం ఉంటుందని లేఖలో సిఎం చంద్రబాబు వివరించారు. హైదరాబాద్ నుంచి మల్కాపూర్ వరకు 40 కిలోమీటర్లు 6 లైన్లుగా ఉంది. మల్కాపూర్ నుంచి విజయవాడ శివారు గొల్లపూడి వద్ద పశ్చిమ బైపాస్ వరకు 226 కిలోమీటర్లు ఇప్పుడున్న 4 వరుసల స్థానంలో 6 లైన్లుగా విస్తరించేలా గతంలోనే ప్రతిపాదన ఉంది. తాజాగా ఈ రహదారికి మార్గం సుగమం అయింది. 65 విస్తరణ మొదట ప్రతిపాదనల ప్రకారం మల్కాపురం నుంచి విజయవాడ శివారులోని గొల్లపూడి దగ్గర పశ్చిమ బైపాస్ వరకు ఇప్పుడున్న 226 కిలోమీటర్లు నాలుగు నుంచి ఆరు వరుసలుగా విస్తరించాలి. దీనికి 8,000 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేసి డిపిఆర్ సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గొల్లపూడి వరకు కాకుండా అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు క్రాస్ అయ్యే కంచికచర్ల వరకే విస్తరించే ప్రతిపాదనను హైవే అథారిటీ అధికారులు లేవనెత్తారు. దీంతో విస్తరణ 226 కిలో మీటర్ల నుంచి 198 కి.మీ. తగ్గిపోయింది. ఈ ఆలోచనను ఎంపి శివనాథ్ తీవ్రంగా వ్యతిరేకించి, సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సిఎం సైతం గొల్లపూడి వరకు ఆరు వరుసలు చేయాలని కేంద్రమంత్రికి లేఖ రాశారు. ఫలితంగా ప్రస్తుతం ఈ రహదారి విస్తరణకు సాకారమైంది.ఈ రహదారి విస్తరణతో పాటు పాత డిపిఆర్‌లో ఉన్న అంశాలు కూడా సాకారం కానున్నాయి. గొల్లపూడి మీదుగా వెళుతున్న విజయవాడ పశ్చిమ బైపాస్‌ను ఈ జాతీయ రహదారికి అనుసంధానం చేస్తారు. దీని వల్ల హైదరాబాద్-విజయవాడతో పాటు, హైదరాబాద్-చెన్నై మార్గాన్ని కూడా అనుసంధానం చేసినట్లు అవుతుంది. ఇబ్రహీంపట్నం దిగువ వరకు పశ్చిమ బైపాస్ వస్తోంది. దీంతో పాటు పరిటాల, ఐతవరం తదితర ప్రాంతాల్లోనూ బైపాస్‌లు రానున్నాయి. ఇబ్రహీంపట్నం రింగ్ దగ్గర నిర్మాణానికి సమస్య ఉన్నందున విటిపిఎస్ కాలువ వరకు ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లే విబి30 కూడా అనుసంధానం అవుతుంది. ఇలా గొల్లపూడి వరకు రోడ్డు విస్తరించడం వల్ల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు జరుగుతాయి.

# గ్రామీణ పరిశ్రమలకు కేంద్రం చేయూత

>> ధ్యంలో ఆహార ప్రాసెసింగ్ రంగంలో విలువ వృద్ధి, పారిశ్రామిక వెత్తలను ప్రోత్సహించుటానికి కేంద్రం ద్వారా ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ప్రాజెక్టులను రూపొందించి అమలుచేస్తుందన్నారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తికి సమీపంలోని ఐఐటిలో ఓ యూనిట్‌ను మంజూరు చేసామన్నారు.ఇక్కడ 90 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన యూనిట్‌ను ప్రారంభించటం తన అదృష్టంగా భావిస్తున్నానని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పాసెసింగ్ యూనిట్‌కు మెప్సి సహకారంతో ఏర్పాటు చేసామన్నారు.ఇదోక ఆదర్శ ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు. రెండు పుణ్యక్షేత్రాల మధ్య ఓ ఆశ్రమం వద్ద ఏర్పాటు చేసిన పరిశ్రమ దేశంలోని ఇతర పరిశ్రమలకు ఆదర్శంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి పాశ్వాన్ అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇది 'ఆత్మనిర్భర్ భారత్' మరియు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయటం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఏర్పాటు చేసామన్నారు. తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ,రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి అందించిన ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.

**గ్రామీణ పరిశ్రమలకు ప్రోత్సాహం: డైరెక్టర్**

ఐఐటిలో కామన్ ఇంక్యూటేషన్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా డైరెక్టర్ కెయన్ సత్యనారాయణ మాట్లాడుతూ 90 ఎకరాల విస్తీర్ణంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.3.5కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.ఈ నిధులను మెప్సి ద్వారా రూ.2.75కోట్లు, తిరుపతి ఐఐటి ద్వారా రూ.1.20కోట్లు ఖర్చుచేసినట్లు వివరించారు. పంటలకు నిలయమైన ఈ ప్రాంతంలో ఈ ఏర్పాటుతో గ్రామీణ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఇక్కడ, టమోటా, మామిడి, జామ వంటి పంటలను ప్రాసెసింగ్ వ్యాల్యూయాడిషన్ చేయబడుతుందన్నారు.గ్రామీణ పంటలకు ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. ఇందుకు మార్కెటింగ్ సదుపాయాలను కూడా కేంద్ర ప్రభుత్వం ఓ సంస్థను సూచించినట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర,కేంద్ర ఆహార ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్టు వాహనాలపై గ్రీన్‌టాక్స్ తగ్గింపు

>>సిక పన్ను విలువ, 10 నుంచి 12 ఏళ్ల వాటికి ఒక త్రైమాసిక పన్ను విలువ, 12 ఏళ్లు దాటితే రెండు త్రైమాసిక పన్నుల విలువ మేర చెల్లించేలా ఆదేశాలు జారీ చేసింది.

దీంతో ఆయా వాహనాల కేటగిరీ, వాటి వయసు బట్టి కనిష్ఠంగా రూ.800 మొదలుకొని గరిష్ఠంగా రూ.20 వేల వరకు ఏటా చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. గతంలో 2018- 19, 2019- 20లలో హరిత పన్ను కింద ఏడాదికి రూ.5 కోట్ల వరకు రవాణాశాఖ రాబడి ఉంటే, జగన్ ప్రభుత్వంలో 2022-23లో రూ.89.96 కోట్లు, 2023-24లో రూ.102.94 కోట్లకు రాబడి వృద్ధి అయింది.పెంచిన హరిత పన్ను తలకుమించిన భారమైందని దీనిని తగ్గించాలంటూ ఏపీ లారీ యజమానుల సంఘం పాదయాత్రలో లోకేశ్‌కు విజ్ఞప్తి చేసింది. అధికారంలోకి వచ్చాక పన్ను తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ప్రస్తుత విధానం తీసుకొచ్చారు. హరిత పన్ను తగ్గించడం వల్ల ప్రభుత్వానికి ఈ ట్యాక్స్ ద్వారా వచ్చే రాబడిలో ఏటా రూ.50.53 కోట్ల తగ్గనుంది. హామీ ఇచ్చినట్లుగా హరిత పన్ను తగ్గించడంతో ఎంతో ఊరట కలిగిందని ఏపీ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తెలిపారు.

# వల్లభనేనికి సుప్రీంలో చుక్కెదురు

>> దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వతరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. కోర్టుకు చెప్పారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ఏపీ హైకోర్టును సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరం నియోజకవర్గం పరిధిలోని బాపులపాడు, గన్నవరం, విజయవాడ గ్రామీణ మండలాల పరిధిలో వల్లభనేని వంశీ, ఆయన అనుచరులు గనులను కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్లకు పైగా నష్టం కలిగించారంటూ కృష్ణా జిల్లా గనులశాఖ అధికారి (ఎఫ్ఏసీ) పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయా వ్యక్తులకు తెలియకుండా వారి పేర్లపై ఫోర్జరీ పత్రాలు సృష్టించి సహజ వనరులను దోచుకున్నారని పేర్కొన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చేపట్టిన విచారణలో వంశీ పాత్ర ఉన్నట్లు తేలిందన్నారు.గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, భూ కబ్జా, నకిలీ ఇళ్ల పట్టాల కేసు ఇలా వివిధ కేసుల్లో దాదాపు 137 రోజుల పాటు జైలులోఉన్న వంశీ ఇటీవలేవిడుదలయ్యారు. ఆయనపైనమోదైన కేసుల్లో కొన్నింటికి ముందస్తు బెయిల్, మరికొన్నికేసుల్లో షరతులతోకూడిన బెయిల్‌లభించడంతో జైలునుంచి బయటకు వచ్చారు.

# ఆహార పదార్థాలు, మందుల నాణ్యతపై నిఘా పెంచాలి



**- మంత్రి సత్యకుమార్ యాదవ్**

విజయవాడ.జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి: ఆహార పదార్థాలు, మందుల నాణ్యతపై నిఘా పెంచాలితక్షణమే .ఖాళీలగా ఉన్న ఖాళీగా భర్తీ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.ఈ రెండు విభాగాలకు రెగ్యులర్ హెచ్వోడీలను నియమించాలికల్తీతో కూడిన ఆహార పదార్థాలు, నాణ్యత లోపించిన మందుల సరఫరా పరిణామాల దృష్ట్యా ఈ రెండు విషయాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) మరియు కల్తీ మందుల సరఫరాను నియంత్రించే డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డిసిఎ) విభాగాల్లో వివిధ శ్రేణుల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని మంత్రి సూచించారు. మంత్రిత్వ శాఖలోని పలు విభాగాల పనితీరును ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబుతో రెండున్నర గంటలకు పైగా గురువారంనాడు వెలగపూడిలోని ఏపి సచివాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షించారు. కల్తీ ఆహార పదార్థాలు, మందుల సరఫరాకు పాల్పడే వారిలో భయాన్ని కలిగించేలా తరచూ తనిఖీలు చేపట్టడానికి నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని, ఈ దిశగా కార్యాచరణ ప్రణాళికను చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ విషయంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపిఎం, డిసిఎ విభాగాలకు దీర్ఘకాలంగా రెగ్యులర్ విభాగాధిపతులు లేకపోవడంతో ఈ శాఖల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని మంత్రి అన్నారు. డిజిపి స్థాయి పోలీసు అధికారి ఆధ్వర్యంలో డిసిఎ పనిచేయాల్సి ఉన్నందున, ఉన్నతాధికారుల కొరత ఉన్న నేపథ్యంలో ఐజిపి స్థాయి అధికారిని డైరెక్టర్ జనరల్ డిసిఎగా నియమించేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

ఐపిఎంకు డైరెక్టర్ పోస్టు ఇప్పటివరకు మంజూరు కానందున, ఈ విభాగానికి మంజూరై ఖాళీగా ఉన్న కొన్ని స్థానాల్ని సరెండర్ చేసి డైరెక్టర్ పోస్టును సృష్టించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచడానికి వివిధ స్థాయిల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి సమగ్ర నియామక ప్రణాళికను రూపొందించి నియామకాలు చేపట్టాలని మంత్రి సూచించారు.



## ఎర్రచందనం స్మగ్లర్‌కు జామీను ఇచ్చిన వ్యక్తికి జైలు

తిరుపతి,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి: అసాం ఘిక కార్యకలాపాల క్రింద జాతీయ అటవీ సంపదను కొల్లగొట్టి అక్రమరవాణా చేసిన ఎర్రచందనం స్మగ్లర్ ముద్దాయి కోర్టుకు హాజరుకాకపోవడంతో, ముద్దాయికి జామీను ఇచ్చిన వ్యక్తికి 6నెలలు జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అంతేగాక 25వేల రూపాయలు జరిమానా అయినా చెల్లించాలని ఆర్ఎస్ఎస్ అదనపు న్యాయస్థానం న్యాయ మూర్తి జస్టిస్ నరసింహమూర్తి తీర్పువెలువడించారు. ఎర్రచందన అక్రమరవాణా కేసు నంబర్ 08/2016లో కర్నాటకకు చెందిన ఆసిఫ్ఆలీషేక్(34) అరెస్టుకాబడ్డాడు. అతనికి రేణిగుంట మండలానికి చెందిన కె.వెంకటరమణ జామీను ఇచ్చాడు. ముద్దాయి కోర్టుకు వాయిదాలకు హాజరుకాకపోవడంతో జామీను ఇచ్చిన వెంకటరమణకు ఆరునెలలు జైలుశిక్ష,లేదా 25వేల రూపాయలు జరిమానా చెల్లించాలని వెల్లడించారని ఆర్ఎస్ఎస్ ఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. ఎర్రచందనం అక్రమరవాణా కేసుల్లో ముద్దాయిలకు జామీను ఇచ్చే ముందు అప్రమత్తంగా ఉండాలని, జామీను ఇచ్చి జైలుపాలు కావద్దని ఆయన హెచ్చరించారు.

## స్మార్ట్‌సిటీలో వ్యర్థరహిత రైల్వేస్టేషన్‌గా తిరుపతి

తిరుపతి,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి: అంత ర్జాతీయ రైల్వేస్టేషన్‌గా రూపుదిద్దుకుంటున్న తిరుపతి రైల్వేస్టేషన్‌ను వ్యర్ధరహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం స్టేషన్ కన్సల్టేషన్ కమిటీ ఏర్పాటై తగిన నిర్ణయాలు తీసుకుంటోంది. గురువారం ఉదయం తిరుపతి రైల్వేస్టేషన్ మేనేజర్ చిన్నప్పరెడ్డి అధ్యక్షతన రైల్వే చీప్ ఆరోగ్యఅధికారి డాక్టర్ మురళీకృష్ణ, డివిజనల్ రైల్వే కమిటీ సభ్యుడు సాకం కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్‌బి హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్ బాబు, ఎన్.యువ రాజు లూనాయుడు, సాకం జయప్రసాద్, కె.గిరిజ ,ఎస్.నోము శంకర్, ఎస్.ముబారక్ బాషా ,బి.సప్తగిరిరాజు సమావేశమయ్యారు. తిరుపతికి దేశం నలుమూలల నుండి నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వస్తున్నారని, దీంతో తిరుపతి రైల్వేస్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రైల్వేస్టేషన్ నుండి ప్రధాన ప్రాంతాలకు చేరుకునేందుకు స్పష్టమైన దిశా సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెంట్ల నియంత్రించి, యాత్రికులకుసేవలందించేలా చూడాలన్నారు. తిరుపతి నుండి మరిన్ని స్టేషన్‌లకు రైలు మార్గాలను విస్తరించాలని, మెరుగైన సేవలందించేలా ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలని సమావేశంలో సభ్యులు నిర్ణయించి తీర్మానించారు.

## సేంద్రియ విధానాల ద్వారా పంటల సాగుకు కార్యాచరణ ప్రణాళిక

**వ్యవసాయ శాఖ సంచాలకుడు ఢిల్లీ రావు**

విజయవాడ, జూలై17,ప్రభాత వార్తప్రతినిధి: సేంద్రియ విధా నాల ద్వారా పంటల సాగుకు తిరిగి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా లక్ష్యసాధనకు కార్యా చరణ ప్రణాళిక రూపొందిం చినట్లు వ్యవసాయ శాఖ సంచాల కుడు ఢిల్లీ రావు తెలిపారు. పొలంపిలుస్తోంది కార్యక్రమము ద్వారా ముమ్మర



ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. గురువారం నాడు రాష్ట్ర వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో రసాయనిక ఎరువుల వినియోగంను తగ్గించే ప్రత్యామ్నాయ పద్ధతులను,వాటి ప్రయోజనాలను తెలిపే గోడ పత్రికను డిల్లీ రావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా డిల్లీ రావు మాట్లాడుతూ రాష్ట్రములో సాలీనా 36.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగిస్తున్నారని వాటి వినియోగంలో 4 లక్షల మెట్రిక్ టన్నులను అనగా 11 శాతం మేర తగ్గించేలా తీవ్ర కృషి చెయ్యాలని తద్వారా వినియోగాన్ని 32.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ ను ఆదేశించారని తెలిపారు ఆ లక్ష్యాన్ని సాధించేదిశగా కార్యాచరణను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఒకలక్ష మెట్రిక్ టన్నులను ,వివిధ రకాల సేంద్రీయ ఎరువులైన వర్మికంపోస్ట్,పశువుల ఎరువు , పచ్చి రొట్ట ఎరువులు తదితర వాటిని నేలకు అందించడం ద్వారా మరొక లక్షన్నర టన్నులను తగ్గించే ప్రత్యామ్నాయ అంశమని మరియు జీవన ఎరువులైన నైట్రోబాక్టీరియా ,ఫాసో బాక్టీరియా ,వేప పిండి ,నూతనముగా ప్రవేశపెట్టిన నానో ఎరువులైన నానో యూరియా, నానో డిఏపి తదితరములను వాడి ,రసాయనిక ఎరువుల వినియోగం లో చాలా సులభముగా 11 శాతం మేర తగ్గించవచ్చుని ,తద్వారా లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు .రైతులు ఎరువుల వాడకంలో సమతుల్యత పాటించకుండా విచక్షణ రహితముగా ముఖ్యముగా నత్రజని సంబంధిత ఎరువు అయిన యూరియాను వరి ,మొక్కజొన్న పంటలలో ఎక్కువగా వాడకం వల్ల పైర్లలో మెత్త దనం, సున్నితత్వం పెరిగి తెగుళ్ళ,పురుగులు ఎక్కువగా ఆశించి పంటలను దెబ్బతీస్తున్నాయని తెలిపారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

**- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ**

విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి: ఎరువులు అక్రమంగా నిల్వ చేసినా, అధిక ధరలకు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎపి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ హెచ్చరించింది.విత్తనాలు, ఎరువుల వ్యాపారులు నిబంధనలకు లోబడి వ్యాపారం నిర్వహించుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో వివిధ షాపులపై వ్యవసాయశాఖతో కలిసి నిర్వహించిన ఉమ్మడి తనిఖీల్లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన తనిఖీల్లో రూ.30 కోట్ల విలువైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలు నిలిపివేసినట్లు, 27.78 లక్షల విలువైన ఎరువులు సీజ్ చేసినట్లు తెలిపింది. మొత్తం 450 షాపుల్లో తనిఖీలు చేసినట్లు పేర్కొంది. 93 విత్తనాల దుకాణాల్లో 86.16 క్వింటాళ్ల విత్తనాల అమ్మకాలు నిలివేసినట్లు, 208 పురుగు మందుల దుకాణాల్లో 1.54 లక్షల లీటర్ల పురుగు మందుల విక్రయాలు నిలిపివేసినట్లు తెలిపింది.

# తిరుమల సమాచారం

## రూ.8.13కోట్లతో టిటిడికి ఐఒసి గ్యాస్‌ప్లాంట్

**- లడ్డూప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి గ్యాస్ వినియోగం**

**- భూమిపూజలో టిటిడి ఛైర్మన్ నాయుడు**

తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి: వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాల తయారీతోబాటు అన్నప్రసాదాల తయారీకి అవసరమైన గ్యాస్‌ను నిరంత రాయంగా అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు 8.13కోట్ల రూపాయల వ్యయంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ గ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుచేయడం జరుగుతుందని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలోని ఔటర్‌రింగురోడ్డులో బాటగంగమ్మ ఆలయా నికి సమీపంలో 1.86ఎకరాల విస్తీర్ణంలో ఈ గ్యాస్ ప్లాంట్‌ను టిటిడి-ఐఒసిఎల్ సంయుక్తంగా నెలకొల్పుతున్నట్లు చెప్పారు. రానున్న ఆరునెలల్లో



ఈ పనులు పూర్తయి టిటిడికి లడ్డూప్రసాదాల తయారీ, ఆన్నప్రసాదాల తయారీకి గ్యాస్ వినియోగం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ నూతన ప్రాజెక్ట్ ఏర్పాటుతో సంవత్సరానికి 1.5కోట్ల రూపాయలు టిటిడికి ఆదా అవుతుందని తెలిపారు. గురువారం ఉదయం ఔటర్‌రింగురోడ్డులో 45మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్‌స్టోరేజీ కేంద్ర నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్ భూమిపూజ చేశారు. ప్రస్తుతం టిటిడికి గత రెండు దశాబ్ధాలుగా ఐఒసిఎల్ సంస్థ ఎల్పీజిని నిరంతరాయంగా సరఫరా చేస్తోందన్నారు. ఇకపై 30 సంవత్సరాలు ఎల్పీజి సరఫరాకు టిటిడి-ఐఒసిఎల్ మధ్య ఒప్పందం కుదిరిందని ఛైర్మన్ వెల్లడించారు. ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ తిరుమల డంపింగ్ యార్డుప్రాంతంలో 12.05కోట్ల రూపాయలతో బయోగ్యాస్‌ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రతిరోజూ సేకరిస్తున్న 55టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఒసిఎల్ ప్లాంట్‌కు తరలించి రోజుకు వెయ్యికిలోల బయోగ్యాస్ ఉత్పత్తిచేయనున్నామని ఆయన తెలిపారు. ఈ ప్లాంట్‌లో 45మెట్రిక్‌టన్నుల మౌండెడ్ స్టోరేజ్ వెసల్స్, 1,500 కిలోల వేపరైజర్.అగ్నిమాపక యంత్రాంగం,స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్,రిమోట్ ఆపరేటింగ్ వాల్వ్‌లు, గ్యాస్‌లీకేజీ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సిసిటివి, జిఎంఎస్, టిఎఫ్ఎంఎస్,ఐఎల్ఎస్‌డి వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఇఇలు సుబ్రమణ్యం, సుధాకర్, డిఇ చంద్రశేఖర్, పిఆర్ఒ నీలిమ ,ఐఒసిఎల్ అధికారులు పాల్గొన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం

తిరుమల,జూలై 17ప్రభాత వార్తప్రతి నిధి టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 19వతేదీ నుండి 28వతేదీ వరకు ఆండాళ్అమ్మవారి తిరువడి పురం ఉత్సవం ఘనంగా జరగ నుంది. ఇందులో భాగంగా ఉత్సవ రోజుల్లో ఉదయం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ ఆండాళ్



అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహిస్తారు. ఈనెల 28వతేదీ సోమవారం ఆండాళ్అమ్మవారి శాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30గంటల నుండి 10.30గంటల వరకు గోవిందరాజస్వామివారు, ఆండాళ్అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఆరోజు సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8గంటల వరకు గోవిందరాజస్వామి, ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్ళి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అలిపిరి నుండి రామనగర్‌క్వార్టర్స్‌లోని గీతామందిరం, ఆర్ఎస్ మాఢవీధిలోని విఖనసాచార్యుల ఆలయం, చిన్నజీయర్ మఠం మీదుగా ఆలయానికి చేరుకుంటారు. రాత్రి 8గంటలకు ఆండాళ్అమ్మవారి సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు.

## ట్రేడింగ్ పేరుతో రూ.6లక్షలు స్వాహా

తిరుపతి,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి: అధిక ఆదాయం లభిస్తుందనేనెపంతో సైబర్‌నేరస్థులు తిరుపతి కెనడీనగర్‌కు చెందిన రూప్‌కుమార్‌ను మాయమాటలతో నమ్మించి మోసం చేశారు. కలర్స్‌ట్రేడింగ్ యాప్‌లో పెట్టుబడిపెడితే లాభం వస్తుందంటూ వాట్సాప్‌ద్వారా ఓ సైబర్ నేరగాడు అతనిని నమ్మించాడు. నిజమేనని నమ్మిన రూప్‌కుమార్ నుండి సైబర్‌నేరస్థుడు తొలుత 10వేల రూపాయలనుండి చివరకు 6లక్షల రూపాయల వరకు పెట్టించాడు. చివరికి పెట్టుబడిగా పెట్టిన నగదు డ్రాచేసుకోలేక మోసపోయినట్లు

## అగ్నిప్రమాదాన్ని నివారించిన రైల్వే కార్మికుడికి సత్కారం

గుంతకల్లు రైల్వే, జూలై 17,ప్రభాతవార్త యాంత్రిక లోపం కారణంగా తిరు పతిలో రైలుబోగీలో ఆక స్మికంగా సంభవించిన అగ్ని ప్రమాదాన్ని సకా లంలో స్పందించి ఘోర అగ్ని



ప్రమాదాన్ని నివా రించిన పాయింట్స్ మెన్ బి హరీష్‌ను డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, సీని యర్ డిఓఎం శ్రావణ్ కుమార్‌లు ఘనంగా సత్కరించి ప్రశంసించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఈ నెల 14న సోమవారం హిస్సార్ నుంచి తిరుపతికి వచ్చిన నెంబర్ 04714ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన జనరల్ బోగీ నెంబర్ జి.ఎస్.094432 ఖాళీ బోగీలో యాంత్రిక లోపంతో మధ్యాహ్నం 2.08గంటల ప్రాంతంలో మంటలు చెలరేగి అగ్నిప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ సమయంలో విధి నిర్వహణలో ఉన్న పాయింట్స్ మెన్ హరీష్ సకాలంలో స్పందించి సమయస్ఫూర్తితో వ్యవహరించి మంటలు వ్యాపించిన రైలు బోగీని రైలు నుంచి ఇరువైపులా వేరు చేసి ఘోర అగ్నిప్రమాదాన్ని నివారించాడు. ఈ విషయాన్ని తిరుపతికి చెందిన సంబంధిత అధికారులు సత్యనారాయణ, చినరెడ్డప్పలు గుంతకల్లు డివిజనల్ రైల్వే అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్ ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు గురువారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా తయారు చేసిన మెడల్, మెమొంటో, ప్రశంసాపత్రం,శాలువా కప్పి డిఆర్ఎం గుప్తా, సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్‌లుసత్కరించారు.

## టిటిడిలో సేవలందించడం సంతోషం

**- ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సతీష్**

తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి: హిందూధార్మిక సంస్థ,తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత తాము సేవలందించే బాగ్యం కలగడం నిజంగా ఆనందంగా ఉందని, టిటిడితో కలసి ఐఒసిఎల్ గ్యాస్‌ప్లాంట్ నిర్మాణం చేస్తున్నట్లు ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సతీశ్‌కుమార్ తెలిపారు. తమ సంస్థ దేవునికి సేవలందిస్తుండటం, భక్తులసేవ పరమావధిగా భావించామన్నారు. ఆయన గురువారం ఉదయం తిరుమలలో జరిగే కార్యక్రమానికి ముందు సతీష్‌కుమార్ దంపతులు ఉదయం విఐపి బ్రేక్‌లో



ఆలయంలోనికి చేరుకుని ఆనందనిలయుడ్ని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## పోక్సో కోర్టు పిపిగా న్యాయవాది 'గడ్డం రాజేశ్వరరావు'

**గతంలో ఉత్తమ ఎపిపిగా అవార్డు**



విజయవాడ,జులై 17,ప్రభాతవార్త విజయవాడ ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గడ్డం రాజేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఈయన 1989లో న్యాయవాద శాస్త్రంలో విద్యనభ్యసించి అనంతరం బేతనభట్ల సదాశివశాస్త్రి వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేసి ఆద్యంతం మెళుకువలను ఆకళింపుచేసుకున్నారు. అనంతరం మూడు సంవత్సరాల పాటు 12వ అదనపు జిల్లా కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. మరో మూడు సంవత్సరాల పాటు 8వ అదనపు జిల్లా కోర్టులో డిపాజిట్ దారులకు సంబంధించిన కేసులకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో ఆయన ఎన్నో కేసుల్లో నేరం చేసిన వారికి శిక్షలు వేయించడంలో తన వాదనాపటిమతో పధాన పాత్ర పోషించారు. 2017లో రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఎపిపిగా అవార్డును అందుకున్నారు. వీటిని పరిశీలన లోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం ఫోక్సో కోర్ట్‌కి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా పిపిగా నియామకమైన స్పెషల్ పిపి గడ్డం రాజేశ్వరరావుకు టిడిపి లీగల్‌సెల్ సీనియర్ నాయకులు చేకూరి శ్రీపతిరావు,బార్ మాజీ అధ్యక్షులు మట్టా జయకర్,కొండపల్లి సత్య న్నారాయణ, వి. గురు నాథం,గోగుశెట్టి వెంక టేశ్వరరావు,టిడిపి పార్టీ ఎన్టీర్ జిల్లా న్యాయ విభాగ సభ్యులు, విజ యవాడ సెంట్రల్ న్యాయ విభాగ సభ్యులు, బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఫోక్సో కోర్టుకు నియామకమైన గడ్డం రాజేశ్వరరావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కూటమి ప్రభుత్వానికి, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావుకు, పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని, మంత్రి సత్యకుమార్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## ముందస్తు గుర్తింపుతోనే టిబి నిర్మూలన సాధ్యం

**- గవర్నర్ జస్టిస్‌అబ్దుల్ నజీర్**

విజయ వాడ, జూలై17, ప్రభా తవార్తప్రతి నిధి: టీబీని ముం దు స్థుగా గుర్తిం చి, చికిత్స చేస్తే నే, 2025 నాటికి ఆ వ్యాధిని నిర్మూ లించాలనే లక్ష్యా న్ని చేరు కోగలం అని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ తెలిపారు. రాష్ట్రంలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' అమలు తీరుపై రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంతో పాటు 'టీబీ నిర్మూలనకు అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరం అని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ని-క్షయ్ పోర్టల్‌లో గవర్నర్ తన పేరును నమోదు చేయించుకొని గుర్తింపు పత్రాన్ని తీసుకున్నారు. సీడీడీ టీబీ అధికారి డాక్టర్ భవానీసింగ్ కుష్వాహా,

జాతీయ కన్సల్టెంట్(ని- క్షయ్ మిత్ర ఇనిషియేటివ్) డాక్టర్ డి.ధర్మారావు,టీబీ సంయుక్త సంచాలకుడు డాక్టర్ టి.రమేష్ రాష్ట్రంలో టిబినీ నిర్మూలించడానికి తీసుకుంటున్న చర్యలను గవర్నర్‌కు వివరించారు. 20 మంది టీబీ రోగులకు గవర్నర్ తరపున పోషకాహార బుట్టలను పంపిణీ చేయడానికి ఆయన ఎక్స్ అఫీషియో కార్యదర్శి డాక్టర్ హరిజవహర్‌లాల్ రూ.84 వేల చెక్కును అధికారులకు అందచేశారు.

## అలిపిరి వద్ద హడలెత్తించిన చిరుత

**- అరవింద్ కంటి ఆసుపత్రి పరిసరాల్లో సంచారం**

తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల నడక దారులతోబాటు ఘాట్‌రోడ్డు మార్గాల్లో చిరుతపులులు భక్తులు హడలెత్తిస్తున్నాయి. చిరుతలను జనసంచారంలోకి రాకుండా దూరంగా తరిమేయడానికి స్మార్ట్‌సౌండ్‌స్టిక్స్ వినియోగిస్తున్నారు. దీనివల్ల సత్ఫలితాలు వున్నాయి. తాజాగా గురువారం



తెల్లవారు జామున 5.30 గంటల సమయంలో అలిపిరి నడకమార్గానికి సమీపంలోని అరవింద్‌కంటి ఆస్పత్రి ప్రాంతంలో చిరుత సంచరించింది. చిరుతలను కట్టడి చేసేందుకు అటవీశాఖ ఏర్పాటుచేసిన ఇనుపకంచెను దాటుకుని రోడ్డుపైకి వచ్చి అటూఇటూ సంచరించింది. ఓచోట కూర్చుని మాటువేసింది. అక్కడి నుండి కొంత దూరం వెళ్ళి సంచరించింది. ఆ మార్గంలో చిరుతను చూసిన వాహనదారులు, జనం భయంతో పరుగులు పెట్టారు .

## క్వాంటమ్ వ్యాలీకి కంపెనీలు క్యూ కడుతున్నాయి

**- బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్**

విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి: ప్రపంచంలోనే అతి పెద్ద కంపెనీలు అమరావతి క్వాంటమ్ వ్యాలీకి క్యూ కడుతున్నాయని ఏపీ బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు.

అమరావతి క్వాంటం వ్యాలీ చరిత్ర సృష్టించడం ప్రారంభిం చిందన్నారు. ఐబీఎం,టీసీఎస్‌ల భాగస్వామ్యం తో ప్రారంభమైన క్వాంటమ్ వ్యాలీ ప్రస్థానం... మైక్రోసాఫ్ట్ రాకతో వంద రెట్టు పెరిగిందని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీ పెట్టుబడి పెడతామని చెప్పడం హర్షణీయమన్నారు.

## ఆటోలో తరలిస్తున్న గంజాయి స్వాధీనం

**ఏడుగురు నిందితులు అరెస్టు : ఎస్పీ వకుల్ జిందాల్**

విజయనగరం, జూలై 17 (ప్రభాతవార్త ప్రతినిధి) విజయనగరంలోని ట్యాంకు బండ్ రోడ్డు ఎల్ ఐ సి భవనం సమీపంలో 1వ పట్టణ పోలీసులు 46 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. తమ సిబ్బందికి వచ్చిన



ఖచ్చితమైన సమాచారంతో ఎపి 39 ఎంయు 6259 నెంబరు గల ఆటోలో ఒడిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి తరలించేదుకు తీసుకువస్తున్న 46కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు, పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందుతుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లుగా ఆయన చెప్పారు. గంజాయి అక్రమ రవాణను తీవ్రంగా పరిగణిస్తున్నామని, కారకులైన వారిని కేసుల్లో నిందితులుగా చేర్చుతున్నామన్నారు.


**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

**e-Proc.NIT No.1269/17/E/TO/2025-26, Dt.16-07-2025**

Road Pavement, Pipeline and Interconnection, Gravel Road, Engaging of Breaker and filling with gravel Laying of Wet mix etc., under NCAP & General funds.
Est Cost Rs. 68.43 Lakhs

| | | |
|---|---|---|
| Download start date & time | Dt.18-07-2025 from 3.30 P.M. | Dt.18-07-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.28-07-2025 upto 3.30 P.M. | Dt.02-08-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.28-07-2025 upto 4.00 P.M. | Dt.02-08-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.28-07-2025 after 4.30 P.M. | Dt.02-08-2025 after 4.30 P.M. |

**Contact Nos. 9849908295, 9849907020.**
Further details can be seen at www.apeprocurement.gov.in
COMMISSIONER

వార్త

పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది, నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్లే!

-జార్జి హెర్బర్ట్

# 'ధరల' పాపం తలా పిడికెడు!

సన్నాయి నొక్కులేకానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపు అజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే చెబుతున్నారు తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదేనన్నట్లుగా ఉంది. ముఖ్యంగా పండుగ సీజన్‌లలో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఈసారిపండుగలు ఆరంభంకాకముందే ధరలు పెరిగిపోతున్నాయి. మొన్న తొలిఏకాదశి పండుగకు ముందు నుండే ధరలు పెంచేశారు. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఇలా ధరలు కొండెక్కడానికి కారకులెవరు? కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలి? చర్యలు ఎవరు తీసుకుంటారు? దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్య తరగతి కూడా కొట్టుమిట్లాడుతున్నారు. పోని ఉత్పత్తి చేస్తున్న అన్నదాతలకు ధరవస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ఏమాత్రం గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళ లోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాములకు చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇందుకు ఉల్లిగడ్డ ధరలను ఉదహరించవచ్చు. రైతుల వద్ద ఉన్నప్పుడు పది, పదిహేను రూపాయలకు మించి అమ్ముడుపోకపోతే దళారుల వద్దకు చేరిన తర్వాత కిలో వంద రూపాయలకు చేరుకుంటుంది. రెండువందలకు అమ్మిన సందర్భాలు కూడా ఉన్నాయి. అన్ని సరుకుల ధరల పరిస్థితి అదే. ఇదేదో ఇప్పుడుకొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రాను రాను పెరిగిపోతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. ఏ సరుకు ఎంత ధర అమ్మాలోవారే నిర్ణయిస్తున్నారు. చట్టంప్రకారం లైసెన్సులు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యవసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపుచేయలేకపోవడం కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారంవైపు ప్రయత్నాలు చేయడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీ విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ, రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలోఎన్నిక కావాల్సిన రైతుల ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మొత్తం మీద మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజల చేత తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీచేసే సత్తా లేని వారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దాయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రంగా మిగిలిపోతున్నది. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతరప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇంచుమించు ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టిన రైతుబజార్లు సైతం దళారుల పాలైపోయాయనే చెప్పొచ్చు. ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు తగ్గుతాయో, ఎందుకు అలా జరుగుతుందో చెప్పలేనిపరిస్థితి. వాస్తవంగా గత రెండు, మూడేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో వరి ధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండుతున్నది. అంచనాలకు మించి దిగుబడులు వస్తున్నాయి. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కిలో అరవై రూపాయల వరకు దాటిపోయింది. వాస్తవంగా చూస్తే 2018-23 మధ్య ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారుగా భారత్ గుర్తింపు పొందింది. థాయిలాండ్, వియత్నాం, పొరుగునున్న పాకిస్థాన్ లాంటి తదితర దేశాల్లో బియ్యం ధరలు పెరిగాయంటే అర్థం చేసుకోవచ్చు. అందుకుఎన్నో కారణాలున్నాయి. కానీ సమృద్ధిగా పంటల దిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతుపట్టడం లేదు. ఉప్పు, పప్పు, బెల్లాలేకాదు సామాన్యులకు అవసరమైన అన్ని సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పండుగల సీజన్ ముమ్మరం అయితే పరిస్థితి ఎలా ఉంటుందోనని అన్ని వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. మొత్తం మీద పెరిగినా, పెరుగుతున్న ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలుకూడా అల్లాడిపోతున్నారు. సమస్యలను ఇలానే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఎవరిని ప్రశంసిస్తున్నాం అన్నది గొప్ప విషయం కాదు. ఎవర్ని నిందిస్తున్నాం అనేదే బాధాకరమైన విషయం.



విలియం ఆస్లర్

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.



ఆడమ్ స్మిత్

## ప్రజావాక్కు



### ఒత్తిడి లేని శిక్షణా కార్యక్రమాలు జరగాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానోపాధ్యాయులకు జరుగుతున్న స్కూల్ లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శిక్షణా కార్యక్రమాలలో రిసోర్స్‌పర్సన్ అయిన ఒక ప్రధానోపాధ్యాయులు ఒత్తిడికి లోనై గుండె పోటుతో మరణించారు. గతంలోకూడా ఉపాధ్యాయ శిక్షణాకేంద్రాలలో అనేకమంది ఉపాధ్యాయులు మరణించిన విషయం అందరికీ తెలిసిందే. శిక్షణా కార్యక్రమాలకు ఎవరికీ మినహాయింపు లేదు. అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని విద్యాశాఖ అధికారులు హెచ్చరికలు జారీచేయడంతో అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమాలకు హాజరై మృతి చెందుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు తప్పనిసరి చేయరాదు. తమకు ఇష్టమైతేనే ఉపాధ్యాయులు హాజరయ్యేందుకు వీలుగా మార్చాలి. ఉపాధ్యాయులకు ఒత్తిడి లేని శిక్షణా కార్యక్రమాలు జరపాలి. నిర్బంధ శిక్షణ కార్యక్రమాలు రద్దు చేయాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### నివేదికలలో నిజమెంత?

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదికలలో ఆదాయ అసమానతలు తగ్గాయి అని ఒక రిపోర్టు విడుదల చేసింది. మరి ఆ నివేదిక కరెక్ట్ అనుకుందాం. అట్లా అయితే మహారాష్ట్రలో గడిచిన సంవత్సర కాలంగా రైతు ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయి. ఇవ్వాళ దేశంలో ప్రతి రైతు అప్పుల ఊబిలో ఎందుకు కూరుకొని పోతున్నారు? ఇవ్వాళ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత దేశం రూపొందింది అని ప్రభుత్వాలు మీడియా సంస్థలు ఉదరకొడుతున్న నిజం ఆవ గింజ అంత మందం కూడా లేదు అనేది వాస్తవం.

- భారత అవినాష్, జనగామ

### ప్రతినిధులకు విద్యా అర్హతలు

ప్రజా ప్రతినిధులకు విద్యా అర్హతలు నిర్ణయించాలి. ప్రభుత్వ శాఖల పని తీరుపై పరిశీలించడానికి విద్య అవసరం. రాయడం, మాట్లాడడం కోసం విద్యా అవసరం. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాఅవసరం ఉంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ చైర్మన్‌కు విద్యాఅర్హతలు నిర్ణయించాలి. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### ఫారెక్స్ నిల్వలు ఆర్థిక స్థిరత్వానికి పునాది

**భారతదేశం** తన ఆర్థిక ప్రయాణంలో మరో కీలక ఘట్టాన్ని చేరుకుంది. ప్రపంచంలో అత్యధిక విదేశీమారక నిల్వలు కలిగిన నాలుగవ దేశంగా భారత్ అవతరించడం దేశ ఆర్థిక బలాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఇటీవల ఆర్బీఐ ప్రకటించిన ప్రకారం, భారత ఫారెక్స్ నిల్వలు మళ్లీ 700 బిలియన్ డాలర్లకు చేరువయ్యాయి. ఇది జీవితకాల గరిష్టానికి మరింత దగ్గరగా ఉందని చెప్పవచ్చు. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువ పెరగడం, బంగారం ధరల పెరుగుదల, ఎగుమతుల వృద్ధి, విదేశీ పెట్టుబడులు, అంతర్జాతీయ మార్కెట్లలో స్థిరతవంటి అంశాలు ఈ పురోగతికి ప్రధాన కారణాలు. రూపాయి విలువలో స్థిరత్వం, దేశీయ ఆర్థిక వ్యూహాల ప్రభావం కూడా దీనిని బలపరిచాయి. భారీ ఫారెక్స్ నిల్వలు దేశ ఆర్థిక స్థిరతకు పునాది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### తక్షణమే జనాభా పెంచవలసిన పని లేదు

**అమెరికా,** చైనా వంటి అభివృద్ధి చెందిన, పారిశ్రామిక దేశాల్లో జననాల రేటు, యువత సంఖ్యతగ్గిపోతుంది. గనుక ఆంధ్రప్రదేశ్‌కి ఆ పరిస్థితి రాకూడదనీ, ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ముఖ్యమంత్రి చెబుతున్నారు గానీ భవిష్యత్తులో మనకు ఆ అవసరం ఏర్పడదు. అమెరికా దేశ జనాభా 34 కోట్లు యూపీ, బీహార్ రాష్ట్రాల అంత. అమెరికాలో కూడా నేడు నిరుద్యోగం పెరిగి పోతుందనేకదా, విదేశీయుల ప్రవేశంపై ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ ఎన్నో ఆంక్షలు విధిస్తున్నాడు. ఇక చైనా జనాభా 141 కోట్లు. విస్తీర్ణంలో మాత్రం మన దేశం ఆ దేశాలలో సగం కూడా లేదు. స్వాతంత్ర్యం పిమ్మట 40 కోట్ల లోపు వున్న మన దేశ జనాభా నేడు 143 కోట్లకు పెరిగింది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### వింత ప్రయోగాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో, ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో వింత వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వం మూడు, నాలుగు, ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు. ఇప్పటి ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలను ప్రవేశపెట్టారు. పదవ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలలోమార్పులు తీసుకురావాలనిభావించడం, అసలు పదవ తరగతికు ఏడు పేపర్లు, ఏడు సబ్జెక్టులకు ఎగ్జామినేషన్స్ ఎందుకు చేపడుతున్నారో అర్థం కావడం లేదు. దశాబ్దాలుగా ఆరు పేపర్లు ,ఆరు సబ్జెక్టుల విధానమే ఉన్నది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మనవి
ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాధ్యత ఎవరిది? వేలెత్తి చూపేదెవరిని?

**రైల్వే భద్రతకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు ఎప్పటికప్పుడు సమీక్షించబడాలి. భద్రతా విషయంలో ఎవరు బాధ్యత వహించాలో స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. రైల్వే కార్యాచరణ విభాగం నుండి వేరుగా ఒక స్వతంత్ర భద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయడం కూడా మంచి ఆలోచన. కొన్నిసార్లు ప్రజలు ప్రమాదకరమైన పనులను కూడా అలవాటుగా చేస్తారు. గేటు తెరిచి ఉన్నప్పుడు చాలా మంది డ్రైవర్లు దూసుకుపోతారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల్లో మార్పు రావాలంటే వారికి సరైన అవగాహన కల్పించాలి. ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజెప్పాలి. ఈ విధంగా సమగ్రమైన చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. కడలూరులో ప్రాణాలు కోల్పోయిన వారిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు.**

డి జె మోహన రావు

తమిళనాడులోని కడలూరు జిల్లాలోని సెమ్మన్‌కుప్పంలో 8 జూలై 2025న రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద పాఠశాల వ్యాన్ ప్యాసింజర్ రైలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు విద్యార్థులు మరణించడం అత్యంత దురదృష్టకరం. ఇది భారతీయ రైల్వే వ్యవస్థలో భద్రతా లోపాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలియజేస్తుంది. ఇలాంటి ప్రమాదాలు మన దేశంలో కొత్తేమీ కాదు. గతంలో కూడా రైల్వే క్రాసింగ్‌ల వద్ద పాఠశాల బస్సులు, వ్యాన్‌లు ప్రమాదానికి గురైన ఘటనలు అనేకం ఉన్నాయి. 2014లో మెదక్ జిల్లాలోని మసైపేట్ ప్రమాదంలో పదహారు మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. కడలూరులో ఇది మానవ సహిత క్రాసింగ్ వద్ద జరిగినప్పటికీ ఇలాంటి ప్రమాదాలకు మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. గణాంకాలు చూస్తే భారతదేశంలో ఎక్కువ రైల్వే ప్రమాదాలు లెవెల్ క్రాసింగ్‌ల వద్దనే జరిగాయని తెలుస్తుంది. ముఖ్యంగా గేట్‌ను పర్యవేక్షించే సిబ్బంది తమ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించకపోతే ప్రమాదాలు జరుగుతాయి. గేటు వేయాల్సిన సమయంలో నిర్లక్ష్యంగా ఉండటం, నిద్రపోవడం వంటివి ప్రధాన కారణం. పై అధికారులు కూడా తమ సిబ్బంది పనితీరును క్రమం తప్పకుండా పరిశీలించాలి. కొన్నిసార్లు రైల్వే ట్రాక్‌ల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలైన అండర్‌పాస్‌లు లేదా ఓవర్‌బ్రిడ్జ్‌ల నిర్మాణం ఆలస్యం కావడం కూడా ప్రమాదాలకు దారితీస్తుంది. ఇక రోడ్డు వినియోగదారుల విషయానికి వస్తే వారు కూడా రైల్వే నిబంధనలను తప్పకుండా పాటించాలి. కడలూరు ఘటనలో వ్యాన్ డ్రైవర్ తొందరపాటు ప్రదర్శించాడని కొందరు చెబుతున్నారు. పాఠశాల యాజమాన్యాలు తమ విద్యార్థుల రవాణా కోసం ఉపయోగించే వాహనాలు మంచి స్థితిలో ఉన్నాయో లేదో, డ్రైవర్లకు తగిన శిక్షణ ఉందో లేదో నిర్ధారించుకోవాలి. స్థానిక ప్రభుత్వాలు కూడా రైల్వే భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి. భారతీయ రైల్వే తన భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇప్పటికీ కొన్ని కీలకమైన లోపాలు ఉన్నాయి. మానవ సహిత క్రాసింగ్‌లు ఎక్కువగా మానవ సిబ్బందిపై ఆధారపడటం వల్ల వారి అలసట, ఏమరుపాటు, శిక్షణ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. చాలా లెవెల్ క్రాసింగ్‌లలో ఇంకా చేతితో పనిచేసే గేట్లు ఉండటం మానవ తప్పిదాలకు ఆస్కారం ఎక్కువ. అన్ని మానవ సహిత గేట్లకు సిగ్నలింగ్ వ్యవస్థతో అనుసంధానం లేకపోవడం కూడా ఒక పెద్ద లోపం. కడలూరులో జరిగిన ప్రమాదంలో ఇదే జరిగింది. గేట్‌కీపర్ల పనితీరును సరిగ్గా పర్యవేక్షించే వ్యవస్థ లేకపోవడం, సరైన కమ్యూనికేషన్ లేకపోవడం (కొన్నిసార్లు భాషా సమస్యల వల్ల), ఆధునిక భద్రతా సాంకేతికతలను పూర్తిగా ఉపయోగించకపోవడం వంటి కారణాల వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి విషా



దాలు జరగకుండా ఉండాలంటే రైల్వే శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా ఉన్న మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లన్నింటినీ తక్షణమే తనిఖీ చేయాలి. అక్కడ ఉన్న గేట్లు, సిగ్నలింగ్ వ్యవస్థలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూడాలి. వీలైనంత త్వరగా అన్ని లెవెల్ క్రాసింగ్‌లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. గేట్ కీపర్లకు, ఇతర సిబ్బందికి భద్రతా నియమాలపై మళ్లీ శిక్షణ ఇవ్వాలి. స్థానిక ప్రభుత్వాలతో కలిసి పెండింగ్‌లో ఉన్న అండర్‌పాస్‌లు, ఓవర్‌బ్రిడ్జ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. పాఠశాల వాహనాలను కూడా తప్పనిసరిగా తనిఖీ చేయాలి. మధ్యకాలికంగా అన్ని మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లను సిగ్నలింగ్ వ్యవస్థతో అనుసంధానం చేయాలి. ఎక్కువప్రమాదం ఉన్న చోట్ల ఓవర్‌బ్రిడ్జ్‌లు లేదా అండర్‌బ్రిడ్జ్‌లు నిర్మించాలి. ఆధునాతన హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. రిమోట్ మానిటరింగ్ ద్వారా లెవెల్ క్రాసింగ్‌లను పర్యవేక్షించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలుతీసుకోవాలి. దీర్ఘకాలికంగా, ప్రధాన మార్గాల్లో అన్ని లెవెల్ క్రాసింగ్‌లను పూర్తిగా తొలగించాలి. భద్రతా సాంకేతికతను నిరంతరం అభివృద్ధి చేయాలి. రైల్వేలో భద్రతా సంస్కృతిని పెంపొందించాలి. ప్రజలకు కూడా రైల్వే భద్రతపై నిరంతరం అవగాహన కల్పిస్తూ ఉండాలి. లెవెల్ క్రాసింగ్ ప్రమాదాలను తగ్గించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలి. కవాచ్ వంటి స్వదేశీ సాంకేతికతను దేశవ్యాప్తంగా విస్తరించాలి. కృత్రిమ మేధస్సును ఉపయోగించి ప్రమాదాలను ముందుగానే గుర్తించాలి. డ్రోన్‌ల నిఘా ఏర్పాటు చేయాలి. అధునాతన సెన్సార్ల ద్వారా పట్టాలపై అడ్డంకులను గుర్తించాలి. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించవచ్చు. అయితే ఈ సాంకేతికతలను ఉపయోగించడానికి ఎక్కువ పెట్టుబడి పెట్టాలి. వాటిని నిర్వహించడానికి శిక్షణ పొందిన సిబ్బంది ఉండాలి. భద్రతా వ్యవస్థలు ఎంత బాగున్నా మానవ తప్పిదాలు జరిగే అవకాశం ఉంటుంది. డ్రైవర్లు గేట్లు ఎందుకు వేయరు? గేట్ కీపర్లు ఎందుకు నిద్రపోతారు? అనే విషయాలను అర్థం చేసుకోవాలి. ప్రజల్లో భద్రతా నియమాల పట్ల అవగాహన పెంచాలి. సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావచ్చు. రైల్వే భద్రతకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు ఎప్పటికప్పుడు సమీక్షించబడాలి. భద్రతా విషయంలో ఎవరు బాధ్యత వహించాలో స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. రైల్వే కార్యాచరణ విభాగం నుండి వేరుగా ఒక స్వతంత్ర భద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయడం కూడా మంచి ఆలోచన. కొన్నిసార్లు ప్రజలు ప్రమాదకరమైన పనులను కూడా అలవాటుగా చేస్తారు. గేటు తెరిచి ఉన్నప్పుడు చాలా మంది డ్రైవర్లు దూసుకుపోతారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల్లో మార్పు రావాలంటే వారికి సరైన అవగాహన కల్పించాలి. ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజెప్పాలి. ఈ విధంగా సమగ్రమైన చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. కడలూరులో ప్రాణాలు కోల్పోయిన వారిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు. ●

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం..బాధ్యతతో మెలగుదాం!

డాక్టర్. వై. సంజీవ కుమార్

ప్రపంచంలోనే అత్యున్నతమైన నగరాలలో హైదరాబాద్ మహానగరం ఒకట. కోటికిపైగా నివసిస్తున్న ప్రజలు, మరి అలాంటి మేటి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటం, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడం, సిగ్నల్స్ సరిగ్గా పనిచేయకపోవడం వంటి కారణాలు అందులో వాహనదారులు నియమనిబంధనలు పాటించకపోవడం. చాలా ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దుకాణాలు లేదా ఇతర నిర్మాణాలు చేపట్టడం, తోపుడుబండ్లు రోడ్లపైననే నిలపడం వల్ల పాదచారులు రోడ్లపై నడవాల్సివస్తుంది. వాహనాలు రోడ్ల మధ్యలో ఎదురెదురుగా నడిపిస్తున్నారు. విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. మరికొన్ని వాహనాలకు రద్దీగా ఉండే ప్రాంత్రాలలో రోడ్ల పక్కనే నిలిపివేస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుంటున్నాము, కొత్త మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్తూనే ఉన్నారు. అమలు ఎప్పుడు అనేది భేతాళుని ప్రశ్నల మిగిలిపోయింది. ట్రాఫిక్ అధికారులు ప్రజల ఆరోగ్యం మీద దృష్టి పెట్టి హెల్మెంట్ లేనివాళ్లకు చలాన్లు విధిస్తున్నారు. మరి ట్రాఫిక్ నియంత్రణకు ఎంత వరకు చర్యలు తీసుకుంటున్నారు అనేది ప్రత్యేక్షంగా చూస్తున్న వాళ్ళకే అర్థం అవుతుంది. ప్రజల నుంచి పన్నులు వసులు చేయడంఎంత ముఖ్యమో, ప్రజలకు అందించాల్సిన విధులు కూడా అంతే అవసరం. వాహనదారులు ఎవ్వరివాళ్ళే ఒకటే పెనాలిటీ కదా, ఎవ్వరు చూడడం లేదు కదా అనే నిర్లక్ష్య ధోరణి ఎన్నో అవాంతరాలకు దారి తీస్తుంది. పెనాలిటీ కట్టే వాళ్ళు ఏదో ఒక రూపంలో ఇతరుల నుంచే వసూలు చేస్తారు. అంటే వాళ్ళుచేసే తప్పులకు ఇతరులకు భారం అవుతుంది అనే ఆలోచన చేయకపోవడం శోచనీయం. అధికారులు ఫొటోస్ తీయడం జరిమానాలు విధించడం, వేసిన జరిమానాలు వసూలు చేయడమే కాకుండా, పది జరిమానాలు ఉన్న వాహనాలను సీజ్ చేయగలిగితే వాహనదారులలో మార్పు వస్తుంది. కేవలం డబ్బే ప్రదానం కాదు, ప్రాణమే ముఖ్యం అనేది ప్రతి ఒక్కరు గుర్తెరగాలి. చిన్నారులను



వాహనాలలో పాఠశాలలు తీసుకెళ్లే తల్లిదండ్రులు ట్రాఫిక్ నియామలకు తగ్గట్టు ప్రవర్తించకపోవడం ఆ చిన్నారులకు పెద్దవాళ్లు చేసే చర్యలు సరైనవే అనే ఆలోచనలతో పెరుగుతారు. వాళ్లు అలానే ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ఉంటారు. ఈ చిన్న విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచించకపోవడం పిల్లల్లకు పెనుశాపంగా మారుతుంది. వాళ్లు నియంత్రణ కోల్పోయి ప్రయాణం చేస్తారు. అనుకోని ప్రమాదాలు జరిగితే బాధపడటం తప్ప ఇంకా ఏమి మిగలదు. రోడ్లపైన ఉండే జీబ్రా లైన్స్ గురించి కూడా చాలా మందికి అవగాహన లేకపోవడం అనేది ఆశ్చర్యకరమైన విషయాలే. ఉన్నతమైన చదువులు చదివినవాళ్లు, ఉన్నతమైన ఉద్యోగాలుచేస్తున్న వాళ్లు సైతం జీబ్రా లైన్స్ మీద వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు బస్సు స్టాండ్ వద్ద ఆగకుండా రోడ్ల మధ్యలో నిలిపివేయడం వెనక ఉండే వాహనాలకు ఎంత తీవ్రమైన ఇబ్బంది అనేది గ్రహించకపోవడం కూడా ఆశ్చర్యకరమే అవుతుంది. ప్రజలు బస్సుస్టాండ్‌లో నిలువకుండా రోడ్ల మధ్యలో వచ్చి నిలబడం ఏకాల్సిన బస్సులు రోడ్ల మధ్యలో నిలువడం ఎందరికో ఇబ్బంది అని తెలిసినా కూడా అలానే ప్రవర్తించడం, ఫ్రీ లెఫ్ట్ వద్ద వాహనదారులు నిబంధనలు పాటించకపోవడం, ఎవ్వరికి వాళ్లు విపరీత ధోరణిలో వెళ్లడం ఆందోళన కలిగించే విషయమే. ట్రాఫిక్ అవగాహనా లేకుండా వాహనాలు నడపడం వలన ఇతర దేశాలలో, ఇతర రాష్ట్రాలలో హైదరాబాద్ నగరం మీద దురభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుంది. తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు పాటించకపోవడం అందరి నిర్లక్ష్య ధోరణికి అద్దంపడుతుంది. ప్రజలైనా, ప్రభుత్వమైనా వ్యాపార దృక్పథంతోకాకుండా సామజిక దృక్పథంతో ఆలోచిస్తే అనేక రకాల సమస్యలు రాకుండా నివారించే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నగర రోడ్ల అన్నిటికి ఒకవైపు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కలిపించి, మరోవైపు చిరువ్యాపారుల తోపుడుబండ్లకు అవకాశం ఇస్తే చాలావరకు ట్రాఫిక్ సమస్యలు నివారణ అవుతాయి. అన్ని ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ సిబ్బందిని అధికంగా నియమించి నిరంతరం ట్రాఫిక్ పర్యవేక్షణ జరిపితే కొంత వరకు ప్రజలలో మార్పు తీసుకరావడానికి అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ నియమాల గురించి చిన్నతరగతి నుంచి కాలేజీ చదువుతున్న వారి అందరికి నిరంతరం ట్రాఫిక్ సమస్యలపట్ల అవగాహనాకలిపిస్తే వాళ్లలో బాధ్యతను పెంపొందించే అవకా శం ఉంటుంది. చిన్న ఆలోచన పెను మార్పులకు దారితీ స్తుంది. ట్రాఫిక్ నియంత్రణ ఎవ్వరికి వాళ్లు తీసుకునే చిన్న మార్పు. ●

# ఎరువుల కొరతకు కారకులెవరు?

డాక్టర్ మోటె చిరంజీవి

రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యా యి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానే వచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేటు డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపరించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. కాంగ్రెస్ సర్కారు ఏడాదిలోనే రైతులకు మళ్లీ ఎరువుల కరువు తెచ్చింది. సరఫరాపై చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు, కుస్తీలు మొదటికొచ్చాయి. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టం చేసింది. ఉమ్మడి పాలనలో ఎరువుల కోసం రైతులు పడ్డ గోసకు గత ప్రభుత్వం చరమగీతం పాడింది. సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నది. సీజన్‌కు ముందే ఎరువులు తెప్పించి జిల్లా కేంద్రాల్లో నిల్వ చేయించి వానలు కురియగానే రైతులకు అందించింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్‌లకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023-2024 లో సబ్సిడీని తగ్గించడంతో పాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత ఏడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 330 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఏపి గత ఏడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 540 డాలర్ల కు తగ్గింది. నిరుడు కంటే ఈ ఏడు 42శాతం మేరా తగ్గిందని చెప్పవచ్చు. డీఏపీ ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. పాస్ఫరిక్ యాసిడ్, అమోనియా ధరలు ఏడాది వ్యవధిలో 35 శాతం తగ్గాయి. గత ఆర్థిక సంవత్స రంతో పోలిస్తే ఈ ఏడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25శాతం కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పోటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబర్ 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే, ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57 కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు



తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది. రైతుల్లో 95శాతం చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కొన్ని ఏళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరిగింది. తద్వారా రసాయన ఎరువుల వాడుకం కూడా పెరిగింది. సేంద్రీయ సాగును ప్రోత్సహించే పీఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57శాతం కోత విధించడం మూలాన రైతులు ఇబ్బంది పడుతున్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ. 1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. ఈ పథకం అమలు ద్వారాక్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశ చూపింది. ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముందు, ఎరువుల షాపుల ముందు క్యూలైన్లు దర్శనమిస్తున్నాయి. ఎరువుల అవసరాలకు సంబంధించిన అంచనాలకు, వాస్తవ పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది. ఈ సీజన్‌లో అన్ని ఎరువులు కలిపి సుమారు 23లక్షల టన్నులు అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. 2025 ఏప్రిల్‌నుంచి జూలై వరకు అన్ని ఎరువులు కలిపి 16.52 లక్షల టన్నుల మేర కంపెనీలు సరఫరా చేయాలి. ప్రస్తుతానికి 7.8లక్షల టన్నుల ఎరువులను మాత్రమే సరఫరా చేసిన కంపెనీలు 8.72 లక్షల టన్నులకు కోతపెట్టాయి. యూరియా కొరత రాకుండా గత ప్రభుత్వం రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి, ఆ మేరకు నిల్వ ఉండేలాచర్యలు తీసుకున్నది. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను మూడు లక్షల టన్నులకు తగ్గించినట్లు సమాచారం. అందుకే గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుతో పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. అలాగే రాష్ట్రములో ఇప్పుడున్న ప్రభుత్వం వ్యవసాయ విస్తీర్ణం పెరిగింది అని చెప్పుతున్నప్పటికీ అందులో వాస్తవం లేదు. ప్రస్తుత ప్రభుత్వం ముందస్తుగా మేలుకోలేదు. ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేది కాదు. ఏది ఏమైనాప్పటికీ కూడా లైన్లో నిలబడటం గాని, చెప్పులుపెట్టి ఎరువుల కోసం ఎదురు చూడటం గత ప్రభుత్వ హాయంలో చూడలేదు. కానీ ఇప్పుడు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో బారులు తీరడం జరుగుతుంది. అందుకు అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉండదు. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని మొసలి కన్నీరు కారుస్తుంది కేంద్రప్రభుత్వం. ఈఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మల్లుతున్నట్టువిశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ●

# ఆర్సీబీ అతివల్లే 'చిన్నస్వామి' తొక్కిసలాట

## కర్ణాటక హైకోర్టుకు సర్కారు నివేదిక



**బెంగళూరు, జూలై 17:** బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ సభకు పోలీసుల అనుమతి తీసుకోకుండానే ప్రజలను ఆర్సీబీ ఆహ్వానించినట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు కర్ణాటక ప్రభుత్వం నివేదిక సమర్పించింది. 2009 నాటి నగర ఉత్తర్వుల ప్రకారం, పబ్లిక్ ఈవెంట్స్‌కు ముందుగా పోలీసుల నుంచి అధికారిక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆర్సీబీ కేవలం పోలీసులకు సమాచారం మాత్రమే ఇచ్చింది. అనుమతి కోరలేదు. అందుకే పోలీసులు అనుమతి నిరాకరించారు. అయితే పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పలుమార్లు పోస్టు పెట్టింది. జూన్ 4న ఉదయం 7:01 గంటలకు తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఆ తర్వాత ఉదయం 8 గంటలకు మళ్లీ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. అదేరోజు 8:55 గంటలకు, విరాట్ కోహ్లీ వీడియో సందేశం ద్వారా బెంగళూరు వాసులను వేడుకలకు ఆహ్వానించారు. 3:14 గంటలకు చివరి పోస్టులో విజయోత్సవ ర్యాలీ విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం దాకా సాగుతుందని పేర్కొన్నారు. ఇందులోనే ఆర్సీబీలో ఉచిత పాస్‌లు లిమిటెడ్ ఎంట్రీలో అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

అంతకు ముందు పోస్టులు ఆధారంగా చూస్తే ఈవెంట్‌కు అందరికీ ఉచితం విషయం అర్థమవుతోందని హైకోర్టుకు సమర్పించిన నివేదికలో కర్ణాటక సర్కార్ వెల్లడించింది. ఆర్సీబీ చేసిన ఆ పోస్టులకు విపతరీతమైన స్పందన లభించిందని నివేదికలో పేర్కొంది. మొదటి పోస్టుకు 16 లక్షలు, రెండవ పోస్టుకు 4.26లక్షలు, మూడవ పోస్టుకు 7.6 లక్షలు, నాలుగోవ పోస్టుకు 17 లక్షల వ్యూస్ వచ్చాయి. అంచనాలకు మించి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చారు. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు రద్దీ ఎక్కువగా ఉంది. అదే సమయంలో నిర్వాహకులు అకస్మాత్తుగా పాసులు అవసరమని ప్రకటించారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్నవారు గందరగోళానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో వేడుక నిర్వాహకులు గేట్లుతెరిచే క్రమంలో తొక్కిసలాట జరిగింది. ఆర్సీబీ, ఈవెంట్ నిర్వహణ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణం అని నివేదికలో పేర్కొంది. ఈ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం జూన్ 5న ఉన్నతాధికారులను సస్పెండ్ చేసింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు.

# బిజెపి పక్షపాతి ఎన్నికల సంఘం: -రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,జూలై 17:** కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఎన్నికల సంఘం బిజెపికి పక్షపాతంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. బీహార్‌లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట ఓట్లను తొలగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇసి ఎలక్షన్ కమిషన్‌లా కాకుండా పూర్తిగా బిజెపి ఎలక్షన్ చోరీబ్రాంచ్‌గా మారిపోయిందని విమర్శించారు. అజిత్ అంజుమ్ అనే యూట్యూబర్ బీహార్ ఓటర్ జాబితాపై నిర్వహిస్తున్న సిరీస్‌ను పోస్ట్‌చేశారు. ఓటర్లకు సంబంధించిన వివరాలు తెలుసుకోకుండానే సంతకం చేసి జాబితా నుంచి తొలగిస్తున్న అధికారుల దృశ్యాలను అందులో షేర్ చేశారు. కాగా కేవలం 6.85శాతం ఓటర్లు మాత్రమే ఎన్యూమరేషన్ పత్రాలను నింపేవారు మిగిలి ఉన్నారని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసి, ఎన్యూమరేషన్ పత్రాలను ఎన్నికల సంఘానికి సమర్పించేందుకు ఇంకా 9 రోజుల సమయం ఉందని చెప్పింది. బీహార్‌లోని మొత్తం 7.89 కోట్ల మంది ఓటర్లలో 6.99 కోట్లకు పైగా ఓటర్లు పత్రాలను సమర్పించినట్లు వెల్లడించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ 9 రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో ఈ ప్రకటన విడుదలచేసింది. ఇప్పటి వరకు 88.65 శాతం ఓటర్ల వివరాలను సేకరించినట్లు చెప్పింది. వీరితోపాటు మొత్తం ఓటర్లలో 1.59 శాతం మంది ఓటర్లు మృతిచెందగా, 2.2 శాతం మంది రాష్ట్రం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయినట్లుగాగుర్తించింది. మరో 0.73 శాతం మందికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్నట్లు ఇసి తెలిపింది.ముసాయిదా ఓటర్ జాబితాను 2025 ఆగస్టు 1న ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ ప్రక్రియలో పాల్గొన్న ఓటర్లకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ధన్యావాదాలు తెలిపారు.



## భారత్ దౌత్యంవల్లనే నిమిష మరణశిక్ష వాయిదా

**న్యూఢిల్లీ,జూలై 17:** కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియకు జులై 16న యెమన్‌లో విధించాల్సిన మరణశిక్ష వాయిదా పడిందని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. తాము నిరంతరం జరుపుతున్న దౌత్యం వల్లే ఇది సాధ్యమైందని ఎంఇఎ తెలిపింది. నిమిష ప్రియ కుటుంబానికి, యెమన్‌కు చెందిన బాధిత కుటుంబానికి మధ్య పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు జరుపుతున్న చర్చల వల్లే మరణశిక్షను వాయిదా వేశారని పేర్కొంది. ఇది సున్నితమైన అంశమని, నిమిష ప్రియ కుటుంబానికి భారత ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉందని, చేయూతను అందిస్తోందని విదేశాంగశాఖ వెల్లడించింది. న్యాయవాదిద్వారా న్యాయ సహాయాన్ని అందించడంతో పాటు అక్కడి అధికార యంత్రాంగంతో, నిమిష ప్రియ కుటుంబీకులతో భారత రాయబార కార్యాలయ సిబ్బంది నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు తెలిపింది. ఈఅంశంపై యెమన్‌కు సన్నిహితంగా ఉండే కొన్ని మిత్రదేశాలతోనూ సమన్వయం చేసుకుంటున్నట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది.

# అమెరికా పౌరసత్వం ఉన్న చిన్నారికి భారత్‌లో దత్తత హక్కులు ఇవ్వలేం

## పిటిషన్ తిరస్కరించిన బాంబే హైకోర్టు



**ముంబయి,జూలై 17:** అమెరికా జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకునే ప్రాథమిక హక్కు భారతీయులకు లేదని బొంబాయి హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. సంరక్షణ, భద్రత అంశాలు లేదా చట్టపరమైన వివాదం లేని సమయంలో బంధువులైనా సరే దత్తతకు అవకాశం లేదని తెలిపింది. జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, భద్రత) చట్టం, దత్తత నిబంధనల ప్రకారం ప్రస్తుత కేసులోని చిన్నారి వీటి పరిధిలోకి రాదని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ రేవతి మోహితే దేరే, జస్టిస్ నీలా గోఖలేతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పును ఇచ్చింది. జన్మతః అమెరికా పౌరుడైన తమ బంధువుల చిన్నారిని దత్తత తీసుకునేందుకు అనుమతించాలంటూ భారతీయ జంట దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. విదేశీ పౌరసత్వం కలిగిన చిన్నారిని బంధువులైనా సరే దత్తత తీసుకోవడానికి జువెనైల్ జస్టిస్ చట్టంలో లేదా దత్తత విధానంలో ఎలాంటి నిబంధన లేదు. ఆ చిన్నారికి సంరక్షణ అవసరమని భావించినప్పుడు తప్పితే దత్తతకు అవకాశం ఉండదు అని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే దత్తతకు అనుమతి ఇచ్చేందుకు తన అసాధారణ అధికార పరిధిని వాడేందుకు కూడా ధర్మాసనం నిరాకరించింది. అమెరికన్ జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకోవడానికి పిటిషనర్లకు ప్రాథమిక హక్కు లేదని తేల్చి చెప్పింది.

**అక్కడ దత్తత తీసుకున్నాకే ఇక్కడికి**

ఈ కేసుకు సంబంధించిన చిన్నారి 2019లో అమెరికాలో జన్మించింది. పిటిషన్ దాఖలు చేసిన జంట నెలల సమయంలోనే చిన్నారిని భారత్‌కు తీసుకువచ్చారు. అప్పటి నుంచి చిన్నారి వారితోనే నివసిస్తుండగా, తాజాగా అతడిని దత్తత తీసుకునేందుకు ప్రయత్నాలు చేపట్టింది. అయితే, అమెరికన్ చట్టాలు, నిబంధనల ప్రకారం అక్కడి జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకోవడానికి అవసరమైన ప్రక్రియను పిటిషనర్ జంట పూర్తి చేయాల్సి ఉంటుందని ధర్మాసనం తెలిపింది. అక్కడ దత్తత పూర్తయ్యాకే ఆ విదేశీ బిడ్డను దేశానికి తీసుకురావడానికి కావాల్సిన ప్రక్రియను చేపట్టాలని హైకోర్టు పేర్కొంది. అమెరికా జాతీయుడైన చిన్నారిని దత్తత తీసుకునేందుకు సరైన నిబంధనలు లేని కారణంతో పిటిషనర్ జంట పేరును చేర్చేందుకు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ నిరాకరించింది. చిన్నారికి సంరక్షణ, భద్రత లేదా చట్టంతో వివాదం నడుస్తున్న సమయంలోనే దత్తత తీసుకునేందుకు జువైనల్ చట్టం అనుమతి ఇస్తుందని తెలిపింది. ఈ క్రమంలోనే అమెరికా చట్టాల ప్రకారం చిన్నారిని అక్కడ దత్తత తీసుకోకుండా భారత్‌లో దత్తత తీసుకునేందుకు అనుమతి ఇవ్వలేమని హైకోర్టుకు చెప్పింది. దీంతో దత్తతకు అనుమతించడానికి తాము సుముఖంగా లేమని పేర్కొంటూ బొంబాయి హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది.

# షాపింగ్‌మాల్‌లో అగ్నిప్రమాదం

## 61 మంది మృతి

**బాగ్దాద్, జూలై 17:** ఇరాక్‌లోని షాపింగ్‌మాల్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఆ దుర్ఘటనలో 61మంది ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన వారిలో మహిళలు, చిన్నారులే ఎక్కువమంది ఉన్నారు. కుట్ నగరంలో బుధవారం రాత్రి ఈ ఘటన జరిగింది. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, కట్ నగరంలో బుధవారం రాత్రి నూతనంగా ప్రారంభమైన ఐదంతస్థులు భవనంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో చాలా మంది ఊపిరాడక మరణించారు. వారిలో 14మంది మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. భవనంలో చిక్కుకున్న 45 మందిని అధికారులు కాపాడగలిగారు. మరికొందరి ఆచూకీ లభించడం లేదు. 48 గంటల్లో ప్రాథమిక దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఈ ఘటన నేపథ్యంలో ఆభవనం, షాపింగ్ మాల్ యజమానులపై పలు కేసులు నమోదయ్యాయి. భవనం నిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఇరాక్‌లో తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. మరోవైపు అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికివెళ్లి దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఇరాక్ ప్రధానమంత్రి మహ్మద్ షియా అల్‌సుడానీ తెలిపారు. ఇదిలా ఉండగా, దేశవ్యాప్తంగా మూడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించినట్లు ప్రావిస్ గవర్నర్ వెల్లడించారు. అగ్నిప్రమాదానికి గల కారణం గురించి విచారణ జరుగుతోందని తెలిపారు. ఈ దుర్ఘటనకు బాధ్యులైనవారిపై కఠినంగాచర్యలు తీసుకుంటామని గవర్నర్ స్పష్టం చేశారు. అయితే ఈ షాపింగ్ మాల్‌ను కేవలం ఒక వారం క్రితమే ప్రారంభించారు. దీనిలో రెస్టారెంట్, సూపర్ మార్కెట్‌లు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో మాల్‌లో చాలాభాగం మంటల్లో చిక్కుకుపోయినట్లుకనిపించింది. భవననిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసు కోకపోవడం వల్ల ఇరాక్‌లో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు అంటున్నారు. 2021 జులైలో ఇరాక్ నగరం సిరియాలోని ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో 60 నుంచి 92 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.

# అలస్కాలో 7.3 తీవ్రతతో భూకంపం సునామీ హెచ్చరికలు

**వాషింగ్టన్, జూలై 17:** అమెరికాలోని అలస్కా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.3 తీవ్రతగా దీన్నిగుర్తించారు. దీంతో యుఎస్ జియోలాజికల్ సర్వే సునామీ హెచ్చరికలు చేసింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. ముందస్తు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని అధికారులు సూచనలు జారీ చేశారు. అక్కడి కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.37 గంటలకు ఇది చోటుచేసుకుంది. 20 కి.మీ. దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. స్యాండ్ పాయింట్ సిటీకి 87 కి.మీ. దూరంలో దీని ఎపిసెంటర్ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. దక్షిణ అలస్కా, అలస్కా పెనిన్సులా ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. గంట తర్వాత హెచ్చరికలు విరమించుకున్నారు. భూకంపాలు తరుచుగా వచ్చే పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో అలస్కా ఉంది. 1964లో ఈ ప్రాంతంలో 9.2 తీవ్రతతో భూకంపం వచ్చింది. దీంతో 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# 125 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్

## బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఎన్నికల వరాలు



**పాట్నా,జూలై 17:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గురువారం రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రకటించారు. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున నితీష్‌కుమార్ ఒక్కొక్కటిగా ఎన్నికల వరాలు ప్రకటిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్‌లో ఎన్నికలు జరగవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలోనే సిఎం రాష్ట్ర ప్రజలపై వరాలజల్లు కురిపించారు. మేము ప్రారంభం నుంచి చౌకధరకే విద్యుత్తును అందిస్తున్నాము. 2025 ఆగస్టు 1 నుంచి, అంటే జులై బిల్లు నుండే, రాష్ట్రంలోని అన్ని గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని బీహార్ ముఖ్యమంత్రి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్‌చేశారు.

రాష్ట్రంలోని మొత్తం 1 కోటి 67 లక్షల కుటుంబాలకు ఈపథకం ప్రయోజనం చేకూరుస్తుంది. అలాగే గృహ వినియోగ దారుల సమ్మతితో ఇంటి పైకప్పులపై లేదా సమీపంలోని బహిరంగ ప్రదేశాలలో సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గురించి కూడా ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈనిర్ణయం రాబోయే మూడు సంవత్సరాలలో అమలు చేయడం జరుగుతుందని సిఎం నితీశ్ కుమార్ చెప్పారు. కుటిర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటుంబాలకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది, మిగిలిన వాటికి తగిన సహాయాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించి, ఉపాధ్యాయ నియామక పరీక్షను వీలైనంత త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని నితీశ్ కుమార్ బుధవారం విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యా యుల ఖాళీలను గుర్తించి, అర్హత పరీక్షను త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని విద్యా శాఖకు ఆదేశాలు జారీ చేశాం. ఈ నియా మకాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ల ప్రయోజనం బీహార్ నివాసితులకు ఇవ్వబడుతుం దని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిందని సీఎం బుధవారం తన సోషల్‌మీడియా ఖాతాలో వివరించారు.

# సంక్షిప్తంగా

## బిఎల్‌ఎ దాడిలో 27 మంది పాక్ సైనికులు హాతం



**ఇస్లామాబాద్, జూలై 17:** బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి ఆడనివ్వడం లేదు. గత రెండురోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బిఎల్ఎకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటుచేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఇడి పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బిఎల్ఎ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఇడి పేల్చి నలుగురు సైనికులను, బుధవారం గుజ్రోకోర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు బిఎల్ఎ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు చెప్పింది.

## దుబాయ్‌లో పెళ్లికోసం ప్రత్యేక సెలవులు

**దుబాయ్, జూలై 17:** సాధారణంగా చాలా కంపెనీలు మాతృత్వపు సెలవులు, పితృత్వపు సెలవులు ఇస్తుంటాయి. ఇప్పుడు పెళ్లికోసం కూడా ప్రత్యేకంగా సెలవులు ఇస్తోంది దుబాయ్ ఉద్యోగుల సంక్షేమం, కుటుంబ విలువలను ప్రోత్సహించే దిశగా ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల పెళ్లికి 10 రోజుల వేతనంతో కూడిన సెలవులు ప్రకటించింది. ఈ మేరకు దుబాయ్ పాలకుడు, యుఎఇ ప్రధానమంత్రి షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తుమ్ దీనిపై డిక్రీ జారి చేశారు. అయితే ఈ కొత్త పాలసీ ఈ యేడాది జనవరి నుంచే అమల్లోకి వచ్చినట్లు అందులో పేర్కొన్నారు. వర్క్,లైఫ్ బ్యాలెన్స్, సమాజ ఐక్యతను పెంపొందించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దుబాయ్ అన్ని ప్రభుత్వ విభాగాలు, న్యాయసంస్థలు, మిలిటరీ సిబ్బంది, దుబాయ్ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్ తదితర డిపార్ట్‌మెంట్‌లలో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ సెలవులు వర్తించనున్నట్లు ఆ డిక్రీలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇతర విభాగాలకు కూడా దీన్ని విస్తరించాలని నిర్ణయించారు.

## కన్నడ నటి రన్యారావుకు యేడాది జైలు శిక్ష!



**బెంగళూరు, జూలై 17:** అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన కన్నడనటి రాన్యరావు కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండారు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షాకాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు జైల్లోనే ఉండాల్సి ఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది.

## ఎరువుల కోసం డిమాండ్, రైతుపై లాఠీచార్జి!

**లక్నో, జూలై 17:** ఎరువుల కోసం డిమాండ్ చేసిన రైతుపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. కర్రలతో అతడ్ని కొట్టారు. ఆ రైతు తల్లిపై కూడా పోలీసులు దాడి చేశారు. ఈ విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఈ జిల్లాకు చెందిన చిన్నకారు రైతులు ప్రభుత్వ ఎరువుల షాపుల వద్ద బారులు తీరారు. తమకు యూరియా అందలేదని వాపోయారు. ధనిక రైతులకు ఎరువులతో నిండిన లారీలు పంపుతున్నారని ఆరోపించారు. రోడ్డును దిగ్బంధించి నిరసన తెలిపారు. అక్కడకు చేరుకున్న పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జి చేశారు.

# ఉత్తరాదిలో భారీ ఎత్తున మిల్క్ మిక్సింగ్

## ఎఫ్ఎస్ఎస్ఎఐ భారీ దాడులు, పలు ఉత్పత్తులు స్వాధీనం

**అహ్మదాబాద్,జూలై 17:** గుజరాత్‌లో పాల కల్తీ పెచ్చుమీరిపోతోంది. తరచూ పాలల్లో 20శాతం నీళ్లుకలపడంవల్ల ఆహార ఉత్పత్తుల తయారీలో కొంతమేర వ్యయభారం తగ్గుతుందని వ్యాపారులు, అధిక మొతాదులో విక్రయించుకునేందుకు పాలడీలర్లు కూడా ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అంచనా. కొంతమంది తినుబండారాల తయారీదారులు కూడా వ్యయం తగ్గించుకోడంతోపాటు ఇలా పాలల్లో మిక్సింగ్ వల్ల మరింత ఆకర్షణీయంగా చేయవచ్చని వీటికి పాల్పడుతున్నారు. నీళ్లుకలిపితే పర్వాలేదు కానీ ఇతరత్రా కల్తీలు జోడిస్తుండటంతో అధికారులు మాటువేసి వీరిని కట్టడిచేసారు. ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) కూడా ఇటీవలే దేశవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరంచేసింది. ప్యాకేజింగ్, ఉత్పత్తి, విక్రయాల్లోకూడా భద్రతా ప్రమాణాలు తగ్గితే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇటీవలే ఉత్తరప్రదేశ్ ఎఫ్ఎస్‌డిఎ అధికారులు అక్రమ పాలమిక్సింగ్ ఆపరేషన్ కొనసాగుతుంటే ఆగ్రాపరిసరాల్లో దాడులుచేసి పట్టుకున్నారు. ట్యాంకర్‌నుంచి నేరుగాపట్టుకున్న పాలను పారబోయిస్తున్న ట్యాంకర్ల చిత్రాలను కూడా ఎఫ్ఎస్ఎఐ అధికారులు విడియోలు వైరల్‌చేసారు. దర్యాప్తు పూర్తిఅయ్యాక వారిపై చర్యలు తీసుకుంటామని ఎఫ్ఎస్‌డిఎ వెల్లడించింది.

## ఉత్తరాఖండ్ ప్రభుత్వ స్కూళ్లలో విధిగా గీతాపఠనం!

**డెహ్రాడూన్,జూలై 17:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భగవద్గీతపఠనం చేయాలని ఉత్తరాఖండ్‌ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఉదయం పూట పాఠశాలకు వచ్చినవెంటనే ముందు భగవద్గీత శ్లోకాలను పఠించాలని వివరించారు. స్వీయక్రమశిక్షణ; నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతోపాటు విద్యార్థినీ విద్యార్థుల్లో ఉద్వేగభరిత లక్షణాలను నియంత్రించుకునేందుకు భగవద్గీత పఠనం తప్పనిసరి అని వెల్లడించింది. మాధ్యమిక విద్యాశాఖ డైరెక్టర్ డా.ముకుల్‌కుమార్ సతి ఈమేరకు ఈనెల 14వ తేదీనే ఆదేశాలు జారీచేసారు. ప్రతిరోజు ఒక గీతాశ్లోకం చదవాలని ఆయన ఆలేఖలో వివరించారు. ఆశ్లోకం శాస్త్రీయ వివరణను కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలన్నారు. అలాగే ఈ వారం శ్లోకం అని టీచర్లు ఎంపికచేసి పాఠశాల నోటీసు బోర్డులో వాటిని ప్రదర్శించాలని దీనివల్ల విద్యార్థులు గీతాపఠనంపై దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. ఆతర్వాత ఫీడ్‌బ్యాక్ కూడా ప్రభుత్వానికి నివేదించాలనిసూచించారు.

# దొంగతనాలు, దోపిడీలు చేస్తే శాశ్వత ఆంక్షలు తప్పవు

## అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరిక



**వాషింగ్టన్, జూలై 17:** యుఎస్ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారిని ఉద్దేశిస్తూ భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తాజా హెచ్చరికలు జారీ చేసింది. చోరీలు, దోపిడీలు వంటి నేరాలకు పాల్పడేవారు అగ్రరాజ్యానికి వచ్చే అవకాశం లేకుండా శాశ్వత ఆంక్షలకు గురవుతారని హెచ్చరించింది. అమెరికాలో ఓ భారత టూరిస్ట్..దుకాణంలో చేస్తూ దొరికిపోయిన నేపథ్యంలో ఎంబసీ ఈ పోస్టు చేసింది. 'అమెరికాలో దాడులు, చోరీలు, దోపిడీలు వంటి నేరాలకు పాల్పడితే న్యాయపరమైన సమస్యలే కాదు.. దానివల్ల మీ వీసా రద్దయ్యే ప్రమాదం ఉంది. అంతేకాదు.. భవిష్యత్తులో అగ్రరాజ్య వీసాలకు దరఖాస్తు చేసుకునే అర్హతను కోల్పోతారు. శాంతి భద్రతలకు అమెరికా అత్యంత విలువనిస్తుంది. విదేశీయులు కూడా అమెరికా చట్టాలను తప్పనిసరిగా పాటించాలని ఆశిస్తుంది' అని యుఎస్ ఎంబసీ తమ పోస్టులో రాసుకొచ్చింది.

భారత్‌కు చెందిన ఓ పర్యాటకురాలు ఇల్లినాయిస్ స్టోర్‌లో చోరీ చేస్తూ దొరికిపోయింది. స్థానికంగా ఉన్న 'టార్గెట్' రిటైల్ స్టోర్‌కు వెళ్లిన ఆమె.. దాదాపు 7 గంటలపాటు అక్కడే తిరుగుతూ కన్పించింది.

అనుమానం వచ్చిన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోపు ఆమె వెనకవైపు ఉన్న గేటు నుంచి వెళ్లేందుకు ప్రయత్నించింది. కానీ, పోలీసులు అప్పటికే అక్కడికి చేరుకుని ఆమెను పట్టుకున్నారు. దాదాపు 1300 డాలర్ల విలువైన (రూ. 1.11 లక్షలు) వస్తువులను ఆమెను స్టోర్ నుంచి చోరీ చేసేందుకుయత్నించింది. ఆమెను అరెస్టు చేసిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆ పర్యాటకురాలిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

18-7Pg6exHMNWJQE.qxd:18-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1



# చట్టసభలలో ఒబిసిల రిజర్వేషన్లకై సిఫార్సు చేయండి

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకరరావు

**గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి** జాతీయస్థాయిలో జరుగు జనగణనతో పాటే సమగ్ర కులగణన జరుపుటకు సంబంధించిన విధి విధానాలతో పాటు, చట్టసభలలో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ల కై కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలియజేశారు. ఈరోజు వారు ఆ మేరకు పలువురు బీసీ నాయకులతో కలిసి, బిజెపి రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్ రాజ్ గంగారాం అహిర్ కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అనాదిగా సామాజిక అన్యాయానికిఆర్థిక దోపిడీకి గురైన ఓబీసీల సాధికారితకు పలు డిమాండ్ల అమలుకై కేంద్రానికి సిఫారసు చేయాల్సిందిగా అందులో కోరారు. బీసీ మహిళకు సబ్ కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి అమలు చేయాలని కోరారు. ప్రపంచీకరణ ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రభుత్వ రంగం కంటే ప్రైవేటు రంగమే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న క్రమంలో, ఓబీసీలకు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లను అమలు జరపాలని కోరారు. ఇంకా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఓబిసి సబ్ ప్లాన్ రూపొందించి, ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని వారు కోరారు. ఇంకా వారు క్రిమిలేయర్ ఎత్తేయాలని, ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కేటాయించాలని, ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, మండల సిఫారసులన్నింటినీ సక్రమంగా అమలు పరచాలని కోరారు. ఈ డిమాండ్లన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, అమలు జరిపేలా ఒప్పించుటకు తమ పరపతిని వినియోగించాలని శంకరరావు కమిషన్ చైర్మన్ గంగా రామ్ కు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమార క్రాంతి కుమార్, రాష్ట్ర నాయకులు కేసన కోటేశ్వరరావు, విష్ణు, పలువురు బీసీ నాయకులు పాల్గొని చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌ను ఘనంగా సత్కరించారు.

# జగన్ రెడ్డి కాదు.. రప్పా రప్పా రెడ్డి : మంత్రి సత్యకుమార్‌యాదవ్

**'విజయవాడ,జులై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లో హింసాత్మక చర్యలకు పాల్పడటంలో తప్పేమీ లేదు. మేము అధికారంలోకి వచ్చాక ప్రతీకారం తీర్చుకుంటాం'అని మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఎక్స్, ఎక్స్ సామాజిక వేదికలుగా తప్పు బట్టారు. 'జగన్‌రెడ్డి తన సైకో నైజాన్ని వెల్లడించి రప్పా రప్పా రెడ్డిగా తనను తాను ఆవిష్కరించుకున్నారు. చీకట్లోనే ప్రత్యర్థులను లేపాయాలన్న పేర్ని నాని వ్యాఖ్యలను సమర్థించేలా పట్టపగలే అలా చేయాలని జగన్ వ్యాఖ్యానించడం హింసాత్మక భావజాలానికి ప్రతీక... జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. జగన్ మాటే శాసనంగా అతిక్రమణలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన పిన్నెల్లి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కాకాణి గోవర్ధనరెడ్డి, మిథున్‌రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, సంజయ్ కుమార్‌లను పునీతులుగా పేర్కొనడం విడ్డూరంగా ఉంది. హామీల అమలులో వైకాపా ప్రభుత్వ వైఫల్యం వల్ల ప్రజలు ఎంత నష్టపోయారో జగన్‌రెడ్డి వెల్లడించాలి. ఐదేళ్ళ పాలనలో రైతు ఆదాయం పెంచడానికి ఒక్క ఎకరాకు కూడ కొత్తగా నీరివ్వని జగన్ రైతుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చడం ఏమిటి? 2019 ఎన్నికల్లో 151 సీట్లు దక్కించుకున్న జగన్...2024లో కనీసం 11 సీట్లకు ఎందుకు పతనం అయ్యారో ఆత్మవిమర్శ చేసుకోవాలి' అని మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు.

## రాష్ట్రంలో ల్యాండ్‌పూలింగ్ వల్ల రూ.7లక్షల కోట్ల నష్టం

**- సిబిఐ, ఇడిలతో విచారణ చేయించి ఖజానాకు జమచేయించాలని రాష్ట్రపతికి ఏఆర్‌పిఎస్ వినతి**

**విజయవాడ, జూలై 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ వల్ల ఖజానాకు రావాల్సిన నిధులు వృథా అవుతున్నాయని ఈ వృథాను అరికట్టాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా సమితి(ఏఆర్పిఎస్) ఫౌండర్, ప్రెసిడెంట్ పెళ్ళకూరు సురేంద్ర రెడ్డి రాష్ట్రపతికి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతిపత్రం పంపారు. అమరావతి రాజధాని నిర్మాణానికి 30వేల ఎకరాలు సేకరించిన ప్రభుత్వం అసెంబ్లీ, సెక్రటేరియట్లు తదితర ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నందున పెరుగుతున్న భూమి ధరలు కూడా ప్రభుత్వ ఖజానాకు చేరాలని దీనిపై రాష్ట్రపతి స్పందించి వెంటనే ఈ లాండ్‌పూలింగ్ పై న్యాయవిచారణ చేయించి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన నిధులు దారి మళ్ళకుండా ఖజానాకు చేరేలా చేయాలని వినతించారు. ప్రభుత్వం ల్యాండ్‌పూలింగ్ కాకుండా రైతులకు రెండురెట్ల ధర చెల్లించినా (రు.20లక్షలు ఎకరాకు) 35వేల ఎకరాలు రు.7వేల కోట్లకు మించి అయ్యేది కాదని కానీ ప్రభుత్వం చేసిన లాండ్‌పూలింగ్ వల్ల ఖజానాకు అమరావతిలో పెరిగిన భూముల ధరలకు సంబంధించి రావాల్సిన రు.5లక్షల కోట్లు వృథాగా పోతున్నాయని వాటిపై వెంటనే సిబిఐ, ఇడిలతో తగు విచారణ చేయించి ప్రభుత్వ ఖజానాకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఢిల్లీలో మారిన లిక్కర్ పాలసీ వల్ల జరిగిన కుంభకోణంపై విచారణ జరిగిందని, అదేరీతిలో లిక్కర్ పాలసీ మార్పు జరిగినందున ఏపిలో కూడా సిబిఐ, ఇడిలతో న్యాయవిచారణ చేయించాలని కోరారు.

## త్వరలో ఉద్యోగ నోటిఫికేషన్‌లు, ఎపిపిఎస్సీకి చేరిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లు

**- అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన జారీ**

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపీపీఎస్సీ) నుంచి త్వరలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్‌లు రాబోతున్నాయి. ఎస్సీ వర్గీకరణ అమల్లో భాగంగా సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి రోస్టర్ పాయింట్లు వచ్చినందున సిద్ధంగా ఉన్న నోటిఫికేషన్‌లు ఇచ్చేందుకు ఏపీపీఎస్సీ సిద్ధమవుతోంది. అటవీ శాఖ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,అసిస్టెంట్ బీట్ ఆఫీసర ఉద్యోగాల భర్తీ (మొత్తం పోస్టులు-691)కి ఈ నెల 14న నోటిఫికేషన్(06/2025) జారీ చేసింది. ఇవి కాక...అటవీ శాఖ లోనే 100 సెక్షన్ ఆఫీసర్ పోస్టులు,అదనంగా ఇతర శాఖలకు చెందిన మరో 75 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌లు ఇవ్వాల్సి ఉంది. అటవీ శాఖ లోని సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ మాత్రం వారం రోజుల్లో ఏపీపీఎస్సీ ఇవ్వనుంది.శాఖల వారీగా పోస్టులు,మున్సిపల్ శాఖలో జూనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ కేటగిరీ-2,సీనియర్ ఎకౌంటెంట్ కేటగిరీ-3,జూనియర్ ఎకౌంటెంట్ కేటగిరి-4-11( ఊడు కేటగిరీలు కలిపి),టెక్నికల్ అసిస్టెంట్( భూగర్భ నీటిపారుదల)-04, అసిస్టెంట్ ఇనస్పెక్టర్ (మత్స్య శాఖ)-03, హార్టికల్చర్ ఆఫీసర్ (ఉద్యానవన) రెండు వరకు ఉన్నాయి,అగ్రికల్చర్ ఆఫీసర్(వ్యవసాయ శాఖ)-10, కార్యనిర్వహణ అధికారి(దేవాదాయ)-07,జిల్లా సైనిక అధికారి-07,గ్రంథ పాలకులు (ఇంటర్ విద్య)-02,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్-01(క్యారీ ఫార్వర్డ్),జూనియర్ అసిస్టెంట్-టైపిస్టు-1(ప్రిజన్స్) (క్యారీ ఫార్వర్డ్-1)ఇతర శాఖల్లో ఇంకొన్ని పోస్టులు ఉన్నాయిరానున్నారు.ఈ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లు వెలువడేందుకు కాస్త సమయం తప్పనిసరి.ఆయా పోస్టుల భర్తీ సిలబస్‌ను అనుసరించి....ఉమ్మడిగా పరీక్షలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలపై పరిశీలన జరుగుతోంది. అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు,ఇతర పోస్టుల భర్తీలో ఇదే విధానాన్ని ఏపీపీఎస్సీ అనుసరించింది. అయితే...ఒకే అభ్యర్థి రెండు,మూడు పోస్టుల భర్తీకి ధరఖాస్తు చేస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉమ్మడి పరీక్షా విధానంలో తలెత్తే సమస్యలు,తీసుకోవాల్సిన చర్యలపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది.

# మెట్టప్రాంత అభివృద్ధికి కృషిచేస్తాం


## దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు జేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే :మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**వరికుంటపాడు (నెల్లూరు), జూలై 17, ప్రభాతవార్త :** తన రాజకీయ జీవితం ప్రారంభమైనప్పటినుంచి ఎక్కువ కాలం మెట్టప్రాంత ప్రజలతోనే ముడిపడివున్నదని అందువల్లనే తాను మెట్టప్రాంత అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం వరికుంటపాడు మేజర్ పంచాయతీలో అంద్రవారిపల్లి,వరికుంటపాడు ఎస్‌సి కాలనీలలో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఆద్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నాడు.మండలపార్టి కన్వీనర్‌చంద్ర మధుసూదన్‌రావు ఆద్వర్యంలో నేతలు కార్యకర్తలు మంత్రి రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కాకర్లకు ఘన స్వాగతంపలికారు.మాజి ఎఎమ్‌సి చైర్మన్ అంద్ర నాగిరెడ్డి,టిడిపినేత అంద్ర శివరామిరెడ్డి ఆద్వర్యంలో సాంప్రదాయ పద్దతిలో స్వాగతం పలికారు.అనంతరం అంద్ర నాగిరెడ్డి నివాసంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో మంత్రి ఆనం మాట్లాడుతు తన కుటుంబానికి ఆప్తుడైన నాగిరెడ్డిని పరామర్శించానని అనంతరం ప్రభుత్వం ఏర్పడిని సంవత్సర కాలంలోనే రాష్ట్రంలో 5,400పైగ దేవాలయాలకు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టు దూప,దీప,నైవేద్యాలు కైంకర్యాల కోసం నిధులు మంజూరు చేశామని, నెల్లూరు జిల్లాలో 107 దేవాలయాలకు నిధులు అందజేశామన్నారు. ఆలయాల పునర్‌నిర్మాణ కార్యక్రమంలో భాగంగ జిల్లాలో షుమారు 48.85కోట్ల రూపాయల నిదులిచ్చామని,ఉదయగిరి నియోజకవర్గంలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సూసించిన మేరకు రెండు దేవాలయాలకు 3కోట్ల రూపాయలు అందజేశామని తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి న అనంతరం సూపర్‌సిక్స్ పదకాలైన తల్లికి వందనం,ఎన్‌టిఆర్ బరోస పెన్షన్‌లపెంపుతోపాటు డ్వాక్రా మహిళలకు గతంలో చంద్రబాబునాయుడు సిఎంగ ఉన్న సమయంలో గ్యాస్ స్టౌవ్‌లు ఇచ్చామని,ప్రస్తుతం ఉచితంగ మూడు సిలిండర్‌లు అందజేశామని ఇందులో 42,383మంది లబ్దిదారులు లబ్దిపొందారన్నారు.వాలంటీర్ వ్యవస్థ లేకుండానే సచివాలయ సిబ్బంది ప్రభుత్వ యంత్రాంగంతో ఇళ్ళ వద్దనే పెన్షన్‌లు పంపిణి చేస్తున్నామని తెలిపారు.గత జగన్ ప్రభుత్వం 10.5లక్షల కోట్ల రూపాయలు అప్పులు కూటమి ప్రభుత్వ నెత్తిన పెట్టిందని ఆరోపించారు.నేటి కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమంకోకసం అన్నదాత సుఖీభవ కార్యక్రంతో మూడు విడతల్లో 20వేల రూపాయలు రైతుల అకౌంట్లో వేయడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం పట్టించుకోని నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపేల నేడు మెగా డిఎస్‌సితో 16,343టీచర్ పోస్టలను అతి త్వరలోనే పూర్తిచేసి పాఠశాలకు పంపడం జరుగుతుందన్నారు.జగన్ తన హయాంలో రైతుల ఆస్తులు దోచుకునేందుకునేందుకు పన్నాగంపూని ల్యాంట్ టైటిల్ యాక్ట్ వంటి నల్ల చట్టాన్ని తీసుకొచ్చి పాస్‌పుస్తకాలపై తన ఫొటోను ముద్రించి రాజముద్రను లేకుండాచేయడంతో రైతులు అల్లకల్లోలం అయిపోయారని ఆనల్లచట్టాన్ని కూటమి ప్రభుత్వం రద్దుచేసిందన్నారు.


# సీమలో అరాచకశక్తులను అణిచేస్తాం: మంత్రి లోకేష్

**- రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన బోయ నరసింహులు కుటుంబానికి అండగా ఉంటాం**



రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన బోయ నరసింహులు కుటుంబాలతో మానవ వనరుల మంత్రి నారా లోకేష్

**విజయవాడ.జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారికాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మృత్యుంజయ చిన్నారిని ఆప్యాయంగామంత్రి లోకేష్ పలకరించారు. ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



స్టేడియం నిర్మాణంకు భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ కంచర్ల, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ఎం

# అంతర్జాతీయ ప్రమాణాలతో కుప్పంలో ఎన్టీఆర్ స్టేడియం

**- రూ.22కోట్లతో తొలివిడత పనులు.. మలివిడతలో మరో 40కోట్ల వ్యయం : ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, జూలై 17 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ నిర్మాణంకు చర్యలు తీసుకున్నారని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్టేడియం ప్రాంతంలో 22 కోట్లతో తొలివిడత చేపట్టే స్టేడియం నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాజ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ డా॥ సుధీర్ తదితరులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో యువత క్రీడల్లో రాణించేలా ఈ స్టేడియం నిర్మాణంకు సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. మలివిడతలో ఖేలో ఇండియాలో భాగంగా మరో 36 కోట్లు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ద్వారా క్రికెట్ స్టేడియంకు 4కోట్లు మొత్తం 62 కోట్లతో అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ కుప్పంలో నిర్మించడం జరుగుతోం దన్నారు. కుప్పం అభివృద్ధి 2024కు ముందు ఆ తర్వాత అనే విధంగా సాగుతోందన్నారు. మరో వారం రోజుల్లోనే కుప్పం మున్సిపాలిటీలో సైతం పది అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. కుప్పం ప్రజలు కూడా సిఎం చంద్రబాబు చేస్తున్న మేలు గుర్తుంచు కోవాలన్నారు. ఏడాది కాలంలోనే స్టేడియం నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కుప్పానికి అక్టోబర్ కల్లా హంద్రీ-నీవా జలాలు సైతం వస్తాయన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ కుప్పం ప్రాంతంనుంచి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ఇక్కడ వివిధ రకాల క్రీడా సముదాయాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. యువత ఆరోగ్యం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. కుప్పం అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు నిరంతరం ఆలోచన చేస్తుంటారన్నారు. కార్యక్రమాల్లో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మండల టిడిపి అధ్యక్షులు ఆనందరెడ్డి, విశ్వనాథనాయుడు, బాబు, కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, సురేష్, వేలు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, నేతలు సత్యేంద్రశేఖర్, ఆర్ముగం, అప్పు, మురుగేష్, మహిళా నేతలు భాగ్యలక్ష్మి త్రిలోక్, శారదమ్మ, జనసేన నరేష్, బిజెపి తులసినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భార్య బిడ్డలను బావిలో తోసి చంపిన భర్త

**పాకాల, జూలై 17, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా పాకాల మండలం మద్దినాయునిపల్లి పెద్ద హారిజనవాడకు చెందిన గిరి తన భార్య హేమలత, ఇద్దరు కుమార్తెలు తనుశ్రీ, తేజశ్రీని బావిలో తోసి చంపేశాడు. ఆ తర్వాత గిరి సైతం గొంతుకోసుకుని ఆత్మహత్యకు యత్నించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మద్దినాయునిపల్లె పంచాయతీ పెద్ద హరిజనవాడ గ్రామంనకు చెందిన గిరి కుటుంబ కలహాలతో తన భార్య హేమలత, ఇద్దరు కుమార్తెలు తనుశ్రీ, తేజశ్రీని మద్దినాయన పల్లి నుంచి కొమ్మి రెడ్డిగారి పల్లి కు వెళ్లే రోడ్డు మార్గం నందు రోడ్డు పక్కన ఉన్న పూడు బావిలోకి తన భార్య కుమార్తెలను తోసేసి చంపేశాడు. అనంతరం తన అన్న బాబు అనే వ్యక్తికి ఫోన్ చేసి నా భార్య బిడ్డలను బావిలో తోసి చంపాను అని చెప్పి నేను కూడా బావిలో దూకి చచ్చిపోతాను అని చెప్పాడు, బాబు వెంటనే విషయాన్ని తన గ్రామస్తులకు తెలియ పరిచాడు. గ్రామస్తులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోగా గిరి బావిలో ఉన్నాడు. వెంటనే గ్రామస్తులు పైకి రా అని పిలవగా నేను రాను అని చెప్పి తన దగ్గర ఉన్న కత్తితో గొంతు కోసుకున్నాడు. వెంటనే గ్రామస్తులు బావిలోకి దూకి గిరిని వెలికి తీశారు. గ్రామస్తులు విషయాన్ని పాకాల పోలీస్ వారికి సమాచారం తెలియపరచగా వెంటనే పాకాల సిఐ సుదర్శన్ ప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికి గిరి అనే వ్యక్తి ప్రాణాలతో ఉండగా వెంటనే అతనిని పోలీసులు కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తర్వాత మృతదేహాలను వెలికి తీశారు.

# మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వీధి వ్యాపారులకు కొత్తగా లైసెన్స్ ఇవ్వొద్దు - హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** పురపాలక,మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వీధి వ్యాపారులకు కొత్తగా లైసెన్స్ ఇవ్వొద్దని రాష్ట్రానికి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వీధి వ్యాపారుల జీవనోపాధి రక్షణ, విక్రయాల నియంత్రణ చట్టానికి లోబడి వ్యాపార నిర్వహణకు జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలంది. దీనిపై ప్రణాళిక సిద్ధం చేసేంత వరకు వీధి వ్యాపారులకు కొత్త లైసెన్సులు ఇవ్వొద్దని పేర్కొంది. వీధి వ్యాపారులకు అనుమతులిస్తే నగరాలు మురికివాడలుగా మారుతాయని వ్యాఖ్యానించింది. వీధి వ్యాపారుల జీవనోపాధి కీలకమైనప్పటికీ ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని చెప్పింది. ఇరుకు రహదారుల ద్వారా అంబులెన్స్, అగ్రిమాపక వాహనాలు వెళ్లలేవని చెప్పింది. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి వ్యాపారుల వెనుక వ్యవస్థీకృత దళారులు పాత్రను కొట్టివేయలేమంది. అనుమతులకు ముందు సదరు ప్రాంత వీధి వ్యాపారానికి అనువైనదో కాదో అధికారులు పరిశీలన చేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. విజయవాడలోని బీసెంట్ రోడ్డును వీధి వ్యాపారులు ఆక్రమించడం వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉందంటూ బీసెంట్ రోడ్ బిల్డింగ్ ఓనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం వెంకట విజయప్రసాద్ వేసిన ప్రజాహిత వ్యాజ్యంపై తదుపరి విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది. ఇదే తరహాలో మరోవైపు విశాఖపట్నం పాతజైలు రోడ్డులో జీవీఎంసి అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారంటూ జనసేన కార్పొరేటర్ పివిఎల్ఎన్ మూర్తి మరో పిల్ వేశారు. ట్రాఫిక్ పోలీసులు, వీఎంసి అధికారుల మధ్య ఇప్పటికే చర్చలు జరిగాయని, నివేదిక అందజేస్తామని జీవీఎంసి న్యాయవాది తెలిపారు.

# డబ్బులు తీసుకోవడం వల్లే అవినీతిపై స్పందించలేదు

## పంచాయతీ అధికారి పై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్

**అనంతపురం, జులై 17,** (ప్రభాతవార్త బ్యూరో) అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హల్ చల్ చేశారు. తనదైన శైలిలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పై నోరు పారేసుకున్నారు. జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని బూతులు తిడుతూ గూండా గిరి చేశారు. ఇవాళ జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న పంచాయతీ రాజ్ కార్యాలయానికి వచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డి తాను చెప్పిన పనులు చేయలేదంటూ డీపీఓ నాగరాజు నాయుడుపై చిందులు తొక్కారు. దండిగా డబ్బులు తినడం వల్లే మంత్రి, జిల్లా అధికారులు చెప్పినా తాడపత్రిలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదని జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు.. వివరాల్లోకి వెళ్తే ... తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో డిపిఓ నాగరాజు నాయుడు ను కలిసేందుకు అనంతపురం డిపిఓ ఆఫీస్ వద్దకు వెళ్లి డిపిఓ కోసం డిపిఓ నాగరాజు నాయుడు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఓ సమావేశంలో పాల్గొనేందుకు అక్కడికి వెళ్లాలని తెలుసుకొని తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి డిపిఓ కార్యాలయం వద్ద నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వద్దకు వచ్చారు.. అక్కడ ఆఫీసులో కొద్దిసేపు డిపిఓ తో జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయినట్టు తెలిసింది. మీడియా వారిని లోపలికి పంపకపోవడం వల్ల లోపల చర్చ ఏమి జరిగింది? జేసీ ప్రభాకర్ రెడ్డి ఏమి అడిగారూ అందుకు డిపిఓ ఏం సమాధానం ఇచ్చారు అన్నది తెలియదు.. అయితే ఆ చర్చలో నుంచి డిపిఓ బయటికి రావడంతో తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అగ్రో వ్యక్తం చేస్తూ బయటికి వచ్చారు.. ఈ సందర్భంగా డిపిఓపై జేసీ ప్రభాకర్ రెడ్డి చిందులేస్తూ మీడియాతో అక్కడే మాట్లాడారు.. తాడపత్రి లో బాగా అవినీతి జరిగిందని ఆ విషయంపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, కలెక్టర్ , మంత్రి ఆదేశాలు చేసినప్పటికీ డిపిఓ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎప్పుడొస్తా అప్పుడు వస్తా అంటూ సమాధానం చెబుతూ జిల్లా పంచాయతీ అధికారి దాటవేస్తున్నాడని ఆయన ఆరోపించారు. వాళ్లతో దండిగా డబ్బు దినడం వల్లే ఏప్రిల్ నుంచి నేను అడుగుతున్న పట్టించుకోవడంలేదని, ఈరోజు విషయం చెబుతుంటే నా వద్ద నుంచి లేచి వస్తున్నాడని, వాళ్లపై ఎట్ల చర్యలు తీసుకోరో నేను చూస్తానంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమనుకుంటున్నావ్.. నువ్వు లక్షలు తిన్నావ్.. నేను చెబితే పనులు చేయవా.. నేనేంటో చూపిస్తానంటూ డడిపిఓపైఇష్టానుసారం జేసీ ప్రభాకర్ రెడ్డి పరుషపదజాలంతో అందరి ముందు దూషించారు. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది.

# ప్రియుడితో కలిసి భర్తను హత్యచేసిన భార్య

**రాపూరు (నెల్లూరు), జూలై 17, ప్రభాతవార్త :** ప్రియుడి మోజులో దైవసాక్షిగా ముడుముళ్ల వేసి పెళ్ళాడిన భర్తను ప్రియుడితో కలసి హత్య చేసిన సంఘటన రాపూరులోని అరుంధతీయవాడలో జరిగింది. సమాజంలో మానవతా విలువలు మంటకలుస్తున్న సంఘటనలకు ఉదాహరణగా ఈ ఘటన నిలిచింది. రాపూరు అరుంధతీయవాడకు చెందిన లేబాకు శీనయ్య (28)పట్టణంలో గూడ్సు వాహనాలలో మూటలు దింపడం, వడ్ల బస్తాలు,బియ్యం బస్తాలు మోసే పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. శీనయ్యకు రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన ధనమ్మతో వివాహం జరిగింది. వీరికి 3 సంవత్సరాల వయస్సు కలిగిన కుమార్తె కూడా వుంది. అయితే ధనమ్మకు పంగిలి గ్రామానికే చెందిన కళ్యాణ్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో తమ వివాహేతర సంబందానికి అడ్డుగా వున్నాడన్న కారణంతో నిద్ర పోతున్న భర్తను బుధవారం రాత్రి ప్రియుడితో కలసి మెడకు కరంటు వైరు వేసి హతమార్చరు. గురువారం ఉదయం ఎమి తెలియనట్లుగా తన భర్త చనిపోయాడాని ఏడుస్తూ చెప్పింది. దీంతో బందువులు అందరు ఇంటికి వచ్చి చూడగా మృతుడు శీనయ్య మెడ వద్ద వైరుతో లాగిన గుర్తులు, చెవుల నుండి రక్తం వచ్చి వుండటం గుర్తించి ఆమెను నిలదీయడంతో నిజం ఒప్పుకున్నట్లు తెలిసింది. దీంతో మృతుని బందువుల సమాచారం మేరకు రాపూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోని విచారణ నిర్వహించారు.



## సూర్యప్రభ వాహనంపై షణ్ముఖుని దర్శనం

**శ్రీకాళహస్తి, జూలై 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా ఉన్న కుమారస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు గురువారం సూర్యప్రభ వాహనంపై దర్శనం ఇచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో వళ్లి దేవసేన సమేత సుబ్రమణ్యంలను చక్కగా అలంకరించారు కన్నులు మిరుమిట్లు కల్పించునట్లు ముస్తాబు చేశారు. ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం ఎదురుగా పూజలు నిర్వహించారు. మూల విరాట్టుకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి ఆదేశాలతో హాజరు కాగా ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం హాజరు కాగా గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు ఆలయంలోని అలంకారమండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి సూర్యప్రభ వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. వాహనాల మండపం వద్ద స్వామి అమ్మవార్లను చంద్రప్రభ వాహనంలో ప్రతిష్ఠించారు. నాలుగుమాడావీధుల్లో మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారికి హారతులిచ్చి మొక్కులుతీర్చు కున్నారు. కార్యక్రమాల్లో ఆలయాధికారులు పాల్గొన్నారు.



## దుర్గమ్మకు కోలాహలంగా ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 17, ప్రభాతవార్త** దుర్గమ్మ వారికి భక్తులు కోలాహలంగా గురువారం ఆషాడమాసం సారె అందించారు. పలు ప్రాంతాలకు చెందిన మొత్తం 72 భక్తబృందాలు ఆషాడం సారె తీసుకుని మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, కోలాట, డప్పు వాయిద్యాలతో ఆలయానికి రాగా అక్కడ సాదరస్వాగతం లభించింది. వారు దుర్గమ్మవారిని సారెతో సహా దర్శించుకుని 6వ అంతస్థులో పూజలందుకుంటున్న దుర్గమ్మవారికి సారెను సమర్పించారు. భక్తుల తాకిడి ఎక్కువగా వున్నందున ఇఒ వికె శీనా నాయక్ వారికి త్వరగా దర్శనమయ్యేలా క్యూలైన్ల క్రమబద్ధీకరణ, తాగునీరు అందించే ఏరా ్పటు, అన్న ప్రసాదాలు అందించడం వంటివి సక్రమంగా త్వరగా అందేలా చర్యలు తీసుకున్నారు.

## లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు

**- క్లీనర్ మృతి.. పలువురికి గాయాలు**

**కోవూరు (నెల్లూరు), జూలై 17, ప్రభాతవార్త :** కోవూరు మండలం జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున బెంగుళూరు నుంచి విజయవాడకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ముందు వెళ్తున్న లారీని అతివేగంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో బస్సు క్యాబిన్‌లో కూర్చుని ఉన్న క్లీనర్ నాని అనే వ్యక్తి క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని క్యాబిన్‌లో ఇరుక్కుని ఉన్న నాని మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం జరిగే సమయంలో బస్సులో 40 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. కేవలం ఒక మహిళకు మాత్రం స్వల్పగాయాలు కాగా డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

26

శుక్రవారం 18, జూలై 2025






# స్పీకర్‌ను కలిసిన పీఏసీఎస్ అధ్యక్షులు రుత్తల

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త

నర్సీపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన రుత్తల కృష్ణ గురువారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రుత్తల కృష్ణ, స్పీకర్‌కి పుష్పగుచ్ఛం అందించి, తనకు కలిగిన కొత్త బాధ్యతల గురించి తెలియజేశారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పని చేస్తానని, రైతుల అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు 8వ పేజీలో

# మాధవ్‌తో విష్ణుకుమార్ రాజు కీలక భేటీ



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కీలక భేటీ అయ్యారు. గురువారం ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేతల మధ్య నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలపరిచే కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై విశ్లేషణాత్మకంగా చర్చ జరిగింది. ఈ సమావేశం పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్లే దిశగా నాయకులకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది. భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టత రావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సానిధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూర్య మంగ దేవికి 75,729, నరసెట్టి కిషోర్‌కు 22,000, నడుపురి గణేష్‌కు 74,570 చెక్కులు అందజేశారు. జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, శ్యామల దీపికా, సునీల్, సుబ్బిరామి రెడ్డి, నాగేంద్ర, బీజేపీ, జనసేన, టీడీపీ వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ మాయతో మోసాలు

వృద్ధుడిని భయపెట్టి రూ.కోటి 60 లక్షలు దోచుకున్న వైనం -సైబర్ నేరగాళ్లకి మనీ మ్యూల్ అక్కౌంట్స్ సప్లయ్ -సీపీ బాగ్చి ఆదేశాలతో రంగంలోకి విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు -ముఠాలో నలుగురు వ్యక్తులు అరెస్ట్ -ప్రధాన నేరస్తుల కోసం కోసం గాలింపు చర్యలు 8లో

# విదేశాల్లో చిక్కుకున్న ఉత్తరాంధ్ర యువకులను స్వదేశానికి రప్పించిన మంత్రి నారా లోకేష్

## ఎంపీ శ్రీభరత్‌కు ధన్యవాదాలు తెలిపిన యువకులు



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో కంబోడియాకు వెళ్లి, అక్కడ మోసపోయి చిక్కుకున్న ఉత్తరాంధ్రకు చెందిన ఇద్దరు యువకులు సురక్షితంగా తిరిగి స్వదేశానికి చేరుకున్నారు. విశాఖపట్నం వాసి ఆదిబాబు, శ్రీకాకుళం వాసి వినయ్ ఆ యువకులు. వీరిద్దరినీ కంబోడియా నుండి రప్పించడంలో రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ శ్రీభరత్ కీలక పాత్ర పోషించారు. భీమిలి నియోజకవర్గంలోని బీసీ సాధికార కమిటీ సభ్యుడు వానపల్లి సత్య చేసిన ఫిర్యాదు మేరకు ఎంపీ శ్రీభరత్ వెంటనే స్పందించి, ఈ విషయం మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చర్యలు చేపట్టిన లోకేష్ సంబంధిత అధికారులు, ఎంబసీకి సమాచారం అందించి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సురక్షితంగా స్వదేశానికి రప్పించారు. ఇద్దరు యువకులు మంగళవారం విశాఖ చేరుకుని ఎంపీ శ్రీభరత్‌ను కలిసి తమ పట్ల చూపిన కృషికి 8వ పేజీలో

# హైస్కూల్ భవనాన్ని ప్రారంభించిన గంటా



విశాఖపట్నం ప్రతినిధి, జులై 17, ప్రభాతవార్త

దివీస్ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన చిప్పాడ జిల్లా పరిషత్ హైస్కూల్ భవనాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన వసతి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడిన విద్యార్థుల కోసం విశాలమైన తరగతి గదులను నిర్మించిన దివీస్ సంస్థను అభినందించారు. హైస్కూల్‌కు ఏమైనా అవసరాలుంటే తెలియజేయాలని సూచించారు. ముందుగా స్కూల్ విద్యార్థులు కోలాటాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. హైస్కూల్‌లో ఆరు తరగతి గదులతో రెండు ఫ్లోర్ల భవనం.. స్టేజ్.. మెయిన్ గేట్..100 స్టూడెంట్ బెంచీలు.. 10 టీచర్ చైర్స్.. 6 టీచర్ టేబుల్స్.. ఒక ప్రిన్సిపాల్ టేబుల్.. లకు కలిపి దివీస్ 8వ పేజీలో

# టిడ్కో చైర్మన్‌తో కలిసి ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 39వ పరిధిలో ఉన్న సి హార్స్ జంక్షన్ వద్ద ఉన్న ఇళ్లను ఏపీ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలు అంశాలు ప్రస్తావించారు. టిట్కో చైర్మన్ అజయ్ కుమార్ దక్షిణ నియోజకవర్గము చిలకపేట టిడ్కో ఇళ్లను సందర్శించడం జరిగింది. లబ్ధిదారుల సమస్యలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సమస్యలను త్వరగా పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక్కడే ప్రక్కన ఉన్న ఖాళీగా ఉన్న ప్రదేశంలో కూడా టిడ్కో ఇల్లు నిర్మించాలని చైర్మన్ దృష్టికి తీసుకువెళ్ళారు. కూటమి ప్రభుత్వం పాలనలో పేదలకు నివాస యోగ్యంగా, మౌలిక సదుపాయాలతో గృహాలు నిర్మించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లకు కలెక్టర్ నోటీసులు ఇచ్చిన ఘటనపై స్పందిస్తూ వైసిపి పార్టీ వారు మేయర్ ఎన్నికలో,పార్టీ మారిన కార్పొరేటర్ల విషయంలో కోర్టుకు వెళ్లారని, కలెక్టర్ పార్టీ మారిన కార్పొరేటర్లకు నోటీసులు ఇచ్చారని, నోటీసులకు సమాధానం చెప్తామని అన్నారు. కార్పొరేటర్లకు ఇంకో8నెలల పదవీకాలం ఉందని, డిస్ క్వాలిఫై చేయమని ఏ చట్టంలో లేదని అన్నారు. రాష్ట్రంలో ఫిరాయింపుల్ని ప్రోత్సహించిన పార్టీ వైసీపీ పార్టీ, నేడు సిగ్గు లేకుండా ఫిరాయింపులు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేవలం ఇది పార్టీ నుంచి వెళ్ళిపోతున్న వారిని కాపాడుకునే ప్రయత్నం 8వ పేజీలో

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి : కలెక్టర్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త

జిల్లాలో పేద, బలహీనవర్గాల కోసం నిర్మిస్తున్న గృహ నిర్మాణాల ప్రగతి వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చేపడుతున్న పేదల గృహాల స్టేజ్ కన్వర్షన్, మౌలిక సదుపాయాల కల్పన, గృహ నిర్మాణాల ప్రగతిపై కలెక్టరేట్ మీటింగ్ హాలులో హౌసింగ్, గ్రామీణ నీటిసరఫరా జి.వి.యం.సి, విద్యుత్ పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష చేసారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామ సచివాలయాలలో రాబోయే వారంలో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈ గ్రామ సభలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏమినిటీస్ సెక్రటరీ, హౌసింగ్ ఏఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు హాజరు కావాలన్నారు. ఇంకా ఇళ్ల నిర్మాణం ప్రారంభించనీ వారికి ఇళ్లు నిర్మాణం చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని, ఇళ్ల నిర్మాణం చేపట్టకపోతే ఇచ్చిన ఇళ్ల పట్టాలతో పాటు మంజూరైన ఇళ్లు రద్దు చేయడం జరుగుతుందనే సందేశం లబ్ధి దారులకు చేరాలన్నారు. సభజరిగిన ఒక వారంలో ఇంటి నిర్మాణాలకి లబ్ధిదారులు ముందుకు రాకపోతే నోటిసులు జారీ చేసి ఇళ్లు రద్దు చేయాలన్నారు. లేఅవుట్‌లలో గృహ నిర్మాణాలు పూర్తి అయిన చోట విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక వనరులు కల్పించాలన్నారు. నిర్మాణం పూర్తి అయ్యే దశలో ఉన్న లే అవుట్‌లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రాబోయే ఒక సంవత్సరంలో జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ 8వ పేజీలో

# గోవా గవర్నర్‌ను కలిసిన మాధవ్



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త

ఇటీవల గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక గజపతిరాజుని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే 8వ పేజీలో

# గీతంలో నూతన విద్యార్థుల సందడి



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త

గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న వివిధ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులకు గురువారం సర్టిఫికేట్‌ల పరిశీలన మరియు అవగాహన తరగతులను నిర్వహించారు. గీతంలో ఇంజ నీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, ఫార్మశీ, నర్సింగ్, ఫిజియోథెరిపి వంటి వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్సి, బిఎ, బికామ్ వంటి డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఈ అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి హజరైన విద్యార్థు లను, తల్లిదండ్రులను ఉద్దేసించి గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ప్రసంగించారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా గీతం కోర్సులను రూపకల్పన చేయడంతో పాటు నిపుణుల్కైన బోధన సిబ్బందిని నియమించామని తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి ఏటా స్కాలర్‌షిప్‌ల రూపంలో అందజేస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో అధునాతన ప్రయోగశాలలతో పాటు రూ.100 కోట్లతో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. విద్యార్థి గీతంలో ప్రవేశం పొందినప్పటి నుంచి డిగ్రీ అందుకుని వెళ్ళేంతవరకు మార్గదర్శకం చేసేలా గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ద్వారా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వెల్లడిరచారు. విద్యార్థులలో స్టార్టప్ సంస్కృతిని పెంచడానికి వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ ఎర్పాటు చేసామన్నారు. గీతం 8వ పేజీలో

## విదేశాల్లో చిక్కుకున్న ఉత్తరాంధ్ర యువకులను..

7వ తరువాయి ..

ధన్యవాదాలు తెలిపారు. వారి మాటల్లోనే అక్కడ పడిన కష్టాలను ఎంపీతో పంచుకున్నారు. ప్రత్యేకంగా వీడియో ద్వారా కూడా మంత్రి లోకేష్, ఎంపీ శ్రీభరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "ఈ రోజుల్లో విదేశాల్లో మంచి ఉద్యోగం చేయాలనే ఆశతో చాలా మంది యువత ఆకర్షణీయ ప్రకటనలకు లోనవుతున్నారు. తక్కువ అర్హతతో పెద్ద జీతం వస్తుందని చెబుతూ మోసగాళ్లు ట్రాప్ చేస్తూ బాధలకు గురిచేస్తున్నారు. యువత అప్రమత్తంగా ఉండాలి," అని తెలిపారు. ఇలాంటివి మళ్లీ జరగకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ పేర్కొన్నారు. ఇప్పటికే ఇలాంటివారి కోసం మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. వాసపల్లి సత్య ఫిర్యాదు చేసిన జూన్ 22నుంచి మొదలైన ఈ చర్యలు క్రమంగా కొనసాగి, అధికారుల సహకారంతో విజయవంతంగా ముగిశాయి. ఇలాంటి మోసాలకు యువత బలికాకుండా, విదేశీ ఉద్యోగాల విషయంలో అర్హతలు, కంపెనీ విశ్వసనీయత పరిశీలిస్తూ సజాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపీ శ్రీభరత్ సూచించారు.

## హైస్కూల్ భవనాన్ని ప్రారంభించిన గంటా

7వ తరువాయి ..

యాజమాన్యం రూ.1.18 కోట్లు ఖర్చు చేసింది. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, డివిస్ సీఎస్ఆర్ ప్రతినిధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారం

ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం చిప్పాడ పంచాయతీ పరిధిలోని కొనసనపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని భరోసా ఇచ్చారు. శ్మశాన వాటిక, డ్రైయిన్లు, రోడ్లు వంటి స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి హామీ ఇచ్చారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, సరగడ అప్పారావు, గంటా నూకరాజు, గాడు అప్పల నాయుడు, గొలగాని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో నూతన విద్యార్థుల సందడి

7వ తరువాయి ..

ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ డిప్యూటీ డైరక్టర్ నవీన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లక్ష మంది పైగా గీతం పూర్వ విద్యార్థులు కీలక పదవులలో ఉన్నారని ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకం చేయడానికి వారి సహకారం తీసుకుంటున్నామన్నారు. గీతం అడ్మిషన్ల విభాగం అధికారులు, సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఇంటర్మీడియట్ తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారికి బిఎస్సీ బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, స్టాటస్టిక్స్, బిసిఎ, ఫిజియోథెరిపి, బిఫార్మశీ తో పాటు బిఎ ఎల్ఎల్‌బి, బిబిఎ, బిఎలో ఎకనామిక్స్, హిస్టరి, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్, సోషియాలజి కోర్సులు మేజర్, మైనర్ సబ్జెక్టుల ఎంపిక, గీతంలోని వివిధ సదుపాయాలను ఆయా విభాగాధిపతులు, సీనియర్ ప్రొఫెసర్‌లు వివరించారు.

## టిడ్కో చైర్మన్‌తో కలిసి ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

7వ తరువాయి ..

మాత్రమేనని అన్నారు. ఏ కోర్టుకు వెళ్లినా చట్టం తన పని తాను చేసుకుని పోతుందని, గత చరిత్ర, ప్రస్తుత చరిత్ర పరిశీలనలోకి తీసుకొని కోర్టు ఏ నిర్ణయం తీసుకున్న మాకు ఆమోదమేనని అన్నారు. వైసీపీ పార్టీ మునిగిపోయిన నావ లాంటిదని, వైసీపీ పార్టీలో ఎవరు ఉండే పరిస్థితి లేదని అన్నారు. మా అధిష్టానం ఆదేశిస్తే అపార్టీలో ఉన్న వారందరినీ ఖాళీ చేయిస్తామని చెప్పారు. టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడ 100 శాతం లబ్ధిదారులు ఆకుపెన్సీ ఉందని, ఇది మంచి పరిణామం అని అన్నారు. టిడ్కో ఇళ్లను పరిశీలించగా ముఖ్యంగా వాటర్ లీకేజీ సమస్య లబ్ధిదారులు తెలియపరిచినారు. టాటా ప్రాజెక్ట్ వారు ఇప్పటికే వాటర్ లీకేజీ సమస్యపై దృష్టి సారించారని, ఆగస్టు 31వ తేదీ లోగా లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించే ప్రభుత్వమని, 2014-19లో టిడిపి ప్రభుత్వం టిడ్కో సంస్థను ఏర్పాటు చేసి నగరాల్లో పేద ప్రజలకు నివాసయోగ్యం గా, మౌలిక సదుపాయాలతో ఇళ్ళను నిర్మించి అందించాలని ధ్యేయంగా పెట్టుకుందని అన్నారు. సుమారు 4లక్షల52వేల ఇళ్ళు మంజూరు చేసి కాంట్రాక్టర్లను ఖరారు చేసిందని, దురదృష్టవశాత్తు 2019లో ప్రభుత్వ మారడంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబుకు పేద ప్రజల గుండెల్లో మంచి పేరు వస్తుందని దురాలోచనలతో అప్పటికే కట్టిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేయలేదని అన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ అసెంబ్లీలో టిట్కో ఇళ్ల సమస్యలపై చర్చించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా నివాసయోగ్యంగా, మౌలిక వసతులు సరిగ్గా లేని టిడ్కో ఇళ్ల సమస్యలు డిసెంబర్ 31 2025 లోగా పూర్తిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నూతనంగా 72వేల 365,430 చదరపు గజాలు ఇల్లును లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలతో అందించాలనే దృఢ నిశ్చయంతో ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం వివిధ వార్డుల కార్పొరేటర్లు ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త




స్వచ్ఛ భారత్ లో భాగంగా డాక్టర్ వి.ఎస్.కృష్ణా కళా శాల నందు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్వచ్ఛ కృష్ణా కళాశాల కార్యక్రమం నందు డాక్టర్ వి.ఎస్.కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ విజయ బాబు, కళాశాల విద్యార్థి, వ్యాయమ, బిజెపి, స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు సుమారుగా వంద మంది స్వచ్ఛందంగా పాల్గొని స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దిలపాలెం అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ, డి.వి ఫణీంద్ర, సుమారు వంద మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలం విక్రయం

### సోషల్ మీడియా వేదికగా ఎన్ఆర్ఐకు టోకరా -రూ.53, 78,875 లక్షలు మోసగించిన వైనం -పిఎంపాలెం పోలీసులను ఆశ్రయించిన బాధితుడు -ఇద్దరు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన నార్త్ ఏసీపీ అప్పలరాజు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఎన్నారైలను టార్గెట్ చేసుకొని సోషల్ మీడియా వేదికల ద్వారా వారిని పరిచయం చేసుకొని నకిలీ పత్రా లతో స్థలాన్ని విక్రయించి లక్షలు కాజేసిన కేటుగాళ్లను పిఎంపాలెం పోలీసులు అరెస్ట్ చేసారు. గురువారం రాత్రి నార్త్ సబ్ డివిజన్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ అప్పలరాజు వివరాలను తెలియజేసారు. విశాఖ మల్కాపురంకు చెందిన వాడుకుల ప్రసాదరావు తన బార్యతో కలిసి ఉద్యోగరీత్యా ఖతార్‌లో నివాసం ఉంటున్నారు. విశాఖ నగరంలో స్థలం కొనుక్కోవాలని ఆలోచనతో ఖతార్ నుంచి ఫేస్బుక్‌లో విశాఖలో స్థల ఖరీదులు వివరాలు తనిఖీ చేసారు. ఆ సమయంలో పిల్లి అశోక్ అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా ఫేస్బుక్ ద్వారా ప్రసాదరావుకి పరిచయం చేసుకొన్నాడు. తరువాత ఎమ్మతేజ్ గ్రూప్ అధినేతఎజ్జల శ్రీనివాస్ ఎలియాస్ దుబాయ్ శ్రీను ఎలియాస్ దుర్గామహేశ్వరరావు అనే వ్యక్తిని కూడా పరిచయం చేసాడు. ఇద్దరు కలిసి విదేశాల్లో ఉండే విశాఖ వాసులకు స్థలాలు కొనిపెట్టడం, అమ్మడం లాంటి పనులు చేస్తుంటామని నమ్మించారు. అనంతరం విశాఖ మధురవాడలో టీచర్స్ లేఅవుట్‌లో ఉన్న స్థలాల్ని చూపించి అమ్మడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. స్థలం యజమాని కొండేటి మీనాక్షి, కొండేటి రూప్ కుమారులు పేరున ఉన్నదనీ నమ్మించారు. దీంతో ఎన్నారై వాడుకుల ప్రసాదరావు ఆన్లైన్లో చెప్పేస్తే తమకు నమ్మకం ఎలా కురుతుందని ప్రశ్నించాడు. దీంతో మొదట తమ పేరు మీద స్థలం రిజిస్ట్రేషన్ చేయించి ఎన్నారై పేరు మీద ట్రాన్స్ఫర్ చేస్తామనీ నమ్మించారు. ఆ తర్వాత డబ్బులు పంపాలని చెప్పడంతో ఎన్నారై నమ్మాడు. అనంతరం 155 గజాల స్థలాన్ని వారు చెప్పిన విధంగానే వాడుకుల మణికుమారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి పంపారు. దీంతో గత ఏడాది జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దపదపలుగా దుబాయ్ శ్రీను ఖాతాకు ఎన్నారై ప్రసాదరావు రూ. 53, 78,875 లక్షలను ట్రాన్స్ ఫర్ చేసాడు. తర్వాత ఎన్నారై భార్యాభర్తలు విశాఖ వచ్చి స్థలం చూసుకొనే సరికి హోము మోసపోయినట్టు తెలుసుకొన్నారు. అనంతరం పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో పీఎంపాలెం సీఐ బాలకృష్ణ బాధితుని ఫిర్యాదు పై క్రైమ్ నెంబర్. 393/2025 యూ /ఎస్ 318(4), 336(3), 338, 340(2) రెడ్ విత్ 3(5) బిఎంఎస్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి ఎస్సై భాస్కర రావు కేసును దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో విశాఖపట్నం నగర పోలీస్ కమీషనర్ డా.శంకబ్రత భాగ్చి, డీసీపీ-1 డా.అజిత వేజెండ్ల సూచనలు నార్త్ ఏసిపి అప్పలరాజు పర్యవేక్షణలో కేసును దర్యాప్తు చేయగా నిందితుల మోసం నిర్ధారణ అయ్యింది. నిందితులు దుబాయ్ శ్రీను పిల్లి అశోక్‌లు మోసపూరితంగా కొండేటి రూపు కుమార్ నిమ్మగడ్డ నాగేశ్వరరావు, కొల్లిపర వెంకట దినకర్ అనే రిటైర్డ్ ప్రొఫెసర్లకి సంబంధించిన టీచర్స్ లేఔట్‌లో గల స్థలాలకు తప్పుడు డాక్యుమెంట్లను వారి ముగ్గురికి వీళ్ల వారసులుగా పత్రాలు సృష్టించి మూడు స్థలాలు ఒక్కొక్కటి మూడు వందల చదరపు గజాలను, మొత్తం 900 చదరపు గజాలను, 150 గజాలు చొప్పున 6 భాగాలుగా చేసి అందులో ఒక భాగాన్ని ఎన్నారై వాడుకుల మణికుమార్ గారికి విక్రయించినట్టు దర్యాప్తిలో తేల్చారు. మిగిలిన ఐదు భాగాలను వేరే వ్యక్తులకు అమ్మడానికి ప్రయత్నించినట్టు గుర్తించారు. దేంతో నిందితులను ఈ నెల 16న అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇంకా లోతుగా దర్యాప్తు చేస్తునట్టు ఎసిపి తెలిపారు. నేరస్తుల నుండి మోసగించిన సొత్తును రికవరీ చేయాల్సి ఉందన్నారు. నకిలీ పత్రాలతో సంబంధిత భూముల మోసాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ ఈ సందర్భంగా నార్త్ ఏసీపీ అప్పలరాజు ప్రజలకు సూచించారు. భూమి కొనుగోలు చేసే ముందు సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా పత్రాలను పూర్తిగా ధృవీకరించుకొని స్థలం చుట్టుప్రక్కల విచారణ జరిపి, న్యాయ నిపుణుల సలహాతో మాత్రమే లావాదేవీలు చేయాలనీ ఏసీపీ అప్పలరాజు సూచించారు

## విశాఖ జిల్లా కలెక్టర్‌కు మస్కా

### అనకాపల్లి జిల్లా అధికారుల బరి తెగింపు -నెలరోజులు దాటినా కొలిక్కి రాని బదిలీలు -క్షేత్ర స్థాయిలో అంతా ఓకే అంటూ తప్పుడు నివేదికలు



అనకాపల్లి, జూలై 17, ప్రభాతవార్త

కొంతమంది మండల స్థాయి అధికారులు బరి తెగించేసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలంటే లెక్క లేదు. క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారనే భయం లేదు. తప్పుడు నివేదికలతో ఉన్నతాధికారులకు మస్కా కొడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్, నోడల్ అధికారి ఎన్.హరేంద్ర ప్రసాద్ నుండి ఉమ్మడి విశాఖ జిల్లాలలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారులకు, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు బదిలీల విషయమై సర్క్యులర్ జారీ అయింది. సాధారణ బదిలీలు పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్-1 నుండి గ్రేడ్-వి, బదిలీలకు సంబంధించి ఈ ఏడాది మే 15న ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. బదిలీలు, పోస్టింగ్‌ల కోసం అనుసరించాల్సిన సూత్రాలు విధానాలతో పాటు కింది సాధారణ మార్గదర్శకాలను 16.05.2025 నుండి 09.06.2025 వరకు ఉద్యోగుల బదిలీపై ఉన్న నిషేధాన్ని సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 8న నిర్వహించిన కౌన్సెలింగ్‌లో, పూర్వ విశాఖపట్నం జిల్లా కలెక్టర్, నోడల్ అధికారి ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెంబరు 91/2025/బి1, తేదీ.09.06.2025 ద్వారా బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించి, కొంతమంది డి.డి.వో.లు ఇప్పటివరకు బదిలీ చేయబడిన ఉద్యోగులను రిలీవ్ చేయలేదని, పైన పేర్కొన్న విషయంపై అనేక ఫిర్యాదులు దాఖలు చేయబడుతున్నాయని తెలిసింది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని అన్ని డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారులు (ఎంపీడీవోలు, డీఎల్పీవోలు, డీజీపీవోలు) బదిలీ చేయబడిన ఉద్యోగులందరినీ ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే రిలీవ్ చేయాలని ఆదేశించారు. సంబంధిత డీడీవోలు ఎవరైనా ఈ సూచనలను పాటించడంలో విఫలమైతే ఏపీసీఎస్, (సీసీఏ) నియమాలు 1991 ప్రకారం వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల గ్రామ పంచాయతీ అధికారులు బదిలీ చేయబడిన అన్ని ఉద్యోగులను రిలీవ్ చేయడం, జాయినింగ్ చేయడంపై ఫాలో అప్ చేయాలని పేర్కొన్నారు.

### కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు...

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్ జారీ చేసిన ఆదేశాలను పై మూడు జిల్లాలలో చాలామంది అధికారులు బేఖాతరు చేసారు. ఉత్తర్వులు జారీ చేసి నెల రోజులు దాటినా కొన్ని మండలాలలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఏజెన్సీ ప్రాంతం నుంచి అంతా బదిలీలు చేయించుకుని మైదాన ప్రాంతాలలో జాయిన్ అయ్యారు. కానీ మైదాన ప్రాంతం నుంచి ఏజెన్సీకి వెళ్లడానికి ఎవరూ సుముఖత చూపడం లేదు. అనకాపల్లి మండలంలో కొంతమంది ఇక్కడ రిలీవ్ అయినా ఏజెన్సీకి మాత్రం వెళ్లకుండా రాజకీయ నాయకుల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రిలీవ్ అయిన వెంటనే బదిలీ జరిగిన ప్రదేశంలో జాయినింగ్ రిపోర్ట్ సబ్ మిట్ చేయాలి. కానీ నెల రోజులు అవుతున్నా జాయినింగ్ రిపోర్ట్ సబ్ మిట్ చేయడం లేదు. వీరిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? వీరి బరి తెగింపు ఏ స్థాయిలో ఉందంటే...మా వెనుక నాయకులు ఉన్నారు. అధికారులు మమ్మల్ని ఏమీ చేయలేరనే తెంపరితనం కనిపిస్తుంది. ఇందుకు సంబంధించి ఒక ఉదాహరణ పరిశీలిస్తే మునగపాక మండలంలో నాగులాపల్లి కార్యదర్శి కి ప్రక్కనే ఉన్న కశింకోట మండలంకు బదిలీ అయినా వెళ్లకపోవడం విశేషం. ఈయనను పదిరోజుల క్రితం ఎంపీడీవో రిలీవ్ చేసినా అదే పంచాయతీలో విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. ఈ కార్యదర్శి గత ఆరు సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. మరి ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించిన ఈ కార్యదర్శిపై ఎంపీడీవో కానీ జిల్లా పంచాయతీ అధికారి కాని ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విశేషం. ఇటువంటి సంఘటనలు కొన్ని మండలాలలో ఉన్నాయి. బదిలీ జరిగిన అదే కుర్చీ పట్టుకుని వేలాడుతున్నారు. మండలస్థాయి అధికారులు మాత్రం ఎవ్విరి థింగ్ ఓకే అంటూ తప్పుడు నివేదికలు పంపుతున్నారు. గీత దాటిన కార్యదర్శులపై ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ చర్యలు చేపడతారా?

## గోవా గవర్నర్‌ను కలిసిన మాధవ్

7వ తరువాయి ..

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశు రామ రాజు, బీజేపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ తదితరులు అశోక్ గజపతి రాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## డిజిటల్ అరెస్ట్ మాయతో మోసాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



కళ్లముందు నిత్యం ఎన్నో మోసాలు, డిజిటల్? అరెస్టులు, వందల సంఖ్యలో సైబర్? నేరాల గురించిన వార్తలను ప్రతిరోజు చూస్తూనే ఉన్నాం. సైబరాసుల వలలో పడి కోట్లు పోగొట్టుకున్న అయాయకపు ప్రజలు ఎందరో ఉన్నారు. అప్రమత్తతపై ఎప్పటికప్పుడు అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ తగిన సూచనలు ఇస్తున్నా సరే అత్యాశతో బాధితులు ఈ ఉచ్చులో పడుతున్నారు. ఈ మేరకు డిజిటల్ అరెస్ట్ మాయతో మోసాలకు తెగబడిన ముఠాలో నలుగురు వ్యక్తలను విశాఖ పోలీసులు అరెస్ట్ చేసారు. విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరానికి పాల్పడుతున్న వ్యక్తులకి కరీంనగర్, జగిత్యాల కేంద్రంగా మనీ మ్యూల్ అక్కౌంట్స్ సప్లయ్ చేస్తున్న ముఠాలోని నలుగురు వ్యక్తలని అరెస్ట్ చేసారు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. నగరానికి చెందినా 76 ఏళ్ళ వృద్ధునికి తెలియని ఫోన్ నెంబర్ నుంచి కాల్ వచ్చింది. తాము ముంబైలోని బ్లడర్ట్ కొరియర్ సర్వీస్ ప్రతినిధినని, ముంబై నుండి తైవాన్‌కు మీ పేరు మీద పార్సెల్ బుక్ అయిందని తెలిపారు. అందులో నిషేధిత, చట్టవిరుద్ధ వస్తువులు కనుగొన్నట్లు కస్టమ్స్ అధికారులు చెపినట్లు చెప్పారు, అప్పుడు భాదితుడి తాను ఏ పార్సెల్ బుక్ చేయలేదని చెప్పగా, వెంటనే అతడి పేరు, ఫోన్ నెంబర్, అడ్రస్, ఇతర వివరాలు చెప్పగానే అన్ని నిజం కావడంతో భాదితుడు భయానికి గురి అయ్యాడు. దాని మీద ఎఫ్ఐఆర్ రిజిస్టర్ ఐఎండీ అని నార్కోటిక్ పోలీసులకి బదిలీ చెస్తునామని చెప్పారు. అప్పుడు ఇంకో వ్యక్తి మాట్లాడుతూ విచారణ నిమితం ముంబైకు రావలిసి వుంటుందని చెప్పారు. భాదితుడు తాను అంత దూరం రాలేనని చెప్పిన వెంటనే తమపై అధికారికి ఫోన్ ఇస్తున్నామని, మాటలండని, అప్పుడు ఆన్లైన్ ఇన్వెస్టిగేషన్ చేస్తామని, వీడియో కాల్ మాట్లండని భయపెట్టి నమ్మించారు. మీరు ఎవరితో మాట్లాడ కూడదనీ, ఈ విషయాలు ఎవరికీ చెప్పవద్దని చెపి ఒంటరిగా ఉండమని నైట్ మొత్తం ఉంచేస్తారు. భాదితుడు చాలా భయపడి అలానే చేసాడు, తరువాత మీ అకౌంట్స్ అన్నీ మనీ లాండరింగ్, ఇల్లీగల్ వెపన్ రవాణాకి, మీ అకౌంట్స్ నుండి టెర్రరిస్ట్‌లకి మనీ ట్రాన్స్ఫర్ జరుగుతుందని చెప్పి భయపెట్టారు. ఎకౌంటులో ఉన్న డబ్బులు తమకు ట్రాన్స్ఫర్ చేయాలన్నారు. ఆర్బీఐ ప్రకారం మీ అకౌంట్స్ అన్ని చెక్ చేసి మళ్లి అమౌంట్ రిటర్న్ చేస్తామనీ చెప్పి, ఒక ఫేక్ ఆర్బీఐ లెటర్ పంపించారు. దీంతో బాధితుడు బయపడి సైబర్ నేరస్తులు చెప్పిన బ్యాంకు ఎకౌంటుకు రూ.కోటి లక్షలు 60 లక్షల రూపాయలు ట్రాన్స్ఫర్ చేసాడు. ఈ విధంగా సైబర్ నెరగళ్లు బాధితుడని భయభ్రాంతులకు గురిచేసి అతని వద్దనుండి కోటి 60 లక్షల రూపాయలు దోచుకున్నారు. తరువాత భాదితుడు డిజిటల్ అరెస్ట్ నేరానికి భలై కోటి 60 లక్షల రూపాయలు నష్టపోవడం చేత సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. సైబర్ క్రైమ్ జోన్ 2 ఇన్స్పెక్టర్ బిఎండి ప్రసాద్ రావు వెంటనే కేసు నమోదు చేసి, బెనిఫిసరి బ్యాంక్ అక్కౌంట్స్ గురించి ఎంక్వయిరీ చేయగా సదరు అక్కౌంట్స్‌లలో ఎక్కువ అక్కౌంట్స్ తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్, జగిత్యాల ఏరియా లలో గాయత్రీ యర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ నందు రావడంతో విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశానుసారంగా తన సిబ్బందిలో కొంతమందిని ఒక బృందాన్ని తయారు చేసి హటాహుటిన సదరు ప్రాంతానికి పంపించారు. ఈ మేరకు డిజిటల్ అరెస్ట్ మోశాలకు మనీ మ్యూల్ అక్కౌంట్స్ సప్లయ్ చేస్తున్న ముఠాలో సభ్యులు గోలి శశి కుమార్, గాజుల నవీన్, రాజు రాజేంధర్, అవునూరి నరేష్ అనే నేరస్తులను అరెస్టు చేసారు. వారి నుండి సెల్ ఫోన్, పలుబ్యాంక్ అక్కౌంట్స్ ను సీజ్ చేసి కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు. దీని వెనుకవున్న ప్రధానముద్దాయిల కోసం గాలిస్తున్నట్టు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.

### తస్మాత్ జాగ్రత్త ..

తెలియని ఫోన్ నెంబర్ నుండి ఫోన్ వచ్చి డిజిటల్ అరెస్ట్ లో మీ పేరు మీద కొరియర్ బుక్ అయ్యిందని చెబితే నమ్మవద్దనీ పోలీసులు సూచించారు. అలానే ఆ పార్సెల్‌లో చట్టవిరుద్ధ వస్తువులు, మాదక ద్రవ్యాలు ఉన్నాయి, మిమ్మల్ని ఆన్లైన్‌లో ఇన్వెస్టిగేషన్ చేయాలి స్కైప్, వ్యాట్సాప్ ఇతర మాధ్యమాలలో వీడియో కాల్ చేయమని చెబితే చేయవద్దనీ సూచించారు. మీ ఎకౌంటులో మని లాండేరింగ్ జరుగుతుంది, ఆర్బీఐ తో వెరిఫై చేయాలని చెప్పి మీ అమౌంట్ నుండి వారి ఎకౌంటు కు డబ్బులు ట్రాన్స్ఫర్ చేయమని చెబితే చేయవద్దనీ పోలీసులు సూచించారు. ఏదైనా మోసానికి గురైతే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.. లేదా విశాఖ సిపి ప్రత్యేక నంబర్ 7995095799కు సమాచారం ఇవ్వాలన్నారు.

### అగనంపూడి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.పి.గోపికృష్ణ ఆధ్వర్యంలో

## అభివృద్ధి పనులు పరిశీలించిన కూటమి నాయకులు

అగనంపూడి, ప్రభాతవార్త



అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో జరుగుచున్న అభివృద్ధి పనులను సూపర్డెంట్ డా.పి.గోపికృష్ణ ఆధ్వర్యంలో కుటమి నాయకులు ఆసుపత్రి నూతన భవనం నిర్మాణ పనులు ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న రోడ్డు మార్గాలు ఆసుపత్రి ప్రహరీ గోడ వెలుపల శిథిలమైన కాలువ పరిశీలించారు. అనంతరం డాక్టర్ పి.గోపికృష్ణ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో కేజీహెచ్ ఆసుపత్రి తర్వాత అతి పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అగనంపూడి ఏరియా ఆసుపత్రి అని 100 పడకలకు తగ్గట్టు వైద్యులు, నర్సింగ్ స్టాప్ మరియు ఆసుపత్రి అనుబంధంగా హెూమియోపతి, ఆయుష్, ఐసిటిసి, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు వసతులు ఉన్నాయని నూతన భవనాలు దసరా కల్లా పూర్తి కావచ్చని అన్నారు. 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు, 85 వార్డు టిడిపి అధ్యక్షుడు కర్రి దశంద్ర, బిజెపి నాయకులు కోసూరి తాతారావు మాట్లాడుతూ 2014 లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అధికారంలో అప్పటి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాక నియోజకవర్గ ప్రాంతంలో, దీనికి అనుకొన్న నియోజకవర్గాల పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి 16 కోట్ల 50 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగినది గత 5 సంవత్సరాల వైఎస్సార్సీపీ పాలనల్లో ఆసుపత్రి నిర్మాణ పనులు నత్తనడకన నడిచేయని నూతన కుటమీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆసపత్రి కాంట్రాక్టర్‌పై ఒత్తిడి చేసి త్వరగా పనులు చేపించడం జరుగుతుందని దసరా గల నూతన ఆసుపత్రి ప్రారంభం జరుగుతుందని అన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో కాలువ నిర్మాణం చేపట్టి దానిపై సెల్ఫీలు వేసి ఆసుపత్రి గోడకి అనుకొని పార్కింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డి.రవిరాజు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, విశాఖ పార్లమెంటరీ టిడిపి కార్యదర్శి గంతకోరు అప్పారావు, విశాఖ జిల్లా సీనియర్ టిడిపి నాయకులు డొక్కా రమేష్ పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన పోలాకి



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త

జోన్ - 1 డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా గురువారం పోలాకి శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. గ్రీన్ పార్క్ దరి డివిజన్ ఆఫీసు నందు ఇప్పటివరకు పనిచేసిన వేణుగోపాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఓల్డ్ టౌన్, వాల్తేర్, దొండపర్తి, సీతమ్మధార తదితర ప్రాంతాలు నుండి అధికారులు విద్యుత్ సంఘాల నాయకులు ఆయనకు పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యస్. సుమన్, శిరిషా గాయత్రి, జ్యోతి, విద్యాసాగర్, ఏఈలు, జేఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులకు న్యాయం చేయండి



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త

అతిధి అధ్యాపకులకు న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌ని అతిధి అధ్యాపక సంఘ నాయకులు కలిసి కోరారు. హెచ్‌పిసిఎల్ గెస్ట్ హౌస్ నందు కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. గెస్ట్ ఫ్యాకల్టీకి 6 నెలలు గడవకముందే ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని, మాకు యధావిధిగా రెన్యువల్ లేదా రివ్యూస్‌కి యూనివర్సిటీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగిందని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలోని అతిథి అధ్యాపకులకు యూజీసీ నిబంధన ప్రకారం నెలవారి వేతనాలు నెలకు 50000కి పెంచకుండా ఇవ్వచ్చని యూజీసీ నిబంధనలు తెలియజేస్తున్నాయని, ఈ సందర్భంగా కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆంధ్ర యూనివర్సిటీలో నోటిఫికేషన్ లేకుండా ఇంటర్వ్యూ లేకుండా ఉన్నటువంటి ప్రాక్టీస్ ఆఫ్ ప్రొఫెసర్ ఎగ్జాంట్ ప్రొఫెసర్, చైర్ ప్రొఫెసర్, హనరీ ప్రొఫెసర్, కృష్ణ యూనివర్సిటీ నుండి వచ్చిన అధ్యాపకులను వారికి కూడా నోటిఫికేషన్ ఇవ్వకుండా ఇంటర్వ్యూ లేకుండ పోస్ట్లు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిధి అధ్యాపకుల అధ్యక్షుడు డా.ఎం సురేష్ మీనన్, డాక్టర్ తుల్లి చంద్రశేఖర్, డాక్టర్ రామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి : కలెక్టర్ హరీంధర్ ప్రసాద్

7వ తరువాయి ..

లేఅవుట్‌లలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పేదల గృహ నిర్మాణంలో అధికారులు నాణ్యతపై దృష్టి పెట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే గృహ నిర్మాణ శాఖ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశములో కలెక్టర్ నియోజక వర్గాలు, మండలాల వారిగా లే అవుట్‌లపై కలెక్టరు సమీక్ష చేశారు. గృహ నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పి.డి సత్తిబాబు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఇ కృష్ణా రెడ్డి, ఎపిఈపిడిసిఎల్ యస్.ఇ శ్యామ్ బాబు, జివియంసి.ఎస్. ఇ.రవి, హౌసింగ్ ఇఇలు, డిఇలు పాల్గొన్నారు.

## స్పీకర్‌ను కలిసిన పీఏసీఎస్ అధ్యక్షులు రుత్తల

7వ తరువాయి ..

పలు కీలక సూచనలు చేశారు. బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలు నేరుగా రైతులకు సకాలంలో అందాలనీ, మధ్యవర్తుల మాఫియా నివారణకు చొరవ తీసుకోవాలనీ, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలనీ ఆయన సూచించారు. యువతకు వ్యవసాయరంగంలో ఆదాయ మార్గాలు పెంపొందించేలా కొత్త పథకాలను ప్రవేశపెట్టాలని అన్నారు. పి.ఏ.సి.ఎస్ బ్యాంకులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారస్తంభాలని, అవి ప్రజలకు మరింత దగ్గరగా ఉండాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రుత్తల కృష్ణ రైతు సంక్షేమం కోసం నిరంతరంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, రావాడ నాయుడు, లాలం మురళీకృష్ణ, టిడిపి వార్డ్ ఇన్చార్జిలు నాయకులు పలువురు నేతలు, బ్యాంకు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా

విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్, ఎపి మెయిన్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం.
ఫోన్ : 0891-2522107, ఇ-మెయిల్ : visakh@bankofbaroda.co.in

**ఇ-వేలం కమ్ అమ్మకం ప్రకటన**

ఆసక్తి గల బిడ్డర్ల నుండి "అక్కడ ఏమి ఉన్నదో అదే, అక్కడ ఏదైతే ఉన్నదో అదే మరియు తిరిగి సంప్రదింపులు లేని పద్ధతిలో" వాహనం అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా బిడ్లను బ్యాంక్ ఆఫ్ బరోడా, విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్, విశాఖపట్నం వారిచే ఆహ్వానించబడుచున్నది.

ఋణగ్రహీత : శ్రీ వంకాల చిన్న, తండ్రి. శ్రీ వంకాల అయ్యప్ప
చిరునామా-1 : డి.నెం.9-323/4/3, రామాలయం వీధి, విశాలాక్షి నగర్, విశాఖపట్నం-530043.
చిరునామా-2 : డి.నెం.3-68/30, పెద్దిపాలెం మండలం, ఆనందపురం మండలం, విశాఖపట్నం.
ఆటో మోడల్ : Mahindra Alfa PAX DX Diesel BS-IV
రిజిస్ట్రేషన్ నెం : AP 31 TH 7309 (తయారు చేయబడిన సంవత్సరం : 2017)
రిజర్వు ధర ఫిక్స్‌డ్ : రూ.80,000/-, ధరావత్తు : రూ.8,000/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ.2,000/-

ఆసక్తి గల బిడ్డర్లు ధరావత్తును బ్యాంక్ ఆఫ్ బరోడా, ఖాతా నెం.05150015181219 పేరు : న్యూ ఇంటర్మీడియరీ అకౌంట్, బ్యాంక్ ఆఫ్ బరోడా, విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్, విశాఖపట్నం, IFSC code : BARB0VISAKH (ఐదవ అక్షరం సున్న) నకు బిడ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించే ముందు చెల్లుబాటు అయ్యే విధంగా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ రూపంలో జమ చేయవలెను.
ఆటో తనిఖీ ప్రదేశం, తేది & సమయం : తేది.18.07.2025 నుండి 03.08.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు యార్డు : స్పెక్ట్రా ఏజెన్సీస్, 2-71-1/3, 2-71/4, రామరాజు ఎస్టేట్స్, గౌతమ్ నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045. ఫోన్ : 87909 11184.
వేలం తేది & సమయం & ప్రదేశం : తేది.04.08.2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వెబ్‌సైట్ : https://bob.auctiontiger.net నందు వేలం జరుగును. ఏ సందర్భంలోనైనా, ఎట్టి కారణం చూపకనే వేలం రద్దు చేయుటకు గాని, పొడిగించుటకు గాని బ్యాంక్ వారికి అధికారం కలదు.
బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది : 03.08.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1:00 గం॥ వరకు
మరిన్ని వివరాలకు ఫోన్ : 96721 27466 నందు సంప్రదించగలరు.
వెబ్‌సైట్ : https://bob.auctiontiger.net
గమనిక : రిజిస్ట్రేషన్ బదిలీకి సంబంధించిన ఖర్చులు మరియు పార్కింగ్ ఖర్చులు అన్ని విజయవంతమైన బిడ్డరు భరించవలెను.

తేది : 17.07.2025
స్థలం : విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# కింగ్ కోబ్రా సంరక్షణకు ముందడుగు

**పాడేరు, జూలై17, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మరియు ఈస్టర్న్ ఘాట్స్ వైల్డ్‌లైఫ్ సొసైటీ సంయుక్తంగా ఈస్టర్న్ ఘాట్స్‌లో, ముఖ్యంగా విశాఖపట్నం సర్కిల్‌లోని పాడేరు అటవీ డివిజన్ లో కింగ్ కోబ్రా సంరక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేకంగా జీనబాడు రేంజ్‌లోని శంకరం రిజర్వ్ ఫారెస్ట్‌లో కింగ్ కోబ్రా గూడు ఏర్పాట్లను నమోదు చేయడం ఈ అరుదైన మరియు పర్యావరణానికి కీలకమైన జాతి సంరక్షణలో ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. కింగ్ కోబ్రా ప్రపంచంలోనే పొడవైన విషసర్పం - అటవీ పర్యావరణ వ్యవస్థల్లో ,పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. దాని నివాస ప్రాంతాలను సంరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించిన ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కార్యాలయం ఈ ప్రాంతంలో గూడు స్థలాలకు శాశ్వత సంరక్షణ మరియు శాస్త్రీయ పర్యవేక్షణను కల్పించేందుకు అభయారణ్య ప్రకటనల ప్రతిపాదనలు ప్రారంభించాలని ఆదేశించింది. ఈ సంయుక్త ప్రయత్నం, జీవ వైవిధ్యంతో కూడిన ఈస్టర్న్ ఘాట్స్ ప్రాంతంలో సమగ్ర నివాస సంరక్షణ వ్యూహాల అవసరాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఈ కార్యక్రమం ప్రాంతంలో తొలి ప్రయత్నాల్లో ఒకటి, ఇది కింగ్ కోబ్రా జాతిని, దాని గూడు ప్రాంతాలను, మరియు అటవీపర్యావరణంలో దాని కీలక పాత్రను రక్షించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పరిశోధన, సముదాయ భాగస్వామ్యం, నివాస సంరక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలను ఏకీకృతంగా చేర్చి ఒక సమగ్ర సంరక్షణ దృక్పథాన్ని అనుసరిస్తోంది.

ప్రధాన కార్యక్రమ అంశాలు:

గూడు సంరక్షణ మరియు రక్షణ చర్యలు: ప్రజనన కాలంలో గుడ్లు మరియు పాము పిల్లలను మానవీయ హస్తక్షేపం, మాంసాహార ప్రాణుల నుండి రక్షించేందుకు ప్రత్యేక గూడు సంరక్షణ కార్యక్రమం అమలు చేయబడుతుంది. సర్పరక్షకులు గూడు స్థలాల్లో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను సురక్షితంగా నిర్వహించేందుకు శిక్షణపొందుతున్నారు. అవసరమైనప్పుడు పాములను మానవ నివాస ప్రాంతాల నుండి సురక్షితంగా మళ్లిస్తారు.సముదాయ అవగాహన మరియు విద్యా కార్యక్రమాలు: స్థానిక ప్రజలను అవగాహన శిబిరాలు, పాఠశాల కార్యక్రమాలు మరియు పార్టిసిపేటరీ వర్క్‌షాప్‌ల ద్వారా జాగృతం చేయడం, అపోహలను తొలగించడం, భయాన్ని తగ్గించడం మరియు ఈ మహత్తర జీవులతో



సహజీవనాన్ని ప్రోత్సహించడం.. అటవీ మరియు సర్ప రక్షణ సిబ్బంది నైపుణ్యాభివృద్ధి: అటవీశాఖ సిబ్బంది, స్థానిక సర్పరక్షకులు మరియు స్వచ్ఛంద సేవకుల కోసం కింగ్ కోబ్రా జీవశైలి, సురక్షిత నిర్వహణ పద్ధతులు, గూడు గుర్తింపు మరియు సంరక్షణ ప్రమాణాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.నివాస పునరుద్ధరణ మరియు సంరక్షణ: పాడైన గూడు ప్రాంతాలను గుర్తించి పునరుద్ధరించడం, సూక్ష్మ నివాసాలను రక్షించడం, మరియు కింగ్ కోబ్రా జీవించేందుకు కీలకమైన అటవీ ప్రాంతాలను సంరక్షించేందుకు అభయారణ్యంగా ప్రకటించేందుకు చర్యలు చేపట్టడం. సహజీవన దిశగా ఒక అడుగు: ఈ కార్యక్రమం శాస్త్రీయంగా ఆధారితమైన మరియు సముదాయ భాగస్వామ్యంతో కూడిన సంరక్షణ నమూనాను ప్రతిబింబిస్తుంది. పాములలో అగ్రశ్రేణి కారకుడిగా, మరియు ఇతర సర్ప జాతుల నియంత్రణలో కీలకంగా పనిచేసే కింగ్ కోబ్రా పర్యావరణానికి అమూల్యమైన విలువను కలిగి ఉంది. ఈ జాతిని రక్షించడం అనేది ఈస్టర్న్ ఘాట్స్ అటవీ పర్యావరణ వ్యవస్థలను మొత్తం సంరక్షించడానికి దోహదం చేస్తుంది.

## రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమిపాలన

**విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమిపాలన సాగుతోందని విశాఖ దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం సమన్వయకర్త,ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా భాగంగా దక్షిణ నియోజకవర్గం 39 వ వార్డు కోటవీధి ప్రాంతంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గత ఏడాదికాలంలో కూటమిప్రభుత్వం చేసిన అభివృద్ధి,అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక క్వీన్ మేరీ గర్ల్స్ హైస్కూల్లో అత్యధిక మార్కులు సాధించిన వాణిమధులు సునంద కుమారి కు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఉన్నత చదువులు చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు తమ పూర్తి వివరాలతో తనను సంప్రదిస్తే పథకాలు అందేలా తాను కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సీతంరాజు దాతృత్వానికి స్థానికులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో వార్డ్ టీడీపీ అధ్యక్షుడు వాసుపల్లి దానేష్, క్లస్టర్ ఇంచార్జి మైలపిల్లి శ్రీను,వార్డు బూత్ కన్వీనర్లు రాజారావు,లడ్డు బాబ్,కనక,అరుణ, హనీఫ్, రహంతుల్లా,ఐషీర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి పిఏసిఎస్ నూతన చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీరాములు

**పద్మనాభం,జూలై 17, ప్రభాతవార్త**



మండలంలోని మేజర్ పంచాయతీ రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న పిఏసిఎస్ నూతన చైర్మన్‌గా గురువారం గ్రామంలో ఉన్న ఆశాఖ కార్యాలయంలో ఇదే గ్రామానికి చెందిన కర్రెడ్డి శ్రీరాములు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములతో పాటు నూతనంగా నియమించిన డైరెక్టర్లు కె.కృష్ణ, క.అప్పలనాయుడులను మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు,టీడీపీ సీనియర్ నాయకుడు మజ్జి నందీశ్వరరావు, మాజీ టీడీపీ అధ్యక్షుడు పుప్పాల రమణ ,నాయకులు మద్దిల వెంకటరావు శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే రైతులకు అందుబాటులో ఉండి సకాలంలో రైతులకు అర్హతమేరకు రుణాలను అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం జిల్లా సహకార శాఖ రిజిస్టర్ కె జి వి ఎస్ ప్రసాదు, సి ఈ ఒ ఎం అప్పారావు, పాల్గొన్నారు.

## మాకు రక్షణ కల్పించండి..మా ప్లాట్స్‌ను మాకు ఇప్పించండి

**గాజువాక,జులై 17,ప్రభాతవార్త**



తమ పేరిట ఉన్న స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించడమే కాకుండా తమను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న భాజపా నాయకుడు సాగి కాశీ విశ్వనాథ రాజుపై చర్యలు తీసుకోవాలని కూర్మన్నపాలెంకు చెందిన కైలాష్ నగర్ లే ఔట్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బుధవారం గాజువాక ఎస్బిటీ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 60/3లో 29 మంది ప్లాట్స్ ను 1982 నుంచి దపదపాలుగా కొనుక్కున్నట్లు తెలిపారు. 2005 లో గజపతిరాజు సీతారామ వర్మ, పెనుమత్స శ్రీనివాస వర్మను అడ్డంపెట్టుకుని కాశీ విశ్వనాథ రాజు మొత్తం స్థలాన్ని కబ్జా చేసి ఆ నాటి నుంచి ఇబ్బందులకు గురి చేస్తూనే ఉన్నాడని ఆరోపించారు. ఈ విషయమై తాము కోర్టును సంప్రదించగా ఇందులో కొంత మందికి డిగ్రీ ఇచ్చారని జడ్జిమెంట్ వచ్చిన వారంతా సదరు స్థలలోని వెళితే పోలీసులను అడ్డంపెట్టుకుని తామెవరినీ లోనికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై అనేక పర్యాయాలు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్డర్ కాపీతో స్థలంలోకి వెళ్లి గది నిర్మాణం చేయడానికి ప్రయత్నించగా సతీష్ నాయుడు, అశోక్ వర్మలు కొంతమంది మనుషులతో లోనికి ప్రవేశించి గోడ పడగొట్టించారని తెలిపారు. కబ్జాదారుల నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్, హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే పల్లా, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని చెప్పారు. సమావేశంలో ప్లాట్ ఓనర్స్ కె.లక్ష్మీ, వి.కృష్ణ, మాధవి, జగదీష్ బాబు, సత్యనారాయణ, భవాని రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 35 కూడళ్ల పోలీసుల నాఖా బందీ

- 619 వాహనాలు, 43 హోటళ్ళు, లాడ్జీలలో తనిఖీలు
- హెల్మెట్లు ధరించని 413 ద్విచక్రవాహనదారులపై కేసులు
- బహిరంగ మద్యమపానం చేయిస్తున్న 35 మంది పై కేసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు నాఖా బందీ నిర్వహించారు. నగర వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో అధికారులు, సిబ్బంది విస్తృతంగా బుధవారం రాత్రి ముఖ్యమైన కూడళ్ల వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు నిర్వహించిన నాఖాబందీ లో ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి , ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్, అధిక లోడ్ ఉన్న వాహనాలు, వాహన రికార్డుల పరిశీలన, ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు కట్టడికి, ముమ్మర తనిఖీలను నిర్వహించారు. 35 ముఖ్య కూడళ్లలో జరిగిన ఈ తనిఖీలలో 619 వాహనాలు ,43 హోటళ్ళు, లాడ్జిలలో తనిఖీలు నిర్వహించారు . అలాగే హెల్మెట్ ధరించని 413 మందితో పాటు, మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మంది పై కేసులు నమోదు చేసారు.. అలాగే 19 కోట్పా కేసులు, 6 టీఎన్ యాక్ట్ కేసులు, 6 మోటార్ వెహికల్ కేసులు ,40 నంబర్ ప్లేట్స్ లేని వాహనాల పై, 2 సెల్ ఫోన్ డ్రైవింగ్, 7 ట్రిబుల్ రైడింగ్ లపై, 30 ఇతర మోటార్ వెహికల్ కేసులు నమోదు చేసారు. రెండు వాహనాలను సీజ్ చేసారు.

## రిటైర్డ్ ఐఏఎస్ శర్మతో కలెక్టర్ దినేష్ కుమార్ భేటీ

*- ఆర్గానిక్ కాఫీ, మిరియాలు, సాగుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్*

**అరకు రూరల్, జూలై 17, ప్రభాతవార్త**



రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సమన్నతి ఫౌండేషన్ చైర్మన్ పర్వేష్ శర్మ తో గురువారం అరకులోయ పద్మాపురం గార్డెన్లో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, భేటీ అయ్యారు దీనిలో భాగంగా ఆర్గానిక్ కాఫీ, సాగు మిరియాలు, సాగులో రైతులకు వస్తున్న ఆదాయం కాఫీ, రైతులకు అందిస్తున్న గిట్టుబాటు ధరలు పసుపు, అల్లం, మిరియాలు, పర్యాటక రంగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి వివరించారు ఈ సందర్భంగా సమున్నతి ఫౌండేషన్ చైర్మన్ పర్వేష్ శర్మ, మాట్లాడుతూ గిరిజన రైతులకు క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. సమున్నతి ఫౌండేషన్ అరకు వ్యాలీ,చింతపల్లి మండలం ఎస్ హెచ్ జీ లకు రుణాలు అందిస్తున్నామని చెప్పారు.11 ఏళ్ళనుండి ఎఫ్ .పి.వోలకు రుణాలు అందిస్తున్నామని చెప్పారు. రైతులకు పంటల సాగు అమ్మకాలు, కొనుగోలు లో సహరిస్తున్నామని అన్నారు. వ్యవసాయ పెట్టుబడులు తగ్గించడం లో సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. గిరిజన ఉత్పత్తుల లో నాణ్యతలు,తగిన నిబంధనలు పాటించాలని చెప్పారు. నాణ్యతలు పాటిస్తే బ్రాండింగ్ వస్తుందన్నారు. మహిళా సంఘాల తో కూరగాయలు సాగును చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ,రంపచోడవరం చింతూరు ఐటిడిఎ పి.వోలు కె.సింహాచలం,అపూర్వభరత్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు డిఏఓ ఎస్.బి.ఎస్ నంద్,డి హెచ్ ఓ ఏ. రమేష్ కుమార్ రావు,డి ఆర్ డి ఏ పి డి వి.మురళి,జిల్లా సెరికల్చర్ అధికారి కె. అప్పారావు, ఎల్ డి ఎం మాతు నాయుడు,పి.ఎం యు పి. ఓ రాంగోపాల్ , స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డ్ అధికారి బి.కళ్యాణి ,కాఫీ బోర్డ్ అధికారి రమేష్ ,పలువురు ఎఫ్ పి.వో ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో బాల్కనీ నుంచి కిందపడిపోయి వ్యక్తి మృతి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



మద్యం మత్తులో బాల్కనీ నుంచి కిందపడిపోయి తీవ్ర గాయాలు ఇవ్వడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.. పోలీసుల సమాచారం మేరకు. సుజాతనగర్‌లోని మయూరి కేఫ్ లో టీ అల్లూరి శ్రీ వర్ధన్ సింగ్ (58) అనే వ్యక్తి టీ మాస్టర్ గా పనిచేస్తున్నాడు.. ఈ మేరకు ఈ నెల 15వ తేదీ రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో, కేఫ్ యాజమాన్యం స్టాఫ్‌కు కేటాయించిన సింహాద్రి రెసిడెన్సీ (ఫస్ట్ ఫ్లోర్) ఫ్లాట్‌లో ఒక్కడే ఉన్న సమయంలో, మద్యం మత్తులో బాల్కనీ నుంచి అనుకోకుండా కిందపడిపోయాడు ..దీంతో అతని తల వెనుక బలమైన గాయంతో మృతిచెందినట్టు పోలీసులకు సమాచారం అందింది..మృతుడు శ్రీ వర్ధన్ సింగ్ సుమారు నెల రోజుల క్రితం మయూరి కేఫ్ యాజమాన్యాన్ని వేడుకుని టీ మాస్టర్‌గా చేరినట్లు తెలుస్తోంది. అతను ఎక్కువగా మద్యం సేవించే అలవాటుతో ఉన్నట్లు సహోద్యోగులు పోలీసులకు వెల్లడించారు. మృతుడు హైదరాబాద్, సనత్ నగర్ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించగా, సొంత ఊరు నెల్లూరు జిల్లాగా తెలుస్తోందనీ పోలీసులు తెలిపారు.. పెందుర్తి పోలీసులు ఈ సంఘటనపై అన్‌న్యాచురల్ డెత్‌గా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. మృతుడికి సంబంధించిన అసలైన రక్త బంధువులు ఎవరైనా ఉంటే, పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సీఐ సతీష్ కుమార్ కోరారు

## 13వ వార్డులో మహా అన్నదానం

**ఆరిలోవ, జులై 17, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు శివాజీ నగర్ లో వెలసిన ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవలో భాగంగా రెండో వారం (సుమారు 3000 మందికి) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డ్ కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ హాజరై వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు, ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు, మధు అమృతరావు, సత్యనారాయణ, గణేష్, అశోక్, శివాజీ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## స్పా సెంటర్‌పై టాస్క్ ఫోర్స్‌దాడి

**- పోలీసుల అదుపులో ఆర్గనైజర్,విటుడు రెస్క్యూహోంకు నలుగురు యువతులు**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్పా సెంటర్ పై గురువారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసారు. సిటిఎఫ్ సీఐ భాస్కరరావు కు అందిన సమాచారం మేరకు సిరిపురంలోని మినీ థాయ్ స్పా సెంటర్ పై టాస్క్ ఫోర్స్ సిబ్బంది దాడి చేసారు. నిబంధనలకు విరుద్ధంగా చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు.. ఈ మేరకు నిర్వాహకుడు రమేష్ తో పాటు విటుడుని అదుపులోకి తీసుకొన్నారు. అలాగే నలుగురు యువతులను రెస్క్యూహోంకు తరలించారు.. వీరిలో ఇద్దరి నార్త్ ఇండియన్స్ ఇద్దరు తెలుగురాష్ట్రాలకు చెందిన వారీగా పోలీసుకు గుర్తించారు. తదుపరి విచారణ నిమిత్తం నేరస్తులను మూడవ పట్టణ పోలీసులకు అప్పగించారు.



## రెండు గ్రామాల్లో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం

**రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పంచాయితీ సూరంపాలెం, అప్పలరాజుపేట గ్రామాల్లో గురువారం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో సూపరి పాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. దూ సరపాము గ్రామ ఎంపిటిసి నల్లా సత్యనారాయణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పదకాలను వివరించారు. సంక్షేమ పథకాలపై రూపొందించిన కరపత్రాలను బూత్ ఇన్ ఛార్జ్ అద్దేపల్లి చిన్నారావు పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను పెద్దిరాజు అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, ఎంపిటిసి నల్లా సత్తిబాబు, బూత్ ఇన్ ఛార్జి అద్దేపల్లి చిన్నారావు, టేకు నూకరాజు, కడియం భూలోకం, సిగిరెడ్ల లోవరాజు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పంట కుంటలతో వ్యవసాయ అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**డుంబ్రిగుడ రూరల్, జులై 17, ప్రభాతవార్త**



పంట కుంటలతో గిరిజన కుటుంబాలు వ్యవసాయ అభివృద్ధి సాధించాలన్నదే లక్ష్యంగా పంట కుంటలను నిర్మించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. మండలంలోని కొర్రాయి పంచాయతీ బొందుగుడ గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పంటకుంటలు, పశువుల తొట్టెలు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. విద్య, వైద్యంతోపాటు మారుమూల గ్రామాల్లో బీటీరోడ్లు, సీసీరోడ్లు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అభివృద్ధి పనుల సమగ్రంగా జరిగి గ్రామాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పథకం ద్వారా గిరిజన కుటుంబాలకు ఆదాయ పెంపుకు ఉద్యానవన పంటలతోపాటు కాఫీ సాగుకు చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. డ్వామా పీడీ విద్యాసాగర్, ఏపీడీ పవన్, ఏపీవో సంగంనాయుడు, సర్పంచి కొములు, ఎన్ఆర్జీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌ని కలిసిన చింతపల్లి మండల నాయకులు

**చింతపల్లి, జూలై 17, ప్రభాతవార్త**



మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన ఆయనను ఆ పార్టీ చింతపల్లి, జీకే వీధి మండలాల నాయకులు విశాఖలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అదే క్రమంలో మన్య ప్రాంతంలో బీ జే పీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనను కలిసిన వారిలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు బాలయ్య పడాల్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుళ్ళ శ్రీనివాసరావు, ఓ బి సి అల్లూరి జిల్లా అధ్యక్షుడు కాకరపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మన్య ప్రాంతంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

## మల్లవరం గ్రామస్తుల త్రాగునీటి సమస్యను గుర్తించి ఇబ్బందులు తీర్చండి..

*- కలుషిత నీరుని తాగితే రోగాల బారిన పడేది గిరిజన ప్రజలే*

*- అధికారులను కోరిన సర్పంచ్ దురియ పుష్పలత*

**చింతపల్లి, జూలై 17, ప్రభాతవార్త**



మంచినీటి ట్యాంకు నిర్మించి మల్లవరం గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు స్థానిక పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు త్రాగునీరు బురదగా మారడం వల్ల మల్లవరం గ్రామస్తులు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని తెలిసి మల్లవరం గ్రామాన్ని సందర్శించి ఊటగెడ్డలో మహిళలు పడుతున్న ఇబ్బందులను చూసి వెంటనే స్థానిక గ్రామీణ నీటిపారుదల శాఖ డీ .ఈ. కరుణ, జే. ఈ .స్వర్ణలత ల దృష్టికి తీసుకువెళ్లి గతంలో టెండర్ అయిన త్రాగునీటి ట్యాంకును నిర్మించవలసిందిగా కోరారు, ఇందులో భాగంగా ఈరోజు గ్రామీణ నీటిపారుదల శాఖ డి ఈ, జేఈ లతో కలిసి మల్లవరం వెళ్లి, ట్యాంక్ నిర్మాణం నిమిత్తం స్థల పరిశీలన చేయడం జరిగిందని, అతి త్వరలో త్రాగునీటి ట్యాంకు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అధికారులు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## చింతపల్లి తహసిల్దారుగా ఆనందరావు బాధ్యతలు స్వీకరణ

**చింతపల్లి, జూలై 17, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా చింతపల్లి మండల తహసిల్దారుగా జి. ఆనందరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో రావికమతం మండలంలో డీటీగా విధులు నిర్వహించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం బదిలీలు పదోన్నతులు కల్పించిన నేపథ్యంలో ఈయన పదోన్నతి పై చింతపల్లి తహసిల్దారుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారంపై శక్తి వంచన మేరకు కృషి చేస్తామన్నారు. సమస్యలను వెనువెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రెవెన్యూ ఉద్యోగులందరూ ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ బాలరాజు దొర, వీఆర్వో పండయ్య, ఆర్ఐ కృష్ణమూర్తి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు అత్యుత్తమ కీర్తిని సంపాదించేలా హెచ్ఎంలు కృషి చేయాలి: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ గృహంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నియోజవర్గంలో గల ఎంఈఓ లు హెచ్ఎం లతో సమీక్ష సమావేశం లోఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ ద్వారా అత్యుత్తమ కీర్తిని సంపాదించేలా ఎంఈఓ లో హెచ్ ఎం లో కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యనభ్యసించేటట్లు కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో మొట్టమొదటిసారిగా ఆటిజం కలిగిన పిల్లలకు కూడా ప్రత్యేకంగా ఆర్టిజన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరడంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి వారిచోట్ల ఆర్టిజన్ కేంద్రాలను మంజూరు చేశారన్నారు. క్రీడా పోటీల్లో కూడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనేటట్లు ప్రేరణ కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు క్లస్టర్ హెచ్ఎంలు, ఆటిజం కేంద్రాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## రాష్ట్రంలో నీట్ పరీక్ష ఫలితాల్లో సాయి తేజ ప్రథమ స్థానం

- అభినందించిన వైసీపీ నాయకులు ధర్మ శ్రీ, బోదుపు గోవింద్..

**ఎలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని కట్టు పాలెం గ్రామానికి చెందిన నాన్నేపల్లి సాయి తేజ నీట్ (డెంటల్) పరీక్షల ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి ప్రతిభ చాటుకున్నారు. మొదటి ర్యాంకు సాధించిన తేజను గురువారం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, ఎంపీపీ బోదుపు గోవింద్ సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ సాయి తేజ తల్లిదండ్రులు నాగ సత్యనారాయణ, కళావతి కలలను నిజం చేస్తూ సాయి తేజ 700 మార్కులకు 66 మార్కులు సాధించి దేశంలో 22 2 ర్యాంకు రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు సాధించడం గొప్పతనం అని సాయి తేజకి ఏ ఎఫ్ ఎం సి లో సీటు వచ్చి డిఫరెన్స్ ఆఫీసర్ కావాలనే ధర్మశ్రీ విద్యార్థి ని దీవించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు ఎర్రయ్య దొర, పందూరి గోవిందరావు, ఆనంద్, ఆదిమూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హార్టికల్చర్, ఎమ్ఎన్ఆర్ఈజిఎస్ అధికారులతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశం

**ఎలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ అతిధి గృహంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఉద్యానవన శాఖ, ఎన్ఆర్ఈజిఎస్ అధికారులుతో ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గం కోసం వ్యూహాత్మక ప్రణాళికను, సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమం, మార్కెట్ అనుసంధాన మెరుగుదలపై ప్రాధాన్యతనిస్తూ చర్చించారు. అధికారులు ప్రస్తుత చొరవలు, సవాళ్లు భవిష్యత్తు లక్ష్యాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఎన్ఆర్ఈజిఎస్ అధికారులు నియోజకవర్గంలో గల పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.

## బురదమాంబ అమ్మవారి పండుగ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త**



మండలంలోని తేరువుపల్లి గ్రామంలో ఈనెల 20వ తారీకున బురదమాంబ పండుగను వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పండుగ గోడ పత్రికను ఆవిష్కరించారు. పండుగ రోజు ఉదయం అమ్మవారికి విశేషాలంకరణ నిర్వహించి అనంతరం దర్శనానికి అనుమతి ఇస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, చిట్టిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జిల్లా విద్యాధికారిని కలిసిన నూతన ప్రధానోపాధ్యాయులు

**రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త**



నూతనంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విధుల్లోకి చేరిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంయుక్తంగా పాడేరులో ఉన్న జిల్లా విద్యాధికారి బ్రాహ్మజీరావును గురువారం కలిసి పుష్పగుచ్ఛాలను ఇచ్చారు. అనంతరం పరిచయ కార్యక్రమం జరిగింది. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో సమస్యలను కూడా హెచ్.యంలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక నందిగంపాడు హెచ్. యం. కె. ఎస్. ఆర్. ప్రసాద్, రాజవొమ్మంగి హెచ్. యం. ఆదిలక్ష్మి, జడ్డంగి హెచ్. యం ప్రసన్న కుమారి, ఎల్లవరం హెచ్. యం ఈశ్వరరావు, గొంటువాని పాలెం, అడ్డతీగల, పెదగెద్దాడ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న గన్నెల సచివాలయ సిబ్బందికి ఘన సత్కారం

**అరకులోయ, జూలై 17, ప్రభాతవార్త**




అరకులోయ మండలం గన్నెల గ్రామ పంచాయితీ సచివాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సిబ్బంది కృష్ణ, సత్య రావు, భార్గవ్, రవితేజ,సంజీవరావు, మహిళ పోలీస్ వసంత, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర లకు గురువారం పంచాయితీ సర్పంచ్ బి బొజ్జ, ఎంపీటీసీ బి లలిత, వైస్ సర్పంచ్ చిన్నారావు ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ బొజ్జ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సిబ్బంది ఎంతగానో పనిచేశారని, వారి యొక్క కృషి పంచాయతీ కి ఎంతగానో సహకరించిందని తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేసిన సిబ్బంది ఎప్పటికీ గుర్తుండిపోతారని చెప్పారు. సిబ్బంది బదిలీ ఎప్పటికైనా తప్పదని అయితే ప్రజల్లో కలిసిపోవడంతో పంచాయతీ ప్రజలు తమ బాధను వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల కోసం నిరంతరం పని చేయాలని. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో గిరిజనుల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. అలాగే నూతనంగా పంచాయతీ లో విధులు నిర్వహించే సిబ్బంది కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల కోసం పనిచేయాలని కోరారు. ఘన సత్కార కార్యక్రమంలో సచివాలయ అగ్రికల్చర్ ప్రభాకర్, గన్నెల పంచాయతీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సొనియా, పెసా సభ్యులు. ఎస్ గురుమూర్తి, రామస్వామి, ఎం రమేష్ కుమార్. టి సంతోష్ కుమార్, సుంక్ర, భగవాన్. గురు నాగులు, 5వ వార్డు సభ్యులు వసీన్ కుమార్, గన్నెల గ్రామస్తులు శెట్టి ఆనందరావు, గ్రామ పెద్దలు, గ్రామ యూత్ పాల్గొన్నారు.

# ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డియంహెచ్ఓ







- *కిలగాడ పి.హెచ్.సి ల్యాబ్ టెక్నీషియన్‌కు షోకాజ్ నోటీస్*
- *తదుపరి చర్యలకే ఉన్నతాధికారులకు నివేదిక*
- *విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన లంగ్గ పొదోర్ ఆశా కార్యకర్తపై శాఖ పరమైన చర్యలు*
- *విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు*
- *వైద్యులు వైద్య సిబ్బందికి జిల్లా వైద్యాధికారి టి. విశ్వేశ్వర నాయుడు హెచ్చరిక*

**ముంచంగిపుట్టు, జూలై 17, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కిలగాడ, లబ్బూరు పి.హెచ్.సి ల తోపాటు ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తమర్భ. విశ్వేశ్వర నాయుడు గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించారు. కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యదికారి శిరీష ను అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి కిలగాడ లో అందుబాటులో ఉన్న మందులను, రికార్డులను పరిశీలించారు. ల్యాబ్‌ను పరిశీలించి అందుబాటులో ఉన్న రోగ నిర్ధారణ పరీక్షలను గూర్చి అడిగి తెలిసుకున్నారు. పి.హెచ్.సి పరిధిలో నమోదైన మలేరియా కేసుల గూర్చి ల్యాబ్ టెక్నీషియన్‌ను అడుగగా సరైన సమాధానం తెలుపనందున షోకాజ్ నోటిసు జారిచేస్తూ తదుపరి చర్యలకై ఉన్నతాధికారులకు విన్నవించడమైనదని ఆయన తెలియజేసారు. ఎపిడమిక్ సీజన్ మొదలైనందున ప్రతి గ్రామంలో ఇంటింటి సందర్శనలు జరిపి జ్వర లక్షణాలతో ఉన్న రోగులను గుర్తించి సకాలంలో వైద్యసేవలు అందించాలని మలేరియా నిర్ధారణ కేసులను వైద్య సిబ్బంది పర్యవేక్షణలో రాడికల్ ట్రీట్మెంట్ అందించాలని వైద్యులకు వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని విధుల పట్ల నిర్లంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.అనంతరం ముంచంగిపుట్టు సామాజిక ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్యసేవలను నవ జాత శిశు సంరక్షణ కేంద్రంను పరిశీలించి అప్పుడే పుట్టిన బిడ్డలకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల లంగ్గపొదోర్ ఆశ కార్యకర్త నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నందున శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.సి ముంచంగిపుట్టు సుపరిండెంట్ డా.కే గీతాంజలి, డాజేశేఖర్, పి.హెచ్.సి వైద్యాధికారి డా.శ్యాం ప్రసాద్, జిల్లా డిప్యూటి డెమో బి లక్ష్మణ్, ఆరోగ్య విస్తరణ అధికారి జి. సింహాద్రి, జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు ఏం సంజీవ్ పాత్రుడు, పి.హెచ్.సి సిబ్బంది పాల్గున్నారు.

## డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ ఫీజులు..ట్యూషన్ ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

**పాడేరు, జూలై 17, ప్రభాతవార్త**




పాడేరు డివిజన్ ఏజెన్సీ 11 మండలాల్లో డిగ్రీ నూతన విద్య సంవత్సరంలోఅడ్మిషన్ ఫీజు తగ్గించి అడ్మిషన్లు ప్రారంభించాలని ఎస్ఎస్ఎఫ్ అల్లూరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ట్యూషన్ ఫీజులంటూ, ఎగ్జామ్ ఫీజుఅంటూ, విద్యార్థులకురాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకొస్తూన్నాయన్నారు.ఈ ట్యూషన్ ఫీజు పరీక్ష ఫీజీలు ఒత్తిడిని తగ్గించాలనీ రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలను అల్లూరు జిల్లా అధ్యక్షులు కార్తీక్ శ్రీను డిమాండ్ చేశారు. పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సరైనటువంటి వసతి గృహాలు ఉన్న వర్షానికి రూమ్స్ అన్ని వాటర్ తో లీక్ అవుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.పాడేరు డిగ్రీ కళాశాలలో వెంటనే ఖాళీగా ఉన్న లెక్చలర్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు మంచి చదువును అందించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలనీ అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి పానీ జీవన్ కృష్ణ, డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరైనటువంటి వశతి గృహాలు లేక వర్షానికి విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే కళాశాల హాస్టల్లో అధికారులు సర్వేలు నిర్వహించి విద్యార్థులకు సరైన వసతి గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. డిగ్రీ కళాశాల నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఐటిడిఏ వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం ఐటీడీఏ ఏఓ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్ శ్రీను,జీవన్ కృష్ణ,జిల్లా ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి పాంగిచిన్నారావు,సింహాద్రి,ఈశ్వర్,సంజీవ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు అపరిచిత వ్యక్తులు పట్ల జాగ్రత్తలను పాటించాలి

- ట్రైనీ మహిళా ఎస్.ఐ అంజలి

**రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త**



విద్యార్థినులు అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని జడ్డంగి ట్రైనీ మహిళా ఎస్.ఐ అంజలి సూచించారు. గురువారం జడ్డంగి గ్రామ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ అధ్యక్షతన విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహనను కల్పించారు. చట్టాలపై ఆమె వివరించారు. అత్యవసర పరిస్థితులుల్లో మహిళలు, విద్యార్థినులకు రక్షణ కవచంగా ఉపయోగపడే శక్తి యాప్ ను వినియోగించే పద్ధతిని వివరించారు. విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత, ఋతు క్రమణలో పాటించవలసిన ఆరోగ్య జాగ్రత్తలను హెచ్. వి. నీలాద్రి లక్ష్మీ అవగాహనను కల్పించారు. ఈ కార్యక్ర మంలో హెచ్. యం. వారాతి శైలజ, మహిళా ఏ. ఎస్. ఐ లత, హెచ్. వి. నీలాద్రి లక్ష్మీ, ఏ.ఎన్.యం నూకాలమ్మ, ఉపాధ్యాయులు లక్ష్మమ్మ, శ్రీదేవి, పద్మ, హైమ, దుర్గ, ఆశ, సత్యవతి, సత్యనారాయణమ్మ, నూకరత్నం, సత్యనారాయణరెడ్డి, 176 మంది గిరిజన విద్యార్థినులు పాల్గొన్నారు.

## రేపు జరగబోయే "తల సేమియా రన్" కు ట్రాఫిక్ ఆంక్షలు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నగరంలోని ఆర్కే బీచ్ రోడ్ లో నిర్వహించబోయే తల సేమియా రన్ కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆరోజు బీచ్ కి వచ్చే సందర్శకులు , తల సేమియా రన్ లో పాల్గొనే వారి వాహనాలనుపోలీసులు తెలిపిన ఆల్ ఇండియా జంక్షన్ దగ్గరలో గల ఏపీఐఐసీ గ్రౌండ్, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గరలో గల సి పెరల్ 3, ఆంధ్ర యూనివర్సిటీ అవుట్ గేట్ దగ్గరలో గల ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్ ,పార్క్ హోటల్ దగ్గరలో గల ఎంజిఎం గ్రౌండ్,డచ్ హౌస్ అపార్ట్మెంట్ ఎదురుగా, నియర్ పార్క్ హోటల్ తదితర పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.అలాగే ఆ రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు ఆల్ ఇండియా రేడియో జంక్షన్,ఎన్టీఆర్ సర్కిల్, పంది మెట్ట జంక్షన్,ఎన్సీబీ జంక్షన్,పార్క్ హోటల్ జంక్షన్ ,కురుపాం సర్కిల్ , జోడుగుళ్ళ పాలెం జంక్షన్ , తదితర జంక్షన్ లలో ట్రాఫిక్ డైవర్షన్ లు కూడా ఇవ్వబడునన్నారు.

## రసాయన వ్యవసాయం వద్దు.. సేంద్రియ వ్యవసాయం ముద్దు

- శాస్త్రవేత్తలు డాక్టర్. బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్. సందీప్

**చింతపల్లి, జూలై 17, ప్రభాతవార్త**



ప్రస్తుత సమాజంలో సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు చాలా ప్రాముఖ్యత ఉందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు బాల హుస్సేన్ రెడ్డి, సందీప్ లు అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లిలో ఆచార్య రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, వ్యవసాయ విశ్వవిద్యాలయం వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సేంద్రీయ వ్యవసాయాన్ని మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గడపరాయి గ్రామంలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న కోర్ర డేవిడ్, కొర్ర నాగేశ్వరరావు అనే రైతులను కలిసి రైతుల పొలాలను సందర్శించి వారి చేత వరి నారు మడులు తయారు చేయించి బీజామృతం తో నారు శుద్ధి చేయించి వరి పంట వేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణం మార్పులలో సేంద్రియ వ్యవసాయం అనేది చాలా ప్రాముఖ్యత కలిగి ఉందని, దానివల్ల మన భూమి, పంటలు, ఆరోగ్యమే కాకుండా ప్రకృతి లో జరిగే వడగాలులు, ఉపద్రవాలు (తుఫాను) వంటివి వచ్చిన సరే పంటలు పాడవకుండా తట్టుకొనే శక్తి స్వభావం కలిగి ఉంటుందని రైతులకు సూచించారు. పచ్చి రొట్ట విత్తనాలు వేసుకొన్న రైతులు 40 50రోజుల మధ్యలో పొలంలోనే కలియ దున్నుకోవాలని చెప్పారు. డిపార్ట్మెంట్ అఫ్ అగ్రికల్చర్ సిబ్బంది చింతపల్లి మండల ఇంచార్జ్ కొర్ర మోహన్ మాట్లాడుతూ రైతులు వేసుకొనే విత్తనాలు నాణ్యమైన విత్తనం మాత్రమే ఎంపిక చేసుకొని బీజామృతం తో విత్తన శుద్ధి చేసుకొని వేసుకొంటే విత్తనం లో ఉండే చీడ పీడల వంటివి ముందుగానే అరికట్టవచ్చని తద్వారా విత్తనాలు మొలక శాతం పెరుగుతుందనీ రైతులకు వివరించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

- ప్రజాదర్బార్‌లో మాజీ మంత్రి, రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, జూలై 17, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రంలో తన క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి,జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించడమే కాకుండా ఏజెన్సీ నలు మూలల నుంచి వివిధ ప్రాంతాల నుంచి గిరిజనులు హాజరై సమస్యలతో కూడిన వినతి పత్రాలను చైర్మన్ శ్రావణ్ కుమార్ అందజేస్తూ సమస్యలను పరిష్కరించాలంటూ విజ్ఞాప్తులు చేసారు. వినతులు ఇవ్వడానికి వచ్చిన గిరిజనులతో క్యాంపు కార్యాలయం ప్రజలతో కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే వేదిక గా ప్రజా దర్బార్ ఉపయోగపడాలని "ప్రజా దర్బార్" కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని అయన అన్నారు. ప్రజలు అనేక సమస్యలతో వస్తున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఉందని ఆ దిశగా ముందుకు వెళ్తామని అయన అన్నారు. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలో జరుగుతుందని ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ప్రజా దర్బార్ లో హుకుంపేట మండలం జీ. వసంత రాణి తమ యొక్క భూమిని కోర్టులో ఉన్న అక్రమంగా వేరే వారు వచ్చి పొలం పనులు చేస్తున్నారని ఈ సమస్యను సబ్ కలెక్టర్‌తో మాట్లాడి తమ భూమి తమకే వచ్చేటట్టు న్యాయం చేయాలని చైర్మన్ కోరారు. మాజీ మంత్రి వెంటనే సబ్ కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మడగడ పంచాయతీ ఆటో యూనియన్ ప్రతినిధులు వ్యూ పాయింట్ లో పార్కింగ్ సమస్య ఉందని చెప్పగా వెంటనే స్పందించి డీఎస్పీతో మాట్లాడి సమస్యను పరిష్కారం చెయ్యాలని అయన కోరారు. గుంట సీమ తడ్డా గ్రామంకు తారు రోడ్డు మంజూరు కాగా అక్కడ అటవీ శాఖ అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. పాంగీ కోటిబాబు తన యొక్క ఇంటికి కరెంట్ మీటర్ ఇప్పించాలని కోరారు. అలాగే రోడ్లు, మంచినీటి సమస్యపై అనేకమంది వినతి పత్రాలను స్వీకరించి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి నిధులు కేటాయించి పరిష్కరించే మార్గం చూస్తానని ఈ సందర్భంగా ప్రజా దర్బార్లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రజలను హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్టేట్ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగీ పాండురంగస్వామి, మాజీ సర్పంచ్ వాసుదేవ్, మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న, పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మాజీ సర్పంచ్ రామ లింగం, యూనిట్ ఇంచార్జి లు మురళి, లైకాన్ కిషోర్ కళావతి, టిడిపి నాయకులు అచ్చిబాబు,జగదీష్ బాబురావు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్కు దరఖాస్తుల ఆహ్వానం

**పాడేరు, జూలై 17, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025=2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకులను రెన్యువల్ చేసేందుకు దరఖాస్తుల ను స్వీకరించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జేడీ సిఈ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలో డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను మాత్రమే రెన్యువల్ నిర్వహించనున్నామనీ ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. 2024-2025 విద్యా సంవత్సరానికి పనిచేసిన ఒప్పంద అధ్యాపకులు మాత్రమే దీనికి అర్హులనిఅయన అన్నారు. అర్హులైన అధ్యాపకులు ఈ నెల 20 వ తేదీ లోగా వారి వారి కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. కళాశాలకు అందిన దరఖాస్తులను పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు 22 వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అందజేయాలని అయన సూచించారు. రెన్యువల్ కొరకు జిల్లా సెలక్షన్ కమిటీ సమక్షంలో 23 వ తేదీ న కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ డా.చిట్టి అబ్బాయి పేర్కొన్నారు. రెన్యువల్ అయిన అధ్యాపకులు ఈ నెల 25న అగ్రిమెంట్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## రైతుల అభివృద్ధికి మేధో మధనం చేయండి

- *సుస్థిరమైన వ్యవసాయ అభివృద్ధిని విస్తరించాలి*
- *వ్యవసాయానుబంం ధరంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించాలి*
- *ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్*

**అరకు రూరల్, జూలై 17, ప్రభాతవార్త**



రైతుల అభివృద్ధికి మేధో మధనం చేయాలని ఏజెన్సీలో సుస్థిరమైన వ్యవసాయ అభివృద్ధిని సాధించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్ ఎస్ రావత్ అన్నారు. వ్యవసాయనుబంధ రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించాలని తెలిపారు. గురువారం పద్మాపురం గార్డెన్ లో వ్యవసాయం,ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ,డి ఆర్.డి. ఏ, మార్కెటింగ్ శాఖ, కాఫీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల లో ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి చెప్పారు. ఏజెన్సీలో దేశంలో ఎక్కడలేని వనరులు ఉన్నాయని చెప్పారు. గిరిజనుల జీవనోదులు మెరుగు పరచాలని అన్నారు. పండ్ల తోటలను మరింత విస్తరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రైతులకు పంటల బీమా సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఏజెన్సీలో సాగు చేస్తున్న వరి, రాగులు, రాజ్మా, ఇతర చిరు ధాన్యాల పంటల విస్తీర్ణం పై ఆరాతీశారు. జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య గురించి ఆరాతీశారు. ఎన్ని మహిళా సంఘాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు రైతులకు పంట రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ, రంపచోడవరం చింతూరు ఐటిడిఏ పి.వోలు కె.సింహాచలం, అపూర్వభరత్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు డిఏఓ ఎస్.బి.ఎస్ నంద్,డి హెచ్ ఓ ఏ. రమేష్ కుమార్ రావు, డిఆర్డిఏ పిడి వి.మురళి, జిల్లా సెరికల్చర్ అధికారి కె. అప్పారావు, ఎల్ డి ఎం మాతు నాయుడు, పి.ఎంయు పి. ఓ రాంగోపాల్, స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డ్ అధికారి బి.కళ్యాణి ,కాఫీ బోర్డ్ అధికారి రమేష్, పలువురు ఎఫ్ పి.వోల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

గరుగుబిల్లి, జూలై 17,ప్రభాతవార్త: గరుగుబిల్లి మండల పరిధిలో గురువారం సుంకి గ్రామంలో డంపింగ్ యార్డ్ కేంద్రాన్ని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో పారిశుధ్యం చక్కగా ఉండేటట్లు ఆచరించాలని ప్రజలకు తెలిపారు.



పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు అలాగే సుంకి గ్రామంలో నిర్వాసితుల సమస్యలు గురించి సర్పంచ్‌తో పాటు పలు గ్రామాల పెద్దలు తెలిపారు. శిథిల స్థితిలో ఉన్న ఇళ్లను పరిశీలించి వారి కోరిక మేరకు మీరు తులసి రావే నాయుడు వలసలు కేటాయించిన ఇండ్ల స్థలాలకు వెళ్లాలని తెలిపారు. అందుకు నిర్వాసితులు స్పందించి ముఖ్యంగా నీరు విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తే మేము తప్పనిసరిగా ఆ ప్రాంతానికి తరలి వెళ్తామని కలెక్టర్‌కు తెలిపారు. గ్రామంలో అన్ని వీధుల్లో పారిశుద్ధం పరిశుభ్రత పాటించి ప్రజలందరూ అవగాహనతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. అందరూ వేడినీళ్ల త్రాగాలని సూచించారు. ఎంపీడీవో జి.పైడితల్లి. పాము బాల, ఈఓపీఆర్‌డి ఎల్.గోపాలరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ గౌరీ శంకర్రావు, ఏపీఎంపి అప్పలనాయుడు, వైద్యాధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇ పార్కు కోసం నిరుద్యోగ యువత పోరాటం

శృంగవరపుకోట, జూలై 17,ప్రభాతవార్త: మండలంలోని బొడ్డవర ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలని నిరుద్యోగ యువత ఉద్యమం ప్రారంభించారు. ఈ మేరకు గురువారం మండలంలోని కిల్తంపాలెం జిందాల్ సంస్థ కార్యాలయం వద్ద ఎస్.కోట చైతన్య, వివేకానంద, పుణ్యగిరి తదితర కళాశాలకు చెందిన విద్యార్థులు నినాదాలు చేశారు. గ్రామీణ యువతకు స్థానికంగా జీవనోపాధి కల్పించడానికి ఎంఎస్ఎంఈ పార్క్ అనివార్యమన్నారు. ఉన్నత విద్య పొందిన తర్వాత కూడా ఉద్యోగం కోసం వలస వెళ్తున్న యువతకు ఇది ఒక మార్గదర్శక ఉద్యమమని ఈప్రాంతం రహదారుల వలయమని మౌలిక వసతుల దృష్టి కోణంలో కూడా పరిశ్రమలకు అనుకూలంగా ఉందని తెలిపారు.స్థానిక నాయకత్వానికి పిలుపు ప్రజల ఆకాంక్షలను నిజం చేయాలంటే ప్రజాప్రతినిధులు నాయకులు అండగా నిలవాలని తెలిపారు. పార్టీ యువత విభాగం కార్యకర్తలు ఈఉద్యమానికి సంఫీభావం తెలిపారు.



## గరివిడి 'అవంతీస్'లో ఎంసిఏ కోర్సు



గరివిడి, జూలై 17, ప్రభాతవార్త: గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఎం సి ఏ కోర్స్ ప్రవేశ పెట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఈ కోర్స్ విద్యార్థుల కు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎంసీఏ కోర్సుకి సంభందించి అఖిల భారత సాంకేతిక విద్యామండలి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆమోదం లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కోర్సులో జాయిన్ అవ్వాలని ఆయన కోరారు. నూతన కోర్స్ విధివిధానాలను వెల్లడించారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

చీపురుపల్లి, జూలై 17,ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత ఖరీఫ్ పంటలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై గురువారం చీపురుపల్లి మండలం ప్రధాన కేంద్రంతో పాటు అలజంగి రైతు సేవా కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ భారతి నారుమడి యాజమాన్యం మొక్కజొన్న పంటలో ఎరువుల యాజమాన్యం సంరక్షణ గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్.సూర్య కుమారి, జిల్లా వనరుల కేంద్రం, విజయనగరం వ్యవసాయ అధికారిణి కె.గోవిందమ్మ, వ్యవసాయ అధికారిణి పి.నిర్మల, ఏఈఓలు టి.వాసుబాబు, డి.ప్రసన్న, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం ఒంటరి పోరాటం : ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, జూలై 17,ప్రభాతవార్త: మండలంలోని బొడ్డవర ప్రాంతంలో జిందాల్ పరిశ్రమ ఏర్పాటు కోసం 18ఏళ్ళు నిరీక్షించాం. భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతునే ఉన్నాం.కానీ జిందాల్ యాజమాన్యం ఇప్పటి వరకు స్పందించకపోవడం సమస్యలను పరిష్కారించకపోవడం దారుణమని ఇక ఉపేక్షించేది లేదని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూనిర్వాసితుల సమస్యలను పరిష్కారించాలని స్థానిక అధికార ఎమ్మెల్యేతో పాటు మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్టీ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ స్పందించడం లేదన్నారు. ఎప్పటి నుంచో ఉన్న భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వాళ్ళు చేస్తున్న న్యాయ పోరాటానికి మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పోలమాంబ ఆలయానికి నూతన ఇఒ

మక్కువ, జూలై 17,ప్రభాతవార్త: శంబర పోలమాంబ అమ్మవారి దేవాలయంకు నూతన కార్యనిర్వహణాధికారిగా బి.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు తీసుకోవడం జరిగినది. ఈయన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, చీపురుపల్లి నుండి బదిలీపై పోలమాంబ కార్యనిర్వాహక అధికారిగా రావడం జరిగినది. ఇంతవరకు కార్యనిర్వాహక అధికారిగా కొనసాగుతున్న వివి సూర్యనారాయణ శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించారు.



## ఎరువుల కోసం అన్నదాతల ఎదురుచూపు !

దత్తిరాజేరు, జూలై 17,ప్రభాతవార్త: రైతే రాజు రైతే దేశానికి వెన్నెముక, రైతు లేనిదే రాజ్యాలు, ప్రభుత్వాలు ఉండవని గొప్పలు తప్ప రైతులను పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని వైసిపి జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ మహదేవ్ ఫణీంద్ర నివాసంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. జూలై నెల పూర్తి కావస్తున్న ఇంతవరకు రైతులకు జిల్లాకు గాని మండల రైతు సేవా కేంద్రానికి గాని ఎక్కడ ఎరువులు రాలేదని కొన్ని ప్రాంతాలలో. ఉబాలు నాట్లు వేసి 15 రోజులు కావస్తున్న ఎరువులు కోసం అన్నదాతలు ఎదురుచూసి నిరాశ చెందుతున్నారన్నారు జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బమ్మిడి అప్పలనాయుడు వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ సర్పంచ్ రంభ చంద్రశేఖర్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సారారహిత గ్రామాల గుర్తింపు : సిఐ శ్రీనివాస్

కురుపాం,జూలై 17,ప్రభాతవార్త: కురుపాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నవోదయ 2.0 భాగంగా రెండు గ్రామాలను సారా రహిత గ్రామాలుగా ప్రకటించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కురుపాంలో గల రెల్లి వీధి జిఎం వలస మండలం చిన్న బుడ్డిడి గ్రామాలలో గ్రామ కమిటీల సహకారంతో సారా రహిత గ్రామాలుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. గతంలో ఈ గ్రామాలలో సారా అమ్మకాలు చేసిన వారిపై పలు కేసులు నమోదు చేసి తహసిల్దార్ ఎదుట హాజరు పరిచి జరిమానాలు విధించడం జరిగిందని దీంతో గ్రామ కమిటీలు ఏర్పడి వీరిచే నాటు సారా అమ్మకాలు లేకుండా సారారహిత గ్రామాలుగా గుర్తించి ప్రకటించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దత్తత అధికారి నరేంద్ర కుమార్, గజపతినగరం కురుపాం ఎస్సైలు, వీఆర్వోలు ఆయా గ్రామాల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.



## 'పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత'



బొబ్బిలి, జూలై 17,ప్రభాతవార్త: హుదా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, బొబ్బిలి ఆధ్వర్యంలో, స్థానిక ఉప ఖజానా (సబ్ ట్రెజరీ) కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. గురువారం స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయం ముందు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ రాంబార్కి శరత్‌బాబు, ఉప ఖజానా అధికారి పి.వి పద్మనాభం హుదా కమిటీ అధ్యక్షులు రఫీ, జామియా మసీదు కమిటీ అధ్యక్షులు బాషా, హుదా సభ్యులు జాఫర్, బాబ్జి, జావెద్ బాషా, జి.యమ్. ఖాన్, మదీనా, రమణమ్మ, సుజాత పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ప్రభుత్వ విప్ జగదీశ్వరి పరామర్శ

కురుపాం, జూలై 17,ప్రభాతవార్త: గుమ్మలక్ష్మీపురం మండలం, దిగువమండ గ్రామ సర్పంచ్ హైమావతి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పరామర్శించారు. గురువారం హైమావతి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని మరల పార్టీ కార్యక్రమాల్లో ఎప్పటిలాగే చురుగ్గా పాల్గొనాలని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## గిరిజన పిల్లల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి : మంత్రి సంధ్యారాణి

సాలూరు, జూలై 17,ప్రభాతవార్త: గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పిల్లల సంక్షేమం గురించి ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. గురువారం ఉదయం మంత్రి క్యాంప్ కార్యాలయంలో అధికారులు పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు కేవలం కాగితాలకు పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా అనుభూతి కలిగేటట్లు చేయాలని సూచించారు. అలాగే గ్రామప్రాంతాల అభివృద్ధికి ప్రతి అధికారి సమయపాలన పాటించాలన్నారు. అంతేకాకుండా గిరిజనుల సంక్షేమం, మహిళల భద్రత, పిల్లల భవిష్యత్తు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశాలను దిశా నిర్దేశం చేశారు. అందరూ కలసి పనిచేస్తేనే నియోజకవర్గం రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి క్రిస్టల్ క్లియర్‌గా చెప్పారు. ఇంచార్జ్ కమీషనర్ ప్రసాద్, ఎంపీడీఓ పార్వతి, నిమ్మాది చిట్టి,ముఖి సూర్యనారాయణ ఇంకా అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## 'మోడీ సారథ్యంలో దేశంలో సుపరిపాలన'

గజపతినగరం, జూలై 17,ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేటికోటి భాస్కరరావు అన్నారు. నరేంద్ర మోడీ ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్రంలో 'సుపరిపాలన' పేరిట ఇంటింటి ప్రచార కార్యక్రమాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా గురువారం మండలంలోని జిన్నాం, లింగాలవలస, గజపతినగరం గ్రామాల్లో ఆ పార్టీ నాయలు ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి కేంద్రంలోని తమ ప్రభుత్వం దేశ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పి.గౌరీ, మాజీ మండల అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు, మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కే.తవుడు, నల్లి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## 'మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి'

నెల్లిమర్ల, జూలై 17,ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఖరీఫ్ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై మండలంలోని సీతారామునిపేట రైతు సేవా కేంద్రాల పరిధిలో గల రైతులకు ఆ గ్రామ సచివాలయంలో గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ కే.భారతి ఈ కార్యక్రమంలో రైతులకు నారుమడి యాజమాన్యం, వరి పంటలో సమగ్ర సస్యరక్షణ గురించి వివరించారు. మండల వ్యవసాధికారిణి పి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువులు ఆవశ్యకత, నవధాన్యాలు భూమికి చేసే మేలుని గురించి వివరించారు. పంటల బీమా కింద వరి పంట ఎకరానికి 200 రూపాయలు ఆగస్టు 15వ తేదీ లోపు సిఎస్‌సి ద్వారా చెల్లింపు చేయాలని సూచించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి కె.గోవిందమ్మ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా 24 గంటల ముందు సుడోమోనాస్ 8 గ్రాములు లేక కార్బన్డిజం 1 గ్రాము కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి విధిగా చేసుకోవాలని సూచించారు. గ్రామ మాజీ సర్పంచ్ రాంబారికి రామారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి పి శ్రీలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ కే. బంగార్రాజు వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.నాగరాజు బి.రమేష్, కారుకొండ శ్యామ్‌కుమార్ యాదవ్, జి.ఉమామహేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.రూప, రైతులు పాల్గొన్నారు.




## శరవేగంగా శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణం
### -ఆధ్యాత్మిక కేంద్రంగా సంతబొమ్మాళి
### -నిర్మాణంలో భాగస్వాములు కావాలని కమిటీ పిలుపు

సంతబొమ్మాళి, జూలై 17,ప్రభాతవార్త: మండలకేంద్రం సంతబొమ్మాళిలో శ్రీసూర్యనారాయణ స్వామి దేవాలయం నిర్మాణం దాతలు సహకారంతో శర వేగంగా జరుగుతుంది. స్థానిక గోదావరి పోలమ్మ, పంచముఖాంజనేయ స్వామి ఆలయాల ప్రాంగణంలో ఆదిత్యుని ఆలయం నిర్మాణానికి గ్రామస్తులు సంకల్పించారు. ఈ మేరకు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మార్చి 31న ఆలయం నిర్మాణానికి భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భగస్వాములు కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. అలాగే ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దుతానని మంత్రి అప్పట్లో ప్రకటించారు. ఇదిలా ఉండగా ఆలయం నిర్మాణానికి కొంతమంది యువత శ్రీ సూర్య మారుతీ సేవా సంఘంగా ఏర్పడి రిజిస్ట్రేషన్ కూడా చేయించారు. ఆలయం నిర్మాణానికి దాదాపు 50నుంచి 60లక్షలు ఎస్టిమేట్స్ వ్యయంతో రంగలోకి దిగిన కమిటీకి పలువురు దాతలు నుంచి ఇప్పటివరకు 6 లక్షలు రూపాయలు వరకు వస్తూ, ధన రూపంలో సమకూరాయి. అయితే నిర్మాణం పనులు దాదాపు 13లక్షలు పైబడి జరిగాయని కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ అధ్యక్షులు పప్పు రాజు మాట్లాడుతూ అరసవిల్లి క్షేత్రం అనుసరించేలా ఆలయం నిర్మాణం చేయడానికి సంకల్పించమన్నారు. అయితే ఇప్పటివరకు 10శాతం నిధులు విరాళంగా వచ్చాయని, ఇంకా దాతలు (భక్తులు) ముందుకొచ్చి పెద్ద మనసు తో ఆలయం నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.



## పరిశోధనకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక పురస్కారం



మక్కువ,జూలై 17,ప్రభాతవార్త: 2025 జూలై 16న నిర్వహించిన 97వ ఐసీఏఆర్ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా, ఐసీఏఆర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ వ్యవసాయ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డా. పాపారావు వైకుంఠపును, రాష్ట్రీయ కృషి విజ్ఞాన్ పురస్కార్ (ఆర్కే విపి )2025తో వ్యవసాయం, వ్యవసాయ విద్య, విస్తరణ మరియు అనుబంధ శాస్త్రాలలో అద్భుతమైన అంతరశాఖల బృంద పరిశోధన విభాగంలో సత్కరించారు. జాతీయ స్థాయి గౌరవాన్ని వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రదానం చేయగా, ఇది డా.పాపారావు మరియు ఆయన బృందం భారత వ్యవసాయ రంగ అభివృద్ధిలో చేసిన సహకారాత్మక, ప్రభావవంతమైన పరిశోధనకు గుర్తింపుగా లభించింది.మంత్రి శశివరాజ్ సింగ్ చౌహాన్ జీ న్యూఢిల్లీ లోని ఐసీఏఆర్ కార్యాలయంలో జరిగిన వేడుకలో అందజేశారు.డా. పాపారావు, తమ బృంద సభ్యులు మరియు మార్గదర్శకులకు ధన్యవాదాలు తెలుపుతూ, తాను నిర్వహించే రైతు కేంద్రిత, వినూత్న వ్యవసాయ పరిశోధన పట్ల ఉన్న నిబద్ధతను మరింత బలపరుస్తుందని తెలిపారు.

## 'శిక్షణా కార్యక్రమాన్ని బిఎల్‌ఓలు సద్వినియోగం చేసుకోవాలి'

నెల్లిమర్ల, జూలై 17,ప్రభాతవార్త: శిక్షణ కార్యక్రమాలను బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ) సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దారు కే.శ్రీకాంత్ సూచించారు. స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐదు రోజులపాటు జరిగిన బిఎల్ఓల శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారికి డిప్యూటీ తహసిల్దార్ వివిఆర్ జగన్నాధరావు పరీక్ష నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ జగన్నాధరావు, సీనియర్ అసిస్టెంట్ సత్తిబాబు, సిబ్బంది భాస్కరరావు, మహేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'బయో గ్రామాల లక్ష్యంగా ప్రకృతి వ్యవసాయం సాగాలి'

గరుగుబిల్లి,జూలై 17,ప్రభాతవార్త: తోటపల్లిలోని జట్టు ట్రస్ట్ కార్యాలయంలో ఈరోజు ఉత్తరాంధ్ర రీజినల్ టెక్నికల్ ఆఫీసర్ జి.హేమసుందర్ మరియు డి.పి.ఎం. ఎ.పి.సి.ఎన్.ఎఫ్. శ్రావణ్ కుమార్ డాక్టర్ పారి నాయుడుతో ప్రకృతి వ్యవసాయ విస్తరణపై చర్చించారు. డాక్టర్ పారి నాయుడు ప్రకృతి వ్యవసాయ విస్తరణకు చాలా అవకాశాలు ఉన్న ప్రాంతం మరియు నీతి అయోగ్ వారు మన రాష్ట్రంలో పార్వతీపురం మన్యం జిల్లాను ఆస్పిరేషన్ జిల్లాగా గుర్తించినందున జిల్లా మొత్తం పూర్తి స్థాయిలో 100 ప్రకృతి వ్యవసాయం అమలు చేయాలని ఇందుకు ఉమ్మడి భాగస్వామ్యంతో పని చేయాలని అన్నారు. రీజినల్ టెక్నికల్ ఆఫీసర్ జి.హేమసుందర్ బడి నుండి పొలంబడికి సిలబస్ కన్సల్టెంట్ టీ.శివాజీ, రైతు సాధికార సంస్థ గుంటూరు నుండి వచ్చిన ప్రాజెక్టు మేనేజర్ మన్మోహన్, ఎన్ఎఫ్ఎ భానుమతి మరియు కురుపాం మండలం హెల్త్ అండ్ న్యూట్రి షన్ ఎన్ఎఫ్ఎఫ్ ఝాన్సీ రాణి, ఎస్ఐఎఫ్ఎఫ్ రీసెర్చ్ ఫెలో ఎం.దేవిక పాల్గొన్నారు.



## రోడ్డుప్రమాదంలో ఒకరి మృతి

బొబ్బిలి, జూలై 17,ప్రభాతవార్త: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. బొబ్బిలి పోలీసులు అందించిన వివరాలు ప్రకారం బుధవారం రాత్రి 8:45 నిమిషాలకు గ్రోత్ సెంటర్ బెర్రీ కంపెనీలో పనిచేస్తున్న వంగపండు సత్యనారాయణ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనక నుంచి 12 చక్రాల లారీ ఢీకొనడంతో రెండవ టైరు క్రింద సత్యనారాయణ(35) పడిపోవడంతో తన రెండు కాళ్లు, వృషణాలు పూర్తిగా గాయాలపాలయ్యారు. వెనుక నుంచి వస్తున్న తోటి వర్కర్లు చూసి పోలీసులు సమాచారం అందించారు. కొన ఊపిరితో ఉన్న సత్యనారాయణ ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విశాఖ రిఫర్ చేశారు. అంబులెన్స్‌లో వెళ్తుండగా మార్గమధ్యంలో సత్యనారాయణ తీసుకొచ్చారు. ఈయన భార్య నాగమణి ఒకటిన్నర సంవత్సరాల క్రితం చనిపోయింది. లారీ డ్రైవర్‌ను అదుపులోనికి తీసుకొని లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# విజయనగరం వార్త
## పార్వతీపురం మన్యం

## 'కూటమి' ప్రభుత్వంతోనే సుపరిపాలన
### - ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల, జూలై 17,ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని గరికపేట గ్రామాల్లో గురువారం నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలకు బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని అన్ని వీధుల్లో రవి శేఖర్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నాయకులు చింతపల్లి సత్యనారాయణ, శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైల్వేగేటు సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి : ఎంపీ తనుజారాణి

పార్వతీపురం, జూలై 17,ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో బెలగాం వద్ద రైల్వే లెవెల్ క్రాసింగ్ గేటు సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని వైసిపి ఎంపీ తనుజారాణి అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే జోగారావు ఇంటి వద్ద ఆమెను కలిసి బాలగడప గ్రామ నాయకులు గేటు సమస్యపై వినతి పత్రాన్ని అందించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు సైతం సకాలంలో విద్యాసంస్థలకు చేరలేకపోతున్నారని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అండర్ బ్రిడ్జి నిర్మాణం మంజూరు చేయాలని ఎంపీని కోరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బెలగాం రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి మంజూరు చేయించి ఈప్రాంత ప్రజల ప్రయాణ కష్టాల నుండి విముక్తి కలిగించాలని ఎంపీని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సర్పంచ్ ప్రతినిధి పండు, వైస్ సర్పంచ్ వర్రి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుతోనే సుపరిపాలన : చింతల



రామభద్రపురం, జూలై 17,ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం రామభద్రపురంలో కానిమెరక వీధిలో ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సన్నర కాలంలో చేసిన పనులు వివరించారు.

## కోటబొమ్మాళిలో 'ఇంటింటికీ తెలుగుదేశం'

కోటబొమ్మాళి, జూలై 17,ప్రభాతవార్త: స్థానిక మండల కేంద్రంలో 1,2 వార్డుల్లో స్థానిక టిడిపి నేతలు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందించిన సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి వివరించారు. అలాగే సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ సర్పంచ్ బోయిన శారదమ్మ, తదిరతులు పాల్గొన్నారు.



## క్లస్టర్, బూత్ ఇన్‌చార్జిలతో ఎమ్మెల్యే సమీక్ష

పార్వతీపురం, పభాతవార్త: నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాల ఇన్‌చార్జ్, క్లస్టర్లతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగుతోందని, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి లభిస్తోందని, స్పష్టం చేశారు


**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్**
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే స్పాన్సర్ చేయబడిన ప్రభుత్వ సంస్థ)
కొత్త అగ్రహారం బ్రాంచ్, రీజనల్ కార్యాలయం, విజయనగరం

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)**

HL-73158093017 & PL73194631248

1) శ్రీమతి బగ్గం సూర్యకళ, భర్త : కిరణ్‌కుమార్, R/o ఫ్లాట్ నెం.164, డి నెం.1-158-164, అలకనంద కాలనీ, S.B.I.L.C, ATM లేన్, కంటోన్మెంట్, విజయనగరం-535003 (దరఖాస్తుదారు)
2) శ్రీ. బగ్గం కిరణ్ కుమార్, తండ్రి : రామరాజు, R/o ఫ్లాట్ నెం.164, డి నెం.1-158-164, అలకనంద కాలనీ, S.B.I.L.C, ATM లేన్, కంటోన్మెంట్, విజయనగరం-535003 (సహ-దరఖాస్తుదారు)

**విషయము : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్), కొత్త అగ్రహారం బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సర్ఫేసి యాక్ట్ 2002 క్రింద శ్రీమతి బగ్గం సూర్యకళ గారికి చెందిన ఆస్తి విక్రయించుట**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్), కొత్త అగ్రహారం బ్రాంచ్, రీజనల్ కార్యాయలం, విజయనగరం వారికి మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం తేది.03.04.2024 న డిమాండ్ నోటీసును జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6/8తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరాస్తిని తేది.18.03.2025 న స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్), కొత్త అగ్రహారం బ్రాంచ్ వారు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం కొరకు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంక్కు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్ చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం పై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

**షెడ్యూల్ ఆస్తి వివరములు**

షెడ్యూల్ "సి" 1వ షెడ్యూల్ : విజయనగరం జిల్లా, విజయనగరం వెస్ట్ ఎస్ఆర్ఓ యొక్క విజయనగరం మున్సిపాలిటీ యొక్క పరిధి, ప్రస్తుతం కసపాక, పైడిమాంబ కాలనీ, ఫ్లాట్ నెంలు.31 మరియు 32 వద్ద సర్వే నెం.5/12,13,14,37 భాగములు నందు విస్తీర్ణం 533.33 చ॥గ॥లులోని (445.84 చ॥మీ॥లు) అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా అనగా 27 చ॥గ॥లు. కొలతలు, విస్తీర్ణం మరియు హద్దులు దిగువ తెలుపబడినవి : సేల్ డీడ్ ప్రకారం భౌతిక ధృవీకరణ ప్రకారం : ఫ్లాట్ నెం.31 యొక్క కొలతలు : తూర్పు నుండి పడమర : 40 అ॥లు (12.20 మీటర్లు) మరియు ఉత్తరం నుండి దక్షిణం : 60 అ॥లు (18.30 మీటర్లు). విస్తీర్ణం : 266.66 చ॥గ॥లు (222.92 చ॥మీ॥లు). ఫ్లాట్ నెం.32 యొక్క కొలతలు : తూర్పు నుండి పడమర : 40 అ॥లు (12.20 మీటర్లు) మరియు ఉత్తరం నుండి దక్షిణం : 60 అ॥లు (18.30 మీటర్లు).

పైన చెప్పబడిన రెండు ప్లాట్లు యొక్క మొత్తం విస్తీర్ణం 533.33 చ॥గ॥లు ఖాళీ స్థలంలోని మొత్తం హద్దులు దిగువ తెలుపబడినవి : తూర్పు : ఫ్లాట్ నెం.33, ఉత్తరం : ఫ్లాట్ నెం.23 మరియు 24 ఖాళీ స్థలం, పడమర : ఫ్లాట్ నెం.30, దక్షిణం : లే-అవుట్ రోడ్డు.

ఈ 'సి' షెడ్యూల్ ఆస్తిలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 27 చ॥గ॥లులోని స్థలం.

2వ షెడ్యూల్: పైన చెప్పబడిన 'సి' షెడ్యూల్ స్థలం నందు "లక్ష్మీ నివాసం-6" అను పేరుతో నిర్మించబడిన భవనం మొదటి అంతస్తులోని ఫ్లింత్ ఏరియా 940 చ॥అ॥లుతో (అన్ని కామన్ ఏరియాలతో కలిపి) + 60 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో ఆర్.సి.సి స్లాబ్ భవనంలోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.204 తో కలదు. సేల్ డీడ్ యొక్క భౌతిక ధృవీకరణ ప్రకారం మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.204 యొక్క హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.203, దక్షిణం : ఓపెన్ టు స్కై.

తేది : 08.07.2025 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం : విజయనగరం — ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, విజయనగరం రీజనల్ కార్యాలయం



**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**
e-Proc.NIT No.1269/17/E/TO/2025-26, Dt.16-07-2025
Road Pavement, Pipeline and Interconnection, Gravel Road, Engaging of Breaker and filling with gravel Laying of Wet mix etc., under NCAP & General funds.
Est Cost Rs. 68.43 Lakhs

| | | |
|---|---|---|
| Download start date & time | Dt.18-07-2025 from 3.30 P.M. | Dt.18-07-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.28-07-2025 upto 3.30 P.M. | Dt.02-08-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.28-07-2025 upto 4.00 P.M. | Dt.02-08-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.28-07-2025 after 4.30 P.M. | Dt.02-08-2025 after 4.30 P.M. |

Contact Nos. 9849908295, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in
COMMISSIONER

# ఉమెన్స్ ప్రో గోల్ఫ్‌లో ఆధిక్యంలో అమన్‌దీప్



**న్యూఢిల్లీ:** ఉమెన్స్ ప్రో గోల్ఫ్ టూర్‌లో తనకు వరుస విజయాలను అందించిన ఫామ్‌లోకి నెమ్మదిగా తిరిగి వస్తున్న అమన్‌దీప్ డ్రాల్ మొదటి రౌండ్‌ల రెండు షాట్‌ల ఆధిక్యాన్ని సాధించింది. క్లోవర్ గ్రీన్స్‌లో జరిగిన హీరో డబ్ల్యూపిజిటి తొమ్మిదవ లెగ్‌లో 16వ మరియు 17వ హోల్స్‌లో అమన్‌దీప్ రెండు చివరి బోగీలను పడగొట్టింది. అయినప్పటికీ ఆమె అనుభవజ్ఞులైన నేహా త్రిపాఠి, సెహెర్ అత్వాల్ కంటే మంచి ఆధిక్యాన్ని కలిగి ఉంది. వారు ఒక్కొక్కరు 71కి 1-అండర్ కార్డ్ చేశారు. మరో ఐదుగురు క్రీడాకారులు విధాత్రి ఉర్స్, అనఘా వెంకటేష్, జాస్మిన్ శేఖర్, స్నేహా సింగ్ మరియు జహ్నవీ వాలియా తలా 72 స్కోరుతో టైడ్ -4వ స్థానంలో నిలిచారు. ఈ సీజన్‌లో ఎనిమిది ప్రారంభాల్లో ఒక విజయం సాధించిన అమన్‌దీప్ 2వదానిలో ఒక బర్డీతో ఏడు రంధ్రాల తర్వాత సమానంగా రాగా, ఆ తర్వాత ఆరోదానిలో బోగీ ద్వారా నిష్క్రమించింది. అయితే ఆ తర్వాత ఆమె ఎనిమిదో నుండి 12వ వరకు నాలుగు బర్డీలతో గొప్ప పరుగును సాధించి వాటిలో ఎనితేదీన ఒక బర్డీని జోడించింది. ఆ సమయంలో ఆమె 5-అండర్‌లో ఉంది. రెండు బోగీలు ఆమె 3-అండర్‌కు జారవిడిచినా ఆధిక్యాన్ని కొనసాగించింది. తొమ్మిది నుండి 12వ రౌండ్ వరకు నేహా నాలుగు బర్డీలతో పాటు, ఒక బర్డీ నాలుగు బోగీలను బాగా ఆడింది. సెహెర్ అత్వాల్ మూడు బోగీలకు వ్యతిరేకంగా నాలుగు బర్డీలు చేసింది. ఆ మూడు బోగీలు 9వ మరియు 12వ హోల్స్ మధ్య వచ్చాయి. నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచిన అమెచ్యూర్ సాన్వి సోము మూడు ఈగల్స్‌లో ఒకటితో సహా 73 రౌండ్లతో టాప్ అమెచ్యూర్‌గా నిలిచింది. ఆమెకు ఒక ఈగిల్, ఒక బర్డీ, రెండు బోగీలు, డబుల్ బోగీ ఉన్నాయి. మరో ఇద్దరు క్రీడాకారిణులు, కరిష్మా గోవింద్, అమెచ్యూర్ ఆయుషి దత్తా కూడా అదే రంధ్రంలో ఈగల్స్ నమోదు చేశారు.

కృతి చౌహాన్ మరియు లావణ్య జాదోన్ 73 పరుగులు సాధించడంతో సాన్వి తొమ్మిదో స్థానంలో నిలిచింది. రిధిమా దిలావరి, గౌరీ కర్హాడే, దుర్గా నిట్టూర్ మరియు అన్వీ దహియా సహా నలుగురు క్రీడాకారిణులు 74 పరుగులు సాధించి 12వ స్థానంలో నిలిచారు.

# జపాన్ ఓపెన్‌లో చిరాగ్, లక్ష్య జోడీ ఔట్

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్-2025లో సాత్విక్, లక్ష్య జోడీ రెండో రౌండ్‌లోనే నిష్క్రమించింది. గురువారం టోక్యోలో జరిగిన జపాన్ ఓపెన్‌లో అగ్రశ్రేణి భారత షట్లర్లు రెండో రౌండ్‌లో ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నారు,లక్ష్యసేన్, సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జంట మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పురు షుల డబుల్స్ ద్వయం సాత్విక్ మరియు చిరాగ్ ఐదవ సీడ్ చైనా ద్వయం చేతిలో ఓటమిపాలయ్యారు. లక్ష్య సేన్ స్వదేశీ ఫేవరెట్ కోడై నరోకా చేతిలో వరుస గేమ్‌లలో (19-21, 11-21) ఓడిపోయారు. మాజీ ప్రపంచ నంబర్ 1 భారత ద్వయం సాత్విక్ చిరాగ్ 44 నిమిషాల్లో చైనా ద్వయం లియాంగ్ కెంగ్ వీ మరియు వాంగ్ చాంగ్ ద్వయంపై వరుస గేమ్‌లలో (22-24, 14-21) పరాజయం చెందారు.

# బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్: 19 మంది సభ్యుల భారత్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** ఇండోనేషియాలోని సోలోలో ఈ నెల 18 నఉండి ప్రారంభం కానున్న 2025 బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు యువ క్రీడాకారిణి తన్వి శర్మ 19 మంది సభ్యుల భారత బృందానికి నాయకత్వం వహించనుంది. ఈ మేరకు భారత్ జట్టును భారత్ బాడ్మింటన్ అసోసియేషన్ ఖరారు చేసింది. గత నెలలో జరిగిన యుఎస్ ఓపెన్ సూపర్ 300 ఫైనల్‌కు అద్భుతమైన పరుగుతో ఖ్యాతిని సంపాదించిన తన్వి శర్మ, 2025 బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి అతిపెద్ద పతక ఆశాకిరణ మవుతుంది. 16 ఏళ్ల శర్మ బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్ 1 స్థానంలో ఉంది. ఈ టోర్నమెంట్ ఖండాంతర ఛాంపియన్‌షిప్‌లు రెండు విభాగాలలో జరుగుతాయి. టీమ్ ఈవెంట్ ఈనెల 18నుండి 22 వరకు, వ్యక్తిగత



పోటీ ఈ నెల 23 నుండి 27 వరకు జరగనుంది. కాగా 1997లో తొలిసారి జరిగిన బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్ నుండి ఇప్పటివరకు మొత్తం తొమ్మిది పతకాలను గెలుచుకుంది. 2012లో పివి సింధు, 2018లో లక్ష్య సేన్ చరిత్రలో ఆసియా జూనియర్ ఛాంపియన్లుగా నిలిచిన ఏకైక ఇద్దరు షట్లర్లుగా ఉన్నారు. భారత్ తరపున పతకాలు సాధించిన ఇతర మహిళల జట్టు 2002లో కాంస్య పతకాన్ని మాత్రమే కాకుండా ఖండాంతర టోర్నమెంట్‌లో దేశానికి తొలి పతకాన్ని కూడా అందించింది, మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ప్రణవ్ చోప్రా-ప్రజక్తా సావంత్ (2009లో కాంస్య), సమీర్ వర్మ (2011లో రజతం), సింధు (2011లో కాంస్య), భారత మిశ్రమ జట్టు (2011లో కాంస్య), సమీర్ వర్మ (2012లో కాంస్య), మరియు లక్ష్య సేన్ (2016లో కాంస్య). సేన్ మరియు సింధు ఒక్కొక్కరు స్వర్ణం మరియు కాంస్య పతకాలతో బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో భారతదేశం యొక్క అత్యంత విజయవంతమైన క్రీడాకారిణులుగా కొనసాగుతున్నారు.



# భారత్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ అర్హత

## ఉజ్బెకిస్థాన్‌పై 3-2 తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** భారత బాలుర అండర్ 17 వాలీబాల్ జట్టు ప్రపంచ ఛాంపియన్‌షిప్ అర్హత సాధించింది. థాయ్‌లాండ్‌లోని రాట్చబురిలో జరిగిన ఆసియా వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో సెమీఫైనల్‌కు చేరుకోవడం ద్వారా భారత బాలుర వాలీబాల్ జట్టు తొలిసారిగా ప్రపంచ అండర్ 17, ఛాంపియన్‌షిప్‌కు తన స్థానాన్ని బుక్ చేసుకుంది. వర్గీకరణ రౌండ్ ఓపెనర్‌లో రజత పతక విజేత ఉజ్బెకిస్తాన్‌పై 3-2 తేడాతో (25-21, 25-16, 19-25, 1825, 15 -13) ఉత్కంఠభరితమైన విజయంతో ఆ జట్టు టోర్నమెంట్‌లో తన అజేయ పరంపరను కొనసాగించింది. మొదటి రెండు సెట్లను గెలిచిన తర్వాత, భారత జట్టు నెమ్మదించడంతో ఉజ్బెకిస్తాన్ జట్టు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్న చేసింది. వారు అద్భుతమైన రీతిలో తిరిగి పోరాడి స్కోరును సమం చేసి వత్తిడి తెచ్చింది. అయితే, భారత జట్టు తిరిగి నిర్ణయాత్మక సెట్‌ను గెలుచుకోవడం ద్వారా నిర్ణయాత్మక విజయాన్ని సాధించి ఉజ్బెకిస్తాన్‌ను సెమీఫైనల్‌కు దూరం చేసింది. దీంతో భారత్ ఇప్పుడు తన గ్రూప్‌లో 6 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది, జపాన్ తర్వాత. గ్రూప్ విజేతను నిర్ణయించడానికి సెమీఫైనల్ మ్యాచ్ కోసం రెండు జట్లు తలపడతాయి.

అంతకుముందు, భారత జట్టు థాయిలాండ్, చైనా మరియు ఆస్ట్రేలియాపై వరుసగా మూడు వరుస సెట్ల విజయాలను నమోదు చేసి పూల్ తిలో అగ్రస్థానంలో నిలిచింది మరియు టోర్నమెంట్‌లో టాప్8లో తన స్థానాన్ని నిర్ధారించడానికి సహాయపడింది.

# టీమిండియా హెడ్ కోచ్‌కు టెండర్

## గంభీర్ వైఫల్యాల టెస్ట్ రిపోర్ట్.. ప్రశ్నార్థకంగా టీమిండియా ప్రదర్శన




**న్యూఢిల్లీ:** శుభ్మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు చారిత్రాత్మక మైదానం లార్డ్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ను సమర్థవంతంగా ఎదుర్కొంది. కానీ ఓటమిపాలైంది. ఈ ఓటమి తర్వాత, భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నాయకత్వంలోని టెస్ట్ క్రికెట్ జట్టు ప్రదర్శన ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో మూడో టెస్ట్‌లో ఓటమితో, ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సిరీస్‌ను కోల్పోయే ప్రమాదం భారత జట్టుపై పొంచి ఉంది. గౌతమ్ గంభీర్ నాయకత్వంలో పరిమిత ఓవర్ల ఫార్మాట్లో భారత్ కొన్ని కీలక విజయాలు సాధించినప్పటికీ, టెస్ట్ ఫార్మాట్లో నిరంతర వైఫల్యాలు అతని కోచింగ్ పదవీకాలంపై ప్రశ్నార్థకంగా మారాయి. ఇంగ్లాండ్‌తో ఈ సిరీస్‌ను భారత్ ఓడిపోతే, బిసిసిఐ గంభీర్ భవిష్యత్తును పునరాలోచించే అవకాశం ఉందనే చర్చ క్రికెట్ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు, గంభీర్ సారథ్యంలో భారత్ మొత్తం 13 టెస్టులు ఆడింది. వాటిలో ఎనిమిది ఓడిపోయింది, నాలుగు మాత్రమే గెలిచింది, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. గంభీర్ హెడ్ కోచ్ గా పగ్గాలు చేపట్టాకా టీమిండియా స్వదేశంలో న్యూజిలాడ్‌తో 0-3 తేడాతో ఓడిపోయింది. ఇది 12 సంవత్సరాల తర్వాత తొలి స్వదేశీ టెస్ట్ సిరీస్ ఓటమి. దీని తర్వాత, ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా భారత్ 1-3 తేడాతో ఓడిపోయింది. ఇంగ్లాండ్‌తో జరిగిన ప్రస్తుత సిరీస్‌లో టీమిండియా లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టును కోల్పోయింది, తరువాత ఎడ్జ్‌బాస్టన్‌లో తిరిగి పుంజుకుని సిరీస్‌ను 1-1తో సమం చేసింది. కానీ మళ్ళీ మూడవ మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. టీమిండియా ఈ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌ను కాపాడుకోవడానికి అగ్ని పరీక్షగా మారింది. భారత్ ఇప్పుడు మాంచెస్టర్లోని ఓల్డ్ ట్రాఫోర్డ్లో నాల్గవ టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ జూలై 23న ప్రారంభమవుతుంది. దీని తర్వాత, సిరీస్‌లోని చివరి, ఐదవ మ్యాచ్ లండన్‌లోని ది ఓవల్ మైదానంలో జరుగుతుంది. భారత్ సిరీస్ గెలవాలంటే, ఈ రెండు మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. ఇక సిరీస్‌ను డ్రా చేసుకోవాలంటే, భారత్ ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంతో పాటు మరొక మ్యాచ్‌ను గెలవాల్సి ఉంటుంది. వీటి అధారంగా టీమిండియా హెడ్ కోచ్ పదవి అధారపడి ఉంటుందని క్రికెట్ బోర్డు వర్గాలు చెబుతున్నాయి.

# డాలర్ X రూపాయి 86.07

## 15 పైసలు క్షీణించిన భారత్ కరెన్సీ




**ముంబై, జూలై 17:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఏకంగా 15 పైసలు క్షీణించాయి. గురువారం నాటి కరెన్సీ ట్రేడింగ్‌లో చివరి నిమిషంలో డాలరుకు రూపాయి 86.07 రూపాయలుగా చెలామణి అయింది. విదేశీ నిధులు ఎక్కువగా విత్‌డ్రాచేయడం, ప్రపంచస్థాయిలో ముడిచమురు ధరలు ఒక్కసారిగా అనిశ్చితి నెలకొనడంతో రూపాయి మరింతగా క్షీణిం చింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాల జోరు కూడా కొంత రూపాయి క్షీణతకు తోడయింది. వీటితో పాటుగా ప్రస్తుతం కొనసాగుతూ వస్తున్న భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాపై చర్చలు కూడా రూపాయి మారకంపై ఒత్తిడిని పెంచాయని ఫోరెక్స్ ట్రేడర్లు చెపుతున్నారు. ఇంటర్‌బాన్యంక్ ఫారిన్ ఎక్చేంజీ వివరాల ప్రకారం చూస్తే డాలరుతో రూపాయి 85.93 వద్ద మారకం జరిగింది. ఒకదశలో అమెరికా డాలర్ 85.80 నుంచి 86.09 మధ్యలో కూడా ట్రేడ్ అయినట్లు తేలింది. చివరిగా 15 పైసలు క్షీణించి ముందురోజు ట్రేడింగ్‌తో పోలిస్తే 86.07వద్ద నిలిచింది. బుధవారం 85.92గా చెలామణి అయింది. ఆసియా కరెన్సీలు కూడా భారీగా క్షీణించాయి.అయితే ఇవేమీ రూపాయికి అంతగా మద్దతు ఇవ్వలేకపోయా యి. 86 స్థాయికి మించి కట్టడిని చేయలేకపోయాయి. ఆర్‌బిఐ త్వరలో విఆర్‌ఆర్‌ఆర్ వేలంపైనా ఈ డాలర్ రూపాయి మారకం విలువల ప్రభావం ఉంటుందని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వయిజర్స్ ఎల్‌ఎల్‌పీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలి పేర్కొన్నారు. ఇక శుక్రవారం అంటే వారాంతంలో డాలరుతో రూపాయి మారకం విలువలు 85.75నుంచి 86.25 మధ్యలో ఉండవచ్చని ఆయన అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం ఇప్పటికే భారత ప్రతినిధి బృందం అమెరికాలో మకాంవేసింది.

నాలుగురోజుల చర్చల పరంగా చూస్తే కొంతమేర ఈవారాంతానికే ముగిసి ఒప్పందం ఖరారు కావచ్చని అంచనా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇటీవల తాము ఇండోనేసియాతో చేసుకున్న ఒప్పందం తరహాలోనే ఉంటుందని వెల్లడించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్‌ముడిచమురు 0.06శాతం క్షీణించి బ్యారెల్‌కు 68.48 డాలర్లుగా కొనసాగింది. డాలరు బలపడటంతో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తమ ఈక్విటీ వాటాలు సుమారు 1858.15 కోట్ల విలువైనవాటిని విక్రయించినట్లు తేలింది.




# అమెరికాలో చైనా ఒఎల్‌ఇడి ఐఫోన్ల బ్యాన్



**చైనా, జూలై 17:** చైనాకు చెందిన బో (బిఒఇ) డిస్‌ప్లే వాడుతున్న ఐఫోన్లపై అమెరికా నిషేధం విధించనున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఇటీవల అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ ప్రాథమిక రూలింగ్‌తో ఈ ప్రచారానికి మరింత బలం పుంజుకొంది. దీంతో చివరికి ఐఫోన్ తయారీదారు ఆపిల్ స్వయంగా ఈ అంశంపై క్లారిటీ ఇవ్వాల్సి వచ్చింది. చైనాకు చెందిన డిస్‌ప్లే తయారీ సంస్థ బో (బిఒఇ) 2021 నుంచి ఐఫోన్‌కు ఓఎల్‌ఈడీ ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. ఈ సంస్థ డిస్‌ప్లే తయారీలో తమ వాణిజ్య రహస్యాలను వినియోగిస్తోందని దక్షి ణ కొరియా దిగ్గజం శామ్‌సంగ్ ఆరోపించింది. ఈ విషయాన్ని అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ (ఐటీసీ) ముందు ఉంచింది. ఈసందర్భంగా ఐటీసీ, శామ్‌సంగ్ వాదనకు మద్దతు ఇచ్చిం ది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టెక్నాలజీని వాడకుండా బో సంస్థపై ఆదేశాలు జారీ చేసింది. శామ్‌సంగ్ రహస్య టెక్నాలజీని అక్రమంగా వినియోగించి తయారుచేసిన ఓఎల్‌ఈడీ స్క్రీన్‌లను బో, దాని అనుబంధ సంస్థలు వాణిజ్య నిబంధన లకు విరుద్ధంగా అమెరికాలో విక్రయించాలని చూశాయని పేర్కొంది.

ఈ నేపథ్యంలో ఈ ప్యానెల్స్‌ను అమెరికాకు షిప్పింగ్ చేయకుండా నిషేధం విధించింది. దీంతోపాటు.. ఇప్పటికే ఉండిపోయిన స్టాక్‌ను కూడా విక్రయించ కూడదని తేల్చి చెప్పింది. ఆపిల్‌కు ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు బో కూడా ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. వీటిని ఐఫోన్ 15, 16లో వాడుతున్నారు. 17లో కూడా వినియోగించే అవకాశం ఉంది. దీంతో వీటిని వాడిన ఫోన్లపై నిషేధం ఉంటుందనే ప్రచారం జరిగింది. దీనిపై ఆపిల్ స్పందించింది. ఈ కేసులో ఆపిల్ భాగం కాదు. మా ఉత్పత్తులపై ఈ తీర్పు ప్రభావం ఏమీ ఉండదు.. అని 9టూ5మ్యాక్‌కు యాపిల్ కంపెనీ వెల్లడించింది.

# పతంజలి ఫుడ్స్ ఒక్కో షేరుకు 2 షేర్లు బంపర్ బోనస్

**ముంబై, జూలై 17:** పతంజలి గ్రూపునకు చెందిన పతంజలి ఫుడ్స్ బోనస్ షేర్లను ప్రకటించింది. 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయనుంది. అంటే ఒక పతంజలి ఫుడ్ షేరు ఉన్న వారికి రెండు షేర్లు ఉచితంగా లభిస్తాయన్న మాట. ఈ మేరకు జూలై 17న జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్చేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. బోనస్ షేర్లను ప్రకటిం చడం ఇదే తొలిసారి. రికార్డు తేదీని వెల్లడిం చాల్సి ఉంది.

బోనస్ షేర్లలో భాగంగా రూ.2 ముఖ విలువ కలిగిన 72,50,12,628 షేర్లను జారీ చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రికార్డు తేదీ నాటికి ఎవరి దగ్గరైతే ఫుల్లీ పెయిడ్‌అప్ ఈక్విటీ షేర్లు ఉంటాయో వారికి ఈ బోనస్ షేర్లు లభిస్తాయి. రెండు నెలల్లోపు అంటే సెప్టెంబర్ 16లోపు బోనస్ షేర్ల జారీ ప్రక్రియను పూర్తి చేస్తారు. బోనస్ షేర్ల ప్రకటన నేపథ్యంలో కంపెనీ షేర్లు 1,861.40 వద్ద స్వల్ప లాభాల్లో ట్రేడవుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.